22-07Pg1exHMNWJQEBPRCKLT.qxdo-pp:22-07Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:57 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

22-7-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 172 పేజీలు: 16 వెల: 6.50





తన బిడ్డలను చదివించుకోవాలని తపన పడే

## తల్లికి వందనం

ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ
రెండో ఏడాది తల్లికి వందనం

"ఇంట్లో ఎంతమంది
పిల్లలు చదువుతుంటే అంతమందికీ
ఏడాదికి రూ.15,000 చొప్పున విద్యార్థుల
తల్లుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ"

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
22 జూలై, 2026న 'తల్లికి వందనం'
రెండో ఏడాది నిధుల విడుదల



'తల్లికి వందనం'తో చదువుల పండగ

| | | | | |
|---|---|---|---|---|
| 1వ తరగతి నుండి 12వ తరగతి చదివే విద్యార్థులకు ఏటా రూ.15,000లు | మొదటి ఏడాది (2025-26) రూ.10,091 కోట్లతో 67,27,164 మందికి తల్లికి వందనం | రెండో ఏడాది (2026-27) రూ.10,120.78 కోట్లు పంపిణీకి సిద్ధం | లబ్ధి పొందనున్న విద్యార్థులు 67,47,190 | లబ్ధి పొందనున్న తల్లులు/సంరక్షకులు 42,70,802 |



"పేదరికం చదువుకు అడ్డంకి కారాదు.
పిల్లలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి
రావాలన్నదే నా ఆకాంక్ష."
- శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు




మంగళవారం జైపూర్‌లో 'బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్' అవార్డును అందుకుంటున్న మంత్రి దుర్గేష్

# ఎపికి 'బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్' అవార్డు

## వివాహవేడుకల వేదికగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం: మంత్రి దుర్గేష్

**విజయవాడ.జూలై21,ప్రభాతవార్తప్రతినిధి:** రాజస్థాన్ లోని జైపూర్‌లో జరుగుతున్న ఇంటర్నేషనల్ వెడ్డింగ్ అండ్ టూరిజం కాన్ క్లేవ్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు ప్రత్యేక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు, ఈ రంగంలో కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలకు గాను ఏపీకి బెస్ట్ వెడ్డింగ్ డెస్టినేషన్ ఎమర్జింగ్ స్టేట్ అవార్డు పురస్కారంలభించింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలమంత్రి కందుల దుర్గేష్ సోమవారం రాత్రి జైపూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. కేంద్ర సహకారంతో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని ఎపి సర్కార్ పర్యాటకాభివృద్ధి కోసం చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. "దేశీయ, అంతర్జాతీయ వివాహ వేడుకలకు ఏపీయే ఫేవరెట్ స్పాట్‌గా ఉండేలా చేస్తామన్నారు. అందమైన లోకేషన్లు.. అద్భుతమైన ఆతిథ్యంతో పాటు రాబోయే రోజుల్లో ఎపిని డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

# జిఎస్టీ 28శాతానికి తగ్గించాలి

>> రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకుకు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జిఎస్టీ పెంపుకారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఎఫ్‌సివి పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిఎస్టీని 40 శాతంనుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈఅంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయంతీసుకోవాలని రాష్ట్రమంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

# ఆహార పెట్టుబడులు

>> నుంది.

**క్వాంటం స్పీడ్‌తో అవకాశాలు అందుకోండి.**

దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనపరిచిన యుఎఇ ఆరు నెలల్లోగా వాటిని సాకారం చేసే దిశగా ముందుకు వచ్చిందని సిఎం చంద్రబాబు అన్నారు. యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులకు ఎపి వేదిక కావటం సంతోషదాయకమని సిఎం వ్యాఖ్యానించారు. ఉద్యాన, ఆక్వా, ఐటీ రంగాల్లో ఎపి దేశంలోనే అగ్రస్థానంలో ఉందని సిఎం వెల్లడించారు.

రాష్ట్రంలోని వైవిధ్యమైన వాతావరణ పరిస్థితుల కారణంగా యేడాది పొడవునా వివిధ రకాల ఉద్యాన ఉత్పత్తులు సాగు చేస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర స్థూల ఆదాయంలో 30 శాతం మేర ఉద్యాన, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వస్తోందని చెప్పారు. రూ. 1లక్ష కోట్ల ప్రభుత్వం, ప్రైవేటు పెట్టుబడితో రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని తెలిపారు. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్టు సిఎం వివరించారు. 200కు పైగా ఉద్యాన క్లస్టర్లతో అక్వా మిర్చి, పామాయిల్, కోకో, కాఫీ తదితర పంటల్లో ఎపి ఎగుమతులు చేస్తోందని సిఎం యుఎఇ ప్రతినిధి బృందానికి వివరించారు. కృష్ణాగోదావరి డెల్టాలో నిరంతర నీటి సరఫరా కారణంగా వ్యవసాయ ఉత్పత్తి సాధించగలుగుతున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎపికి ఓ విధానంగా మారిపోయిందని తెలిపారు. ప్రగతిశీల విధానాల వల్ల దేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం ఎపికి వచ్చాయన్నారు. పోర్టులు, రైల్వే, రోడ్డు వ్యవస్థతో ఎపి లాజిస్టిక్స్ కేంద్రంగా మారిందని అన్నారు. ఆగస్టు 1 తేదీ నుంచి ఏపీలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం ఏపీలో అందుబాటులోకి వస్తోందని వివరించారు. విస్తృతమైన వనరులతో వివిధ రంగాల్లో విస్తృత వ్యాపార అవకాశాలను అందించేందుకు ఎపి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి యుఎఇ బృందానికి తెలిపారు. క్వాంటం స్పీడ్‌తో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. పర్యావరణ అనుకూలంగా నిర్మిస్తున్న అమరావతిని మరో నివాసంగా మార్చుకోవాలని యుఎఇ ప్రతినిధులను సిఎం కోరారు.

**ఎపి యుఎఇ మధ్య ఫుడ్ కారిడార్..**

కృష్ణాగోదావరి లాంటి నదులున్న ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని యుఎఇ ఎకానమీ, టూరిజం విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విజనరీ నేత సిఎం చంద్రబాబు నాయుడు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. భారత్ యుఎఇ వాణిజ్య బంధంలో భాగంగా ఎపిలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా పని చేస్తున్నామని తెలిపారు. ఎపిలోని రొయ్యలు, అరటి లాంటి ఉద్యాన ఉత్పత్తులు వాణిజ్యంలో కీలకంగా ఉన్నాయని అన్నారు. ఎపిలో ఫుడ్ పార్క్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వివరించారు.

ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ చైన్ సహా వివిధ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. సిఎం చంద్రబాబు వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ 21 రోజుల్లోనే అనుమతులు ఇస్తూ వాణిజ్యాన్ని, పరిశ్రమల్ని ప్రోత్సహించటం సంతోషదాయకమని ఆయన ప్రశంసించారు. అమరావతి నుంచి న్యూయార్క్ మార్కెట్ వరకూ కు డెయిరీ, పౌల్ట్రీ, సీఫుడ్, పప్పు దినుసులు తదితర రంగాల్లో ఎగుమతులపై దృష్టి పెడతామని అన్నారు. కృష్ణపట్నం, కాకినాడ నుంచి యుఎఇకి షిప్పింగ్ రూట్లోనూ వాణిజ్యం మరింత పెరిగేందుకు సహకరిస్తామని యుఎఇ మంత్రి తెలిపారు.

ఎపి యుఎఇల మధ్య బంధం మరింత వేగంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నట్టు అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ స్పష్టం చేశారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో యుఎఇకి ఫుడ్ క్లస్టర్ చైర్మన్ సలేహ్, యుఎఇ సహాయ కార్యదర్శి మారియా అల్ ఖాసిమ్, స్పెషల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అనూషా అల్ మర్జూఖీ, యుఎఇ ఎంబసీ నుంచి అహ్మద్ అల్ జ్నేబీ, ఎపి పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, సిఎస్ సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఇడిబి, ఆర్థికశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దేశంలోనే ఆదర్శంగా మంగళగిరి

>> ఈరోజుతో ఆ భయం పోతుంది, భూమిపై శాశ్వత హక్కును కూటమి ప్రభుత్వం కల్పిస్తుంది. సుమారు వెయ్యికోట్ల విలువైన భూమిని ఈరోజు అందిస్తున్నాం. మీ భూమిని ఇకపై కుటుంబ అవసరాలకు బ్యాంకులో పెట్టి లోన్ తీసుకోవచ్చు. ఎవరు వచ్చినా మీ భూమిని తీసుకోలేరు.

**ప్రజలు ఇచ్చిన బలమే ముందుకు నడిపిస్తోంది..**

2019 ఎన్నికల తర్వాత అనేక అవమానాలు ఎదుర్కొన్నాను. కొడుకును గెలిపించుకోలేకపోయావని కొందరు మా నాన్నను అవమానించారు. ఎన్నికలకు ముందు నేను గతంలో ఓటమిపాలైన 5300 పక్కన ఒక్క సున్నా పెట్టి గెలిపించమని చెప్పా. ఎవరూ ఊహించని విధంగా రాష్ట్రంలో టాప్ 3 మెజారిటీ ఇచ్చారు. మీరిచ్చిన బలమే ఇప్పుడు నన్ను ముందుకు నడిపిస్తోంది. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెడ్ల బండిలా సాగుతున్నాయి. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24గంటలు తాగునీరు, పార్కులు, శ్మశానాల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రాష్ట్రస్థాయిలో 4వేల పెన్షన్, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నక్యాంటీన్లు వంటివి అమలు చేస్తున్నాం. ప్రజలంతా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. గతంలో రాష్ట్ర ఆదాయం రూపాయి అయితే ఖర్చు 1.60పైసలు ఉండేది. గత రెండేళ్లుగా అహర్నిశలు కష్టపడి పరిశ్రమలు తెచ్చి, ఆగిపోయిన పనులు ప్రారంభించాం. ఇప్పటికీ రూపాయి ఆదాయానికి ఖర్చు 1.40పైసలుగా ఉంది. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఎన్నికల సమయంలో బట్టలు పెట్టి పట్టాలిస్తానన్న ప్రధాన హామీని నేడు నెరవేర్చా. ఎపిలో టిడిపి, జనసేన, బిజెపి కలసికట్టుగా పనిచేస్తున్నాయి. డిల్లీలో ఎన్డీఎ ప్రభుత్వం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే కేంద్రం సహకారం అవసరం. ప్రధానిమంత్రి మోడీజీ అన్నివిధాలుగా సహకారం అందిస్తున్నారు. విశాఖపట్నం రైల్వే జోన్‌కల నెరవేర్చారు. పోలవరం, అమరావతికి నిధులిచ్చారు. అమరావతికి చట్టబద్ధత కల్పించారు. బాబుగారిని తప్పుడు కేసులో జైలుకు పంపినపుడు అన్నగా నిలబడతా అని పవనన్న భరోసా ఇచ్చారు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టేందుకు అందరం కలసి పనిచేస్తున్నాం.

మీరిచ్చిన బాధ్యతను పద్ధతి ప్రకారం ముందుకు తీసుకెళ్తున్నాం. అభివృద్ధి, సంక్షేమంతో పాటు మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నా. మంగళగిరి అభివృద్ధికి అన్నివిధాలు సహాయ, సహకారాలు అందిస్తున్న మోడీజీ, చంద్రబాబు, పవనన్నకు ధన్యవాదాలు. పట్టాల పంపిణీకి ముందుకు మూడు పార్టీల నాయకులు మీ ఇళ్లకు వచ్చారు. ఒక కప్పు కాఫీ కూడా తీసుకోలేదు. పారదర్శకంగా వాస్తవ లబ్ధిదారులకు ఈరోజు పట్టాలు పంపిణీ చేస్తున్నాం, మీ అందరి కోసం పనిచేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నేతలు పోతినేని శ్రీనివాసరావు, వల్లభనేని వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షసూచన

>> మంగళ, బుధ వారాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని.. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముందని వాతావరణ శాఖ అంచనావేసింది. ఇక గురువారం వర్షాలతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశముందని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలోనూ రాబోయే మూడు రోజులు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళ, బుధవారంలో వర్షంతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగముతో, గురువారం గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## వారం - వర్జ్యం

22-07-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పుష్యమి కార్తె
నవమి పూర్తి,
స్వాతి పూర్తి
వర్జ్యం : తె.5.18-ఉ.7.05
దు. ఉ.11.47-మ.12.39
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఏపనిని చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు.

**వృషభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఇంటియందు శుభ కార్యాలు నిర్వహిస్తారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** నిలకడ లేని గెలుపుకన్నా దైవాన్ని బాగా నమ్ముకొని లాభపడతారు. కలిగిన దానితో తృప్తి పడుతారు.

**కర్కాటకం :** ఇంట్లో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పాలసీ రెన్యువల్ పట్ల అప్రమత్తత వహించండి.

**సింహం:** ఎల్లవేళల సలహాలను తీసుకొనే వారివద్ద కాకుండా మరొక నిపుణుని సలహాలు తీసుకోవటం వలన లాభపడతారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. రాజకీయ రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**తుల :** ఆర్థికముగా పరిస్థితి బాగున్నా ఖర్చు అధికమవుతుంది. సుదూర ప్రాంతముల లోని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకుంటారు.

**వృశ్చికం:** ఇతరుల కార్యకలాపాలు, వారికి సహాయ సహకారాలు అందించటంతోనే కాలం గడుస్తుంది. ఉద్యోగాలు సానుకూలంగా ఉంటాయి.

**ధనుస్సు:** జీవితంలో ముఖ్యము అని భావించే కార్యక్రమాలను ప్రారంభించ టానికి విశేషంగా కృషిచేసి కొంత పురోభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** బాధ్యతయుతంగా ప్రవర్తించి కార్యాలయంలో గౌరవం పెంపొందించు కుంటారు. ఆర్థిక వ్యవహారాలు మధ్యస్తంగా ఉంటాయి.

**కుంభం:** మీలో దాగి వున్న నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. కుటుంబ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మీనం :** బ్యాంకు లావాదేవీలలోని తేడాలను, లోపములను పరిశీలించుకొని లాభపడతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రధాని నివాసం ముట్టడి.. ఉద్రిక్తం

>> ఈ ర్యాలీతో ఢిల్లీ వీధులన్నీ ఉద్రిక్తంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంపై దాడిని మరింత ఉధృతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మంగళవారం ప్రధాని అధికారిక నివాసం లోక్ కళ్యాణ్ మార్గ్ వైపు నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వాద్రా, కే.సి. వేణుగోపాల్, పవన్ ఖేరా తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అనంతరం వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలకు మద్దతుగా ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ, "నిన్న యువ విద్యార్థులపై జరిగిన క్రూరమైన పోలీసు చర్యకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. ప్రభుత్వం బాధ్యత వహించేందుకు సిద్ధంగా లేదు. పార్లమెంట్‌లో కూడా ఈ అంశంపై చర్చించేందుకు నిరాకరిస్తోంది. దేశ యువత భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రధాని, కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. నిరసన సందర్భంగా కాంగ్రెస్ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకున్నట్లు వైరల్ అయిన దృశ్యాల్లో కనిపించింది. ప్రధానినివాసంముందునుంచి రాహుల్‌ను తరలించే సమయంలో పోలీసులు రాహుల్‌పై దురుసుగా వ్యవహరించారనినేతలు ఆరోపించారు. రాహుల్ ముక్కునుంచి రక్తంకారిన దృశ్యాలను పార్టీ వైరల్‌చేసింది. అంతకుముందు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు రామ్ మనోహర్ లోహియా (ఆర్ఎంఎల్) ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. సోమవారం పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడంతో పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ప్రకటనలో, పోలీసుల దౌర్జన్యం, లాఠీచార్జిలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కే.సి. వేణుగోపాల్ పరామర్శించారు. దేశ విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుండగా, తమ హక్కుల కోసం గొంతెత్తిన వారిపై లాఠీలు ఎత్తడం అత్యంత దురదృష్టకరం. ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వం బాధ్యత వహించి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పార్టీ పేర్కొంది. పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విద్యార్థుల సమస్యపై సభలో చర్చ నిర్వహించాలని కోరామని తెలిపారు. దీనికి స్పందించిన స్పీకర్ ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారని, దీంతో పార్లమెంట్‌లో చర్చ కూడా ప్రభుత్వ అనుమతిపైనే ఆధారపడుతోందని ఆయన విమర్శించారు. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశం. యువతపై ఇలాంటి దాడులు జరగడం భారతీయ విలువలకు విరుద్ధం. జరిగిన ఘటనపై ప్రధాని మోదీ ఇప్పటికీ క్షమాపణ చెప్పలేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. కాగా, పరీక్షా వ్యవస్థలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న నిరసనకారులు ముందురోజు పార్లమెంట్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించి, లాఠీచార్జి చేసి వారిని అడ్డుకున్నారు. ఈ ఘటనలో పలువురు పోలీసులు, నిరసనకారులు గాయపడ్డారు. ప్రస్తుతం నిరసనకారులు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే బైఠాయింపులో పాల్గొన్న కాంగ్రెస్‌నేతలనందరినీ వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించి తదనంతరం విడుదలచేసారు.

**రాహుల్‌గాంధీతో నిరసనలోనే కేంద్ర మంత్రి చర్చలు..!**

మోడీ నివాసం ముందు బైఠాయించిన కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకించి రాహుల్‌గాంధీతో కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ చర్చలుజరిపారు. పార్లమెంటులో చర్చించాలని, నీట్ లీకేజికి బాధ్యులైనవారిపై కఠిన చర్యలుండాలని, నీట్ లోపాలు, సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జి అంశాలపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని రాహుల్ గాంధీ స్పష్టంచేసారు. సిజెపి ర్యాలీలోనిర్వహించిన లాఠీ ఛార్జికి ప్రధానిమోడీ క్షమాపణలు చెప్పాలని రాహుల్ డిమాండ్‌చేసారు. దేశ విద్యావ్యవస్థలో సంస్కరణలురావాలని, పేపర్ లీకేజిలకు వ్యతిరేకంగా యువత నిరసన తెలుపుతుండగా వారిపై లాఠీ ఛార్జిజరిగిందని తెలిపారు.

**రాహుల్‌రహస్య ఆపరేషన్ సక్సెస్?..!**

హటాత్తుగా ఇచ్చిన పిలుపుతో మోడీ నివాసం ముందు కాంగ్రెస్‌నేతలు ఎంపిలు నాయకులు నిర్వహించిన ముట్టడి విజయవంతం కావడం రాహుల్ నిర్వహించిన రహస్య ఆపరేషన్ అని తెలుస్తోంది. ముందు 10 రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసానికి చేరిన నేతలు ఎఐసిసి అధ్యక్షుడు 84వ జన్మదినశుభాకాంక్షలు తెలియజేసేందుకు చేరుకున్నారు. అక్కడినుంచి సుమారు 2.3 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న 7,లోక్‌కల్యాణ్‌మార్గ్‌లోని ప్రధాని నివాసానికి కాంగ్రెస్ నేతలు హటాత్తుగాచేరుకుని నిరసన చేపట్టారు. తొలుత విజయ్‌చౌక్‌వరకూ నిరసన ర్యాలీ చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది సమాచారం ముందుగానే లీక్ అవడంతో పోలీసులు అడ్డుకుంటారనే అంచనాతో ప్లాన్‌మార్చి ప్రధానిమోడీనివాసం ముందు బైఠాయింపును నిర్వహించారు. ఖర్గే పుట్టినరోజుకు భోజనానికి వస్తున్నట్లుగా భావించిన భద్రతా అధికారులకు ఎలాటి అనుమానం రాలేదు. అలాగే ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ముందుగా పసిగట్టలేకపోయాయి. నీట్ పేపర్ లీక్కు వ్యతిరేకంగా బొద్దింకల జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమాన్ని కాంగ్రెస్ హైజాక్ చేసింది. సోమవారం యువ విద్యార్థులు, బొద్దింకల పార్టీ నాయకులపై దృష్టి సారించిన ఈ ఉద్యమం.. మంగళవారం రాహుల్ గాంధీ వైపు మళ్లడంతో చర్చ తీవ్రరూపం దాల్చింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నేతృత్వంలో పలువురు కాంగ్రెస్ ఎంపీలు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి నివాసానికి చేరుకున్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడమే తన ఏకైక డిమాండ్ అని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఒకవేళ ఇది జరగకపోతే రాత్రంతా ప్రధానమంత్రి నివాసం బయటే గడుపుతానని ప్రకటించారు. ప్రధానమంత్రి నివాసం బయట నిలబడి ఉన్న కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్ మాట్లాడుతూ 120 మంది ఎంపీలు తనతో ఉన్నారని పేర్కొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీసన్ కూడా చేరుకున్నారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి జితేంద్ర సింగ్ బయటకు వచ్చి రాహుల్ గాంధీని కలిసి డిమాండ్లను పరిశీలిస్తామని చెప్పారు. అంతేకాకుండా నీట్ పేపర్ లీక్ విషయంపై సభలో చర్చిస్తామని తెలిపారు. అయితే రాహుల్ గాంధీ తాను తన డిమాండ్లకు కట్టుబడి ఉన్నానని స్పష్టంగా చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు తాను ఇక్కడి నుంచి వెళ్లనని అన్నారు. అంతేకాకుండా తాను రాత్రికి ఇక్కడే ఉంటానని కూడా తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో భేటీ అయిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు

# ఉపరాష్ట్రపతితో కేంద్ర, రాష్ట్ర మంత్రులు భేటీ

**శ్రీకాకుళం, జులై 21 ప్రభాతవార్త :** ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న పథకాలు, వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, రైతులకు అందుతున్న ప్రభుత్వ సహకారం తదితర అంశాలను ఉపరాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రగతి, రైతుల అభ్యున్నతి, ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్న తీరుపై ఈ సందర్భంగా చర్చ జరిగింది.

# పార్లమెంటులో మళ్లీ గందరగోళం

>> తిరిగి సమావేశం అయిన తర్వాత స్పీకర్‌స్థానంలో హాజరయిన దిలీప్‌సైకియా కూడా విపక్ష సభ్యులందరినీ వారివారి స్థానాల్లోకి వెళ్లి కూర్చోవాలని కోరారు. సభా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. దీనితోసభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సైకియా సభను బుధవారానికి వాయిదా వేసారు. సభలో ప్రశ్నోత్తరాలను చేపట్టాలని నిర్ణయించిన స్పీకర్‌కు అడుగడుగునా సభ్యులు అడ్డుతగిలారు. రాజ్యసభ కార్యక్రమాలు కూడా నిరంతరాయంగా అవాంతరాలతోనే నడిచాయి. మధ్యాహ్నం వరకూ వాయిదాపడిన తర్వాత తిరిగి సమావేశం అయినా నీట్‌పరీక్షల పేపర్ లీకేజి, లాఠిఛార్జి, అయోధ్య విరాళాల చోరీ వంటి వాటిపై చర్చలు జరగాల్సిందేనంటూ పట్టుబట్టడంతో సభమరోసారి వాయిదాపడింది. తిరిగి మూడు గంటలకు సమావేశం అయినా కూడా ఎగువసభలో విపక్ష సభ్యులు అవే నినాదాలుకొనసాగించారు. ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలంటూ పట్టుబట్టారు. ఒకదశలో రాజ్యసభలో అధికార పక్ష సభ్యులు కూడా విపక్ష సభ్యుల ఆందోళనకు కౌంటర్‌గా నినాదాలుచేసారు. దీనితో సభా ధ్యక్షుడు ఉపరాష్ట్రపతి సిపిరాధాకృష్ణన్ సభను బుధవారానికి వాయిదా వేసారు. అంతకుముందు విపక్ష సభ్యులతో స్పీకర్ ఓంబిర్లా సమావేశం అయి సభసజావుగా సాగేందుకు సహకరించాలని, నీట్‌పై చర్చించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. సభా సమావేశాలకుముందు ఇండియా కూటమి నాయకులంతా ఖర్గే ఛాంబర్‌లో సమావేశం అయి ఉభసభలలో అధికార పార్టీని నిలదీయాలని నిర్ణయించారు. బుధవారం పార్లమెంటు కాంప్లెక్స్‌లోనే అజాద్ సమాజ్‌పార్టీ కాన్షీరామ్ విభాగం ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ ఆకస్మిక నిరసనకు దిగారు. కేంద్రమంత్రి ధర్మేంప్రధాన్ రాజీనామాచేయాలని నిరసన తెలుపుతూ బైఠాయించారు. అలాగే పార్లమెంటు బయట ఆప్ ఎంపిలు కూడా నిరసన నిర్వహించారు. ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు లాఠీఛార్జికి నిరసనగా ఇతర పార్టీనేతలతోకలిసి నిరసన తెలిపారు.

## కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో

# మంత్రి అచ్చెన్నాయుడు భేటీ

## ఎపి రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిపై చర్చ

**విజయవాడ, జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం, పంటలకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, మార్కెటింగ్ సదుపాయాల బలోపేతం, రైతుల ఆదాయాన్ని పెంచే చర్యలు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి తదితర కీలక అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు సాగు సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ శాఖ పనిచేస్తోందని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని వివరించారు.

# కొవిడ్ నిరోధానికి ఏర్పాట్లు ముమ్మరం

>> ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీ కార్యాచర ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కార్యదర్శి ఆదేశించారు. రాష్ట్రంలోని 17 బోధనాసుపత్రుల్లో మొత్తం 255 ప్రత్యేక కోవిడ్ పడకలను సిద్ధం చేశారు. సెకండరీ ఆసుపత్రుల్లోనూ అవసరమైతే వినియోగించేందుకు ప్రత్యేక పడకలను కేటాయించేందుకు ఏర్పాటు జరిగాయి బోధనాసుపత్రుల్లో 6,77,936 ట్రిపుల్ లేయర్ మాస్కులు, కేంద్ర ఔషధ నిల్వ కేంద్రాల్లో మరో 5.26 లక్షల మాస్కులు ఉన్నాయి. అదనంగా 58,790 ఎన్95 మాస్కులు, 4,436 పిపిఇ కిట్లు, 2,572 శానిటైజర్లు అందుబాటులో ఉంచారు. కోవిడ్ చికిత్సకు అవసరమైన యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్స్ తదితర మందుల నిల్వలు కూడా తగిన స్థాయిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. రెమిడిసివిర్ ఇంజెక్షన్లు, టెస్టింగ్ కిట్లు, శానిటైజర్లు తదితర అత్యవసర సామగ్రిని వెంటనే కొనుగోలు చేసేందుకు ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు లోకల్ పర్చేజ్ అధికారాలు కల్పిస్తూ డిఎంఇ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రస్థాయి సరఫరా కోసం వేచి చూడకుండా అవసరమైన సామగ్రిని స్థానికంగానే సమకూర్చుకునే వెసులుబాటు కల్పించడంతో అత్యవసర పరిస్థితుల్లో స్పందన మరింత వేగవంతం కానుంది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ..51,700 ఆర్ఎన్ఏ ఎక్స్‌ట్రాక్షన్ కిట్లు, 27,552 ఆర్టీపీసీఆర్ కిట్లు,, పిసిఆర్ టిప్స్, ఫిల్టర్ టిప్స్, మైక్రో ట్యూబ్స్, నైట్రైల్ గ్లౌవ్స్ కొనుగోళ్లకు ఏపీఎంఎస్ఐడీసీ ఆర్డర్లు జారీ చేసింది. అదనంగా ప్రతి ఆసుపత్రికి 50 చొప్పున రెమిడిసివిర్ ఇంజెక్షన్లు అందించే చర్యలు చేపట్టింది. మైక్రో ట్యూబ్స్, నైట్రైల్ గ్లౌవ్స్ సరఫరా తుది దశకు చేరుకోగా, పిసిఆర్ స్ట్రిప్స్, ఫిల్టర్ టిప్స్ పంపిణీ ప్రారంభమైంది..

# గుంటూరులో కరోనా కలకలం

## జిజిహెచ్‌లో మూడు కొత్త కేసులు నమోదు

**గుంటూరు మెడికల్, జులై 21, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లాలో మరోసారి కరోనా కేసులు నమోదవడంతో ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జిజిహెచ్) వైరాలజీ పరిశోధనా ప్రయోగశాలలో నిర్వహించిన ఆర్‌టీపీసీఆర్ పరీక్షల్లో ముగ్గురికి కరోనా నిర్ధారణ అయింది. దీంతో జిల్లాలో ప్రస్తుతం యాక్టివ్ కరోనా కేసుల సంఖ్య నాలుగుకు చేరింది. వైద్యుల వివరాల ప్రకారం, కరోనా నిర్ధారణ అయిన వారిలో మంగళగిరి, బాపట్ల, మేడికొండూరు ప్రాంతాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. వీరిలో బాపట్లకు చెందిన వ్యక్తి బాపట్ల ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, మేడికొండూరుకు చెందిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో హోం ఐసోలేషన్‌లో ఉంచి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. మంగళగిరికి చెందిన వ్యక్తికికూడా తగిన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# నేటి నుండి 'తల్లికి వందనం' ఖాతాల్లోకి నగదు!

**విజయవాడ.జులై21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పేద విద్యార్థుల తల్లులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తల్లికి వందనం' పథకం నిధుల పంపిణీ ప్రక్రియ జులై 22నుంచి షురూ కానుంది. ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేల చొప్పున నగదు జమ కానుంది. ఈ నెల 22 నుంచి 24వ తేదీల లోపు దశలవారీగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా ఈ నిధులు చేరనున్నాయి.

**అప్రమత్తంగా ఉండాల్సిందే.**

ఇదే అదనుగా సైబర్ నేరగాళ్ల 'తల్లికి వందనం' పేరుతో పంపిణీ చేసే అనుమానాస్పద లింకుల పట్ల లబ్ధిదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులు సూచించారు. "మీ ఖాతాలో డబ్బులు పడాలంటే ఈ లింక్‌పై క్లిక్ చేయండి ' లేదా' వెంటనే యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి" అంటూ మొబైల్ ఫోన్లకు వచ్చే ఫేక్ మెసేజ్‌లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. వాటిని క్లిక్ చేస్తే అకౌంట్లలో ఉన్న సొమ్ము మొత్తం సైబర్ దొంగల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు.

22-7Pg3exHMNWJQE.qxd:22-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
22-7-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 172 పేజీలు: 16 వెల: 6.50

నేటి నుండి 'తల్లికి వందనం' ఖాతాల్లోకి నగదు!
ఉపరాష్ట్రపతితో కేంద్ర, రాష్ట్ర మంత్రులు భేటీ
2లో

## కొనసాగిన 'కాక్రోచ్' నిరసనలు

**న్యూఢిల్లీ, జూలై 21:** నీట్ వైఫల్యాలు, సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జికి నిరసనగా ఆ పార్టీ ఛీఫ్ అభిజిత్ దీప్కేఆధ్వర్యంలో మంగళవారంకూడా జంతర్‌మంతర్‌వద్ద నిరసనలు కొనసాగాయి. కాగా లాఠీఛార్జిలో గాయపడిన విద్యార్థులందరినీ స్థానిక రామ్‌మనోహార్‌లోహియా ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకవిద్యార్థినిని ఐసియులో ఉంచి చికిత్స జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిజెపి కేడర్‌నున ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ ఎంపిలు రాహుల్, ప్రియాంక, కెసి వేణుగోపాల్; జైరామ్‌రమేష్ వంటి వారు పరామర్శించి ధైర్యం చెప్పారు.



# ప్రధాని నివాసం ముట్టడి
# ఉద్రిక్తం



ఢిల్లీలో మంగళవారం రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకుని తరలిస్తున్న పోలీసులు

రాహుల్‌నాయకత్వంలో పెద్ద ఎత్తున ధర్నా
పాల్గొన్న ఖర్గే, ప్రియాంక, వేణుగోపాల్ తదితరులు
విద్యార్థులపై చర్యకు ప్రధాని జవాబు చెప్పాలని,
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
పోలీసుల లాఠీ-ఛార్జి, బాష్పవాయు ప్రయోగం
రాహుల్ సహా నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
తోపులాటలో రాహుల్ ముక్కునుంచి కారిన రక్తం

**న్యూఢిల్లీ, జూలై 21:** నీట్‌పరీక్షల్లో లోపాలపై కాక్రోచ్‌జనతాపార్టీచేపట్టిన సంసద్‌ర్యాలీలో సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జిని తీవ్రంగా నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నివాసాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీసింది. మంగళవారం జరిగిన >>2



రాహుల్‌గాంధీతో కేంద్ర మంత్రి జితేందర్ చర్చలు



## పార్లమెంటులో మళ్లీ గందరగోళం

**నీట్, అయోధ్యపై చర్చకు విపక్షాల పట్టు**

**ఉభయ సభలు నేటికి వాయిదా**

**న్యూఢిల్లీ,జులై 21:** పార్లమెంటు రెండోరోజు సమావేశాల్లోను ఉభయసభలు నిరసనలతో దద్దరిల్లాయి. నీట్ లోపాలపై ఆందోళనచేస్తున్న బొద్దింకలపార్టీ కార్యకర్తలు, ఆందోళన కారులపై లాఠీఛార్జి, అమానుషంపై చర్చించాలని, అయోధ్య విరాళాల చోరీకేసును చర్చకు పెట్టాలని కోరుతూ విపక్షాలు పట్టుబట్టాయి. ఉభయ సభలు ప్రారంభంనుంచే విపక్ష నేతలు బ్యానర్లు చేతబట్టి నిరసనలతో మారుమోగించారు. విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామాచేయాలని, ప్రధానిమోడీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ ఇతర పక్షాలనాయకులు డిమాండ్ చేసారు. లోక్‌సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు నీట్ పేపర్‌లీక్‌పై నినాదాలు ప్రారంభించారు. అలాగే సిజెపి కార్యకర్తలపై లాఠీఛార్జి సిగ్గుసిగ్గు అంటూ నిరసన తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా విపక్ష సభ్యులను పదేపదే వారిస్తూ వారివారి సీట్లలోకి వెళ్లి కూర్చోవాలంటూ విజ్ఞప్తిచేసారు. ఎంతసేపటికీ సభ్యులునిరసన విరమించకపోవడంతో మధ్యాహ్నం వరకూ బిర్లా సమావేశా లను వాయిదా వేసారు. >>2



## 3 రోజులు భారీ వర్షసూచన

**విజయవాడ. జులై21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ కీలక సూచనలు జారీ చేసింది. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉత్తర బంగాళా ఖాతంలోని ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దక్షిణ రాజస్థాన్, గుజరాత్‌ల మీదుగా ఈశాన్య అరేబియా సముద్రం వరకు సముద్ర మట్టానికి 3.1 నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజులుపాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలుకురిసే అవకాశం ఉందని తెలిపింది. వాతావరణశాఖ ప్రకారం.. రేపు, ఎల్లుండి పలుజిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. అలాగే వర్షాలు కరిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగముతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశముంది. దక్షికోస్తాంధ్ర జిల్లాలో >>2

# ఇక యుఎఇ ఆహార పెట్టుబడులు

**సిఎం చంద్రబాబు, యుఎఇ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఒయు**

**ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ రూ. 100 కోట్ల పెట్టుబడులు**

**తొలుత చిత్తూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్**

**ఆహార శుద్ధిలో పలు కంపెనీల ఏర్పాటుకు యుఎఇ అంగీకారం**



మంగళవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు, యుఎఇ మంత్రి అబ్దుల్లాబిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఒయు కుదుర్చుకున్న దృశ్యం

**విజయవాడ జూలై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ యేడాది దావోస్ లోని ప్రపంచ ఆర్థిక సదస్సులో కుదుర్చుకున్న మరో ఒప్పందం ఇవాళ సాకారమైంది. యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా ఎపిలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఎగుమతులు, వాణిజ్యం, పెట్టుబడులను పెట్టేలా ఎపి ఇడిబియుఎఇకి చెందిన ఫుడ్ క్లస్టర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబు నాయుడు, యుఎఇ ఆర్థిక, పర్యాటక విభాగం మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ సమక్షంలో ఎంఒయూ కుదుర్చుకున్నారు. ఎపిలో యుఎఇ ఫుడ్ క్లస్టర్ ద్వారా పెద్ద ఎత్తున ఉద్యాన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతులు, విదేశీ వాణిజ్యం సహా యూఏఈకి చెందిన సంస్థలు పెట్టుబడులు పెట్టేలా ఈ ఒప్పందం కుదిరింది. ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుపై ఎపి సచివాలయంలో సిఎం చంద్రబాబుతో యుఎఇ ప్రతినిధుల బృందం చర్చలు జరిపింది. ఈ యేడాది జనవరిలో దావోస్ పర్యటనలో ఎపిలో ఫుడ్ క్లస్టర్ ఏర్పాటుకు సంబంధించి యుఎఇ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఆహారశుద్ధి రంగంలో ఎపిలో వ్యాల్యూ చైన్ ఏర్పాటు చేయాలని యుఎఇ నిర్ణయించింది.

ఇందుకోసం ఎపి ప్రభుత్వం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేస్తూ ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. మామిడి, అరటి, కోకో లాంటి వివిధ ఉద్యాన ఉత్పత్తులకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, విలువ జోడించిన ఉత్పత్తుల ఎగుమతులు, వాణిజ్యం లాంటి అంశాల్లో ఈ ఎంఒయూ సహకరించనుంది. ఈ ఒప్పందంలో తొలి అడుగుగా యూఏఈకి చెందిన ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఎపిలోని చిత్తూరులో రూ.100కోట్లను పెట్టుబడిగాపెట్టేందుకు ముందుకు వచ్చింది.

చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న ఈ సంస్థ ప్రపంచ శ్రేణి ఉత్పత్తులను తయారు చేయనుంది. దుబాయ్, యుఎఇ కేంద్రంగా పనిచేస్తున్న ఫ్లోర్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దాదాపు 25 దేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. ఎపిలో ఏర్పాటు చేయనున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచికూడా అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేయ >>2

## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభానికి ప్రధానిని ఆహ్వానించనున్న సిఎం**

**విజయవాడ జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్రమంత్రులను సిఎం చంద్రబాబు కలవనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రారంభం కానుంది. దీన్ని ప్రధాని మోడీ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఈనేపథ్యంలో సిఎం చంద్రబాబు ఢిల్లీవెళ్లి ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్‌షానుకూడా సిఎం చంద్రబాబు కలవనున్నారు. అదేవిధంగా కేంద్రమంత్రులు పియూష్ గోయల్, మనోహార్‌లాల్ ఖట్టర్, సిఆర్ పాటిల్‌నుకూడా సిఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు బుధవారం ఉదయం 07.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 10.00 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం రేపు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బసచేస్తారు. ఢిల్లీలో కార్యక్రమాలను ముగించుకుని గురువారం ఉదయం సచివాలయానికి చేరుకుంటారు.

# దేశంలోనే ఆదర్శంగా మంగళగిరి

**ప్రతి ఎన్నికల హామీ అమలు చేస్తున్నాం**

**'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో 3 వేల మందికి శాశ్వత పట్టాలు పంపిణి**

**బట్టలుపెట్టి పట్టాలిస్తానన్న ప్రధాన హామీని నెరవేర్చా: మంత్రి లోకేష్**



మంగళవారం 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జులై 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా కూటమి అడుగులు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ప్రజా సంక్షేమం కోసం సిఎం చంద్రబాబు స్ఫూర్తితో ప్రతి విషయంలో కార్యచరణ చేపట్టామన్నారు. మంగళగిరి ప్రజలకు ఎల్లప్పుడూ అండగాఉంటా, ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా అన్నారు. అన్నిరంగాల్లో మంగళగిరి నెం.1గా నిలబడాలి. భారతదేశంలోనే మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తయారు చేయాలన్నదే తన ధ్యేయమని పేర్కొన్నారు. 'మన ఇల్లు - మన లోకేష్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల తర్వాత మంగళగిరి ప్రజలే నా నమ్మకమయ్యారు. 2019 ఎన్నికల్లో నేను స్థానిక ప్రజలను అర్థం చేసుకునేలోపు ఎన్నికలు అయిపోయాయి, ఫలితంగా 5,300 ఓట్లతో ఓడిపోయాను. రెండురోజులు బాధపడినా మీ మనసు గెలవాలని ఆనాటి నుంచి నా ప్రయాణం ప్రారంభించా. ఐదేళ్లలో ఎప్పుడు ఎవరిని కలిసినా మా భూమికి శాశ్వత హక్కు కావాలని అడుగుతూ వచ్చారు. ఒకేసారి అందరి భూములను రెగ్యులరైజ్ చేయలేను, అధికారంలోకి వచ్చాక ఐదేళ్లలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని చెప్పాను. ఈరోజు 3వేలమందికి శాశ్వత పట్టాలు అందజేస్తున్నాం. దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలు ఎవరు వచ్చి తమ ఇళ్లు, స్థలాలు లాగేసుకుంటారోనని భయంతో బతికారు, >>2



## కోవిడ్ నిరోధానికి ఏర్పాట్లు ముమ్మరం

**చికిత్స, పరీక్షలకు పూర్తి సన్నాహాలు**

**విజయవాడ. జులై21,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో నమోదవుతున్న కోవిడ్ కేసుల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలను వైద్య, ఆరోగ్య శాఖ మరింత వేగవంతం చేసింది. కేసుల సంఖ్యపై ఎప్పటికప్పుడు నిఘా కొనసాగిస్తూనే, అనుమానితులకు పరీక్షలు, బాధితులకు తక్షణ చికిత్స అందించేలా ప్రభుత్వాసుపత్రులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తోంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు పరీక్షల కిట్లు, మందులు, ప్రత్యేక పడకలు, రక్షణ సామగ్రి, అత్యవసర ఔషధాలను అందుబాటులో ఉంచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. గత వారం మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రజలు కోవిడ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే వైద్య శాఖ మాత్రం ఏమాత్రం నిరక్ష ్యం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారికి వెంటనే పరీక్షలునిర్వహించి, అవసరమైన చికిత్స అందించేలా అన్ని ప్రభుత్వాసుపత్రులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి వీరపాండియన్ యధావిధిగా రోజూ వారీ చర్యల్లో మాదిరిగానే మంగళవారం కూడా డీఎస్‌హెచ్ డాక్టర్ చక్రధర్‌బాబు, డిఎంఇ డాక్టర్ విష్ణువర్ధన్, ప్రజారోగ్య శాఖ, ఏపీఎంఎస్ఐడీసీ తదితర విభాగాల అధికారులతో వర్చువల్ సమీక్ష నిర్వహించి సన్నద్ధత పై చర్చించారు. కోవిడ్‌ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా >>2

**గుంటూరులో కరోనా కలకలం**
**జిజిహెచ్‌లో మూడు కొత్త కేసులు నమోదు**
2లో

## తమ్మినేనికి హైకోర్టులో ఎదురు దెబ్బ

**విజయవాడ.జులై21.ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో సోమవారం మరో ఎదురుదెబ్బ తగిలింది. నకిలీ పత్రాలతో భూకబ్జా చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనతో పాటు కుటుంబ సభ్యులు ప్రస్తుతం అరెస్టు భయంతో పరారీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ తమ్మినేని సీతారాం హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. కేసు క్వాష్ చేసేందుకు మాత్రం నిరాకరించింది. ఈ కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని హైకోర్టు తెలిపింది. కాబట్టి ఈ దశలో జోక్యం చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. అయితే తమ్మినేనికి మరో ఆప్షన్ మాత్రం ఇచ్చింది. అరెస్టు భయం ఉంటే ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించింది. దీంతో తమ్మినేని ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో తదుపరి విచారణను జులై 29కి వాయిదా పడింది. తమ్మినేని సీతారాంపై పోలీసులు నకిలీ పత్రాలను ఉపయోగించి సుమారు రూ.4 కోట్ల విలువైన భూమిని తన కుమారుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే ఆరోపణలతో కేసు నమోదు చేశారు. దీంతో ఇవాళ తెల్లవారుజామునే ఆముదాలవలసలోని ఇంటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు తదితరులు

## ముడి పొగాకుపై జిఎస్టీ 28శాతానికి తగ్గించాలి

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర మంత్రులు, ఎంపీల వినతి**

**శ్రీకాకుళం, జులై 21 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ని పార్లమెంట్‌లో కలిసి ముడి పొగాకుపై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జిఎస్టీని 28 శాతానికి తగ్గించాలనికోరుతూ వినతిపత్రంఅందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, >>2

22-7Pg8exHNWMJQE.qxd:22-7Pg8exHNWMJQE.qxd 1/1/02 6:05 AM Page 1



# భారీ క్షమాభిక్షలకు ట్రంప్ చెక్

## 6 వేల దరఖాస్తులకు అమెరికా అధ్యక్షుడు తిరస్కృతి



**వాషింగ్టన్,జులై 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవం సందర్భంగా చరిత్రలోనే అతిపెద్ద క్షమాభిక్షలు మరియు శిక్షల తగ్గింపు ప్రకటిస్తారనే ఊహాగానాలకు ట్రంప్ ప్రభుత్వం తెరదించింది. అమెరికా న్యాయ శాఖ దాదాపు 6వేల క్షమాభిక్ష దరఖాస్తులను తిరస్కరించినట్లు వెల్లడైంది. న్యాయ శాఖ అంతర్గత రికార్డుల ప్రకారం, ఈ నెల ప్రారంభం నుంచే తిరస్కరణల ప్రక్రియ మొదలైంది. న్యాయ శాఖ నిర్దేశించిన సమీక్షా విధానాన్ని పూర్తిచేసి, సంవత్సరాలుగా క్షమాభిక్ష లేదా శిక్షల తగ్గింపు కోసం ఎదురుచూస్తున్న వేలాదిమందికి ఈ నిర్ణయం భారీ నిరాశ కలిగించింది. అమెరికా పర్డన్ అటార్నీ ఎడ్ మార్టిన్ ఈనెల 14 తేదీతో దేశవ్యాప్తంగా ఉన్న ఫెడరల్ ప్రాసిక్యూటర్లకు లేఖ పంపారు. అందులో పదోతేదీనుంచే దరఖాస్తుల తిరస్కరణలు ప్రారంభమైనట్లు పేర్కొన్నప్పటికీ, ఈ నిర్ణయానికి స్పష్టమైన కారణాలను వెల్లడించలేదు. లేఖలో అధ్యక్షుడికి రాజ్యాంగం కల్పించిన క్షమాభిక్ష అధికారాలను మాత్రమే ప్రస్తావించారు. అధ్యక్షుడు స్వయంగా దరఖాస్తులను తిరస్కరించవచ్చని లేదా న్యాయ శాఖ సిఫార్సుల ఆధారంగా తిరస్కరణలను అమలు చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగతంగా పరిశీలించారా లేదా అనే విషయంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. పర్డన్ అటార్నీ కార్యాలయం విడుదల చేసిన తాజా వివరాల ప్రకారం, 300కుపైగా క్షమాభిక్ష దరఖాస్తులు, 5,600కు పైగా శిక్షల తగ్గింపు అభ్యర్థనలు తిరస్కరించారు. ఈ యేడాది ప్రారంభంలోనే మరో 530 క్షమాభిక్ష దరఖాస్తులను కూడా ప్రభుత్వం తిరస్కరించింది.

అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సుమారు 250మందికి క్షమా భిక్షలు లేదా శిక్షల తగ్గింపులు ప్రకటించే అవకాశం ఉందని గత కొన్ని నెలలుగా వార్తలు వెలువడ్డాయి. అధ్యక్షుడు ట్రంప్ 20 మందికి కూడా తక్కువ సంఖ్యలో క్షమాభిక్షలు మాత్రమే ప్రకటించారు. క్లీన్ ఎయిర్ యాక్ట్ ఉల్లంఘన కేసులో శిక్షపడిన కొందరు, ఒక రాజకీయ విరాళదాతకూడా ఉన్నారు. అనంతరం స్పందించిన వైట్ హౌస్ అధికారి, 250 మందికి క్షమాభిక్షలు ఇవ్వాలనే అధికారిక ప్రణాళిక ఎప్పుడూ లేదని స్పష్టం చేశారు. ఆ సంఖ్య కేవలం సిబ్బంది మధ్య జరిగిన అంతర్గత చర్చల్లో వచ్చిన ప్రతిపాదన మాత్రమేనని, తుది నిర్ణయం ఎల్లప్పుడూ అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తిగతంగానే తీసుకుంటారని తెలిపారు.ట్రంప్ క్షమాభిక్ష విధానంపై విమర్శలుఈ తాజా తిరస్కరణలతో ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న క్షమాభిక్ష విధానంపై మరోసారి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వాల మాదిరిగా న్యాయ శాఖ పూర్తి పరిశీలన ఆధారంగా కాకుండా, రాజకీయ మిత్రులు, మద్దతుదారులు లేదా ప్రభావశీలుల సిఫార్సులతో వచ్చిన వారికి ట్రంప్ తరచూ క్షమాభిక్షలు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధ్యక్ష పదవిలోకి తిరిగి వచ్చిన అనంతరం ట్రంప్ తీసుకున్న అత్యంత కీలక క్షమాభిక్ష నిర్ణయం 2021 జనవరి 6న అమెరికా క్యాపిటల్ భవనంపై జరిగిన దాడి కేసులకు సంబంధించి దాదాపు 1,600 మందికి ఉపశమనం కల్పించడం. రాజకీయ ఒత్తిళ్లు లేదా లాబీయింగ్ కారణంగా క్షమాభిక్షలు ఇస్తున్నారన్న ఆరోపణలను ట్రంప్ ప్రభుత్వం గతంలోనే ఖండించింది. తాజా నిర్ణయాలపై న్యాయ నిపుణులు, ఖైదీలకు క్షమాభిక్షల కోసం సహాయం చేసే సంస్థలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలో వైట్ హౌస్ క్షమాభిక్షల సలహాదారు అలీస్ మేరీ జాన్సన్, రెండో అవకాశం పొందడానికి అర్హులైన వ్యక్తుల కేసులను యూనివర్సిటీ లా స్కూళ్లు, లీగల్ క్లినిక్‌లు పంపించాలని సిఫారసుచేసారు.



## సింధుజలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు..

### పాక్‌కు భారత్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జులై 21:** తీవ్రవాదాన్ని పాకిస్తాన్ అంతం చేసేవరకు సింధు నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని భారత ప్రభుత్వ స్పష్టంచేసింది. పహల్గాంలో పాక్ తీవ్రవాదులు దాడులకు పాల్పడి, పలువురిని హతమార్చిన సంగతి తెలిసిందే. దీంతో పాక్ చర్యకు నిరసనగా పాకిస్థాన్‌తో 1960లో కుదుర్చుకున్న సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. దీంతో ఇండియా నుంచి పాకిస్తాన్‌కు సింధు నదీ జలాలు వెళ్లడం లేదు. ఈ కారణంగా పాకిస్తాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ విషయంలో ఇండియాపై పాకిస్తాన్ అనేక రకాలుగా ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. విమర్శలు, బెదిరింపులకు దిగుతోంది. ఈ విషయంలో ఇండియా తన వైఖరి మార్చుకోవడం లేదు. ప్రస్తుతం ఉన్న స్థితిలో సింధు నదీ జలాల ఒప్పందాన్ని కొనసాగించడం సాధ్యం కాదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు పాకిస్తాన్ తగిన చర్యలు తీసుకోనంత వరకు ఈ ఒప్పందం కొనసాగబోదని తెలిపాయి. తీవ్రవాదానికి మద్దతు ఇచ్చే చర్యలకు పాకిస్తాన్ స్వస్తిపలకాలని, ఈ విషయంలో పాక్ తగిన చర్యలు తీసుకున్న తర్వాత మాత్రమే సింధు నదీ జలాల ఒప్పందాన్ని పాటిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. అది కూడా చర్చల అనంతరమే అని స్పష్టం చేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఇదే సమయంలో పాకిస్తాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పూర్తిగా రద్దుచేయాలనుకోవడం లేదని, తాత్కాలికంగా మాత్రమే ఒప్పందాన్ని నిలిపివేశామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక అంతర్జాతీయ ఒప్పందం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉందనిపిస్తే దాన్ని రద్దు చేసే హక్కు సార్వభౌమ దేశంగా ఇండియాకు ఉందని కేంద్రం అభిప్రాయపడింది. ఈ ఒప్పందం నిలిపివేత విషయంలో ఇండియాపై పాక్ దుష్ప్రచారం చేస్తోంది. తమ దేశంలో నీటి కొరతకు ఇండియానే కారణమని పాక్ ఆరోపిస్తోంది. ఇండియా నుంచి పాకిస్తాన్‌కు సరఫరా చేసిన నీటిని నిల్వ చేసుకుని వాడుకునే సామర్థ్యం లేకపోవడం వల్లే ఆ దేశంలో ఈ పరిస్థితి తలెత్తిందని ఇండియా బదులిచ్చింది. అక్కడ నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం, లీకేజీలు, ఇతర ప్రాంతాల మధ్య ఉన్న వివాదాల కారణంగానే పాక్‌లో నీటి కొరత ఉందని ఇండియా చెపుతోంది.

## సెప్టెంబరు 15లోగా అమెరికాకు చేరుకోవాలి

### భారత్ విద్యార్థులకు ఇమ్మిగ్రేషన్ నిపుణుల సూచనలు

**న్యూఢిల్లీ,జులై 21:** అమెరికాలో చదువుతున్న భారత విద్యార్థులకు ఇమ్మిగ్రేషన్ నిపుణులు కీలక సూచన చేశారు. ప్రస్తుతం సెలవుల కోసం భారత్‌తో పాటు ఇతర దేశాల్లో ఉన్న ఎఫ్1 విద్యార్థి వీసాదారులు సెప్టెంబర్ 15లోగా అమెరికాకు చేరుకోవాలని సూచిస్తున్నారు. ఆ తేదీ నుంచి అమెరికా కొత్త వీసా నిబంధనలు అమల్లోకి రానుండటమే ఇందుకు కారణం. ఆ రోజున అమెరికాలోనే ఉండే విద్యార్థులకు ఇప్పటి వరకు అమల్లో ఉన్న డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ వెసులుబాటు కొనసాగుతుంది. ఆలస్యంగా వెళ్లేవారికి మాత్రం కొత్త నిబంధనలే వర్తిస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం సెప్టెంబర్ 15 తర్వాత అమెరికాలోకి వెళ్లే విద్యార్థులకు చదువు పూర్తయ్యే వరకు ఉండే పాత వెసులుబాటు ఉండదు. వారి వివరాల్లో నిర్దిష్ట గడువును నమోదు చేస్తారు. గరిష్ఠంగా నాలుగేళ్ల వరకు మాత్రమే బసకు అనుమతి ఉంటుంది. ఆ గడువు దాటితే మళ్లీ అనుమతి కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అయితే సెప్టెంబర్ 15 నాటికి అమెరికాలో ఉండి, ఎఫ్1 వీసా నిబంధనలు పాటిస్తున్న వారికి మాత్రం కోర్సు పూర్తయ్యే వరకు పాత విధానం వర్తిస్తుంది. ఈ వెసులుబాటు కూడా శాశ్వతం కాదని నిపుణులు చెబుతున్నారు. సెప్టెంబర్ 15 తర్వాత ఒకసారి అమెరికా నుంచి బయటకు వెళ్లి తిరిగి వస్తే కొత్త నిబంధనలే అమల్లోకి వస్తాయి. అలాగే నాలుగేళ్ల వరకు ఉండొచ్చని భావించడం కూడా తప్పేనని స్పష్టం చేస్తున్నారు. విద్యార్థి కోర్సు, వీసా నిబంధనలను ఎప్పటికప్పుడు పాటించినప్పుడే అమెరికాలో ఉండేందుకు అనుమతి ఉంటుంది.

## విడాకుల కేసుల్లో ఉద్యోగాన్ని ఆయుధంగా వాడుకోవద్దు

### యజమానులకు ఫిర్యాదు చేసే ధోరణి సరికాదు

### భరణం అవకాశాలను నాశనం చేస్తుంది

### సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జులై 21:** వైవాహిక న్యాయ పోరాటాలు పని ప్రదేశ కక్షలుగా మారడంపై భారత సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. విడాకుల ప్రక్రియల సమయంలో జీవిత భాగస్వాములు తమ భాగస్వాముల యజమానులకు అధికారికంగా ఫిర్యాదులు చేసే పద్ధతిని తీవ్రంగా విమర్శించింది. జస్టిస్ బి.వి. నాగారత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, జీవిత భాగస్వామి ఉద్యోగ స్థితిని ఒక ఆయుధంగా ఉపయోగించడం స్వభావరీత్యా ప్రతికూల ఫలితాలనిస్తుందని వ్యాఖ్యానించింది. జీవనోపాధిని కోల్పోయేలా చేయడంవల్ల, నెలవారీ భరణం పొందడానికి లేదా ఒక న్యాయమైన ఆర్థిక పరిష్కారానికి చేరుకోవడానికి ఉన్న వాస్తవిక అవకాశాలన్నీ నాశనమవుతాయని హెచ్చరించింది. వైవాహిక వివాదానికి సంబంధించిన ఒక బదిలీ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. విడిపోయిన భార్య అయిన పిటిషనర్, తనపై దాఖలైన పరువు నష్టం కేసును అసోం నుండి ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు బదిలీ చేయాలని కోరారు. సైనిక సేవా నిబంధనలను నేరుగా ఉల్లంఘిస్తూ, తన భర్త ఒక సేవలందిస్తున్న భారత వైమానికదళ (ఐఎఎఫ్) అధికారి చట్ట విరుద్ధంగా ఒక స్వతంత్ర ప్రైవేట్ వ్యాపారాన్ని నడుపుతున్నారని ఆరోపిస్తూ, ఆమె న్యూఢిల్లీలోని భారత వైమానిక దళ (ఐఎఎఫ్) అధికారులకు ఒక అధికారిక వినతిపత్రంరాశారు. ఈ నేపథ్యంలోనే పరవు నష్టందావా దాఖలైంది. వాదనల మధ్యలో జోక్యం చేసుకున్న జస్టిస్ నాగారత్న, దేశవ్యాప్తంగా ఉన్న కుటుంబ న్యాయస్థానాలలో రోజురోజుకు పెరుగుతున్న తీవ్రమైన కుదింపు పద్ధతులపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు. చట్టపరమైన విడాకులు లేదా భరణం కోరడం ఒక చట్టబద్ధమైన హక్కు అయినప్పటికీ, వ్యక్తిగత వివాదాల్లోకి కార్పొరేట్ యాజమాన్యాన్ని లేదా సైనిక కమాండ్‌ను లాగడం తరచుగా క్రమశిక్షణా విచారణలు, సస్పెన్షన్‌లు లేదా పూర్తిస్థాయి ఉద్యోగ తొలగింపులకు దారితీస్తుందని కోర్టు నొక్కి చెప్పింది. ప్రధాన సంపాదకుడి ఆదాయ వనరును నాశనం చేయడంద్వారా, వ్యాజ్యదారులు తమకు తెలియకుండానే తమ సొంత ఆర్థిక భద్రతా వలయాన్ని దెబ్బతీసుకుంటారు. వ్యాజ్యం మరింత పరిపాలన, పౌర పోరాటాలుగా దిగజారకుండా, ఇరు పక్షాలు స్నేహపూర్వక పరిష్కారాన్ని అన్వేషించాలని ధర్మాసనం ఆదేశించింది. బాహ్య ఒత్తిడి వ్యూహాలకు బదులుగా, సంస్థాగత సంప్రదింపుల ద్వారా తన సమస్యలను పరిష్కరించుకునేలా భార్యకు సలహా ఇవ్వమని సుప్రీంకోర్టు న్యాయవాదికి సూచిస్తూ, ఈ మొత్తం వివాదాన్ని సుప్రీంకోర్టు మధ్యవర్తిత్వ కేంద్రానికి నివేదించింది.

## హనీమూన్ హత్య కేసు.. తక్షణమే లొంగిపోండి

### సోనమ్‌కు సుప్రీం సూచన

**న్యూఢిల్లీ, జులై 21:** మేఘాలయలో హనీమూన్ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని హత్య చేశారన్న ఆరోపణలపై ప్రధాన నిందితురాలైన సోనమ్ రఘువంశీకి మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేసేందుకు ఆలోచిస్తున్నట్లు సుప్రీంకోర్టు మంగళవారం తెలిపింది. ఆమె విడుదలను సమర్థిస్తూ మేఘాలయ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సవాలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పిబి వరలేలతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. విచారణ కోర్టు కీలక ప్రాసిక్యూషన్ సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసేలోపు, సోనమ్ మధ్యంతరంగా లొంగిపోవాలని కోర్టు సూచించింది. ఆ తర్వాత, కేసు యోగ్యతల ఆధారంగా ఆమె బెయిల్‌ను పునఃపరిశీలించవచ్చని తెలిపింది.

## సిజెపి నిరసన అణచివేతపై పిల్

### అత్యవసర విచారణకు ఢిల్లీ హైకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ, జులై 21:** కాక్రోచ్ జనతా పార్టీ 'సంసద్ చల్లో మార్చ్' సందర్భంగా ఢిల్లీ పోలీసులు మితిమీరిన బలప్రయోగం చేశారని ఆరోపిస్తూ దాఖలైన పిఐఎల్‌ను మంగళవారం (జులై 21, 2026) అత్యవసర విచారణ కోసం ఢిల్లీ హైకోర్టులో ప్రస్తావించారు. ఈ అభ్యర్థనను తక్షణమే స్వీకరించడానికి కోర్టు నిరాకరిస్తూ, 'ఈ విషయంలోకి కోర్టును లాగవద్దు. ఇది రేపు విచారణకు వస్తుంది" అని వ్యాఖ్యానించింది. సోమవారం ఢిల్లీలో పార్లమెంటుకు సిజెపి జరిపిన మార్చ్‌ను అణచివేసే క్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేసి, బాష్పవాయువు ప్రయోగించి నిరసనకారులను చెదరగొట్టారు. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. గాయపడిన వారిలో కనీసం 38 మందిని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీకి, సుమారు 65 మందిని డాక్టర్ రామ్ మనోహర్‌లోహియా ఆసుపత్రికి తరలించినట్లు వర్గాలు తెలిపాయి.

## లాఠీఛార్జిలో గాయపడిన విద్యార్థిని పరిస్థితి విషమం

### రామ్‌మనోహర్ లోహియా ఐసియులో చికిత్స

### ఆసుపత్రిని సందర్శించిన మంత్రి నడ్డా, రాహుల్, ప్రియాంక, కేజ్రీవాల్‌లు



**న్యూఢిల్లీ,జులై 21:** ఢిల్లీలో సోమవారం జరిగిన సిజెపి ఆధ్వర్యంలోని విద్యార్థుల నిరసన సందర్భంగా జరిగిన లాఠీఛార్జ్‌లో తీవ్రంగా గాయపడిన 20 యేళ్ల విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఆమెను ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి ఐసియులో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఈ వ్యవహారం ఢిల్లీలో హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ ఘటనతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నెలకొంది. బాధిత విద్యార్థులను పరామర్శించేందుకు ఆమ్ ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కేంద్ర మంత్రి జెపి నడ్డా కూడా ఆస్పత్రికి వెళ్లారు. యువతి ఆరోగ్యంపై వైద్యుల నుంచి నడ్డా వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం నిరసన సందర్భంగా గాయపడిన విద్యార్థుల్లో ఒకరి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, ఆమెను ఐసియులో వెంటిలేటర్ సాయంతో చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల లాఠీచార్జ్‌లో యువతి అత్యంత తీవ్రంగా గాయపడినట్లుగా డాక్టర్లు భావిస్తున్నారు.

**అభిజీత్ దీప్కే క్షమాపణ**

గాయపడిన విద్యార్థులను పరామర్శించిన సిజెపి వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే భావోద్వేగంగా స్పందించారు. మా మద్దతుదారులందరికీ ముఖ్యంగా పోలీసుల చేతిలో దారుణంగా దాడికి గురైన విద్యార్థినులకు నేను క్షమాపణ చెబుతున్నాను. మిమ్మల్ని రక్షించడంలో మేము మరింత మెరుగ్గా వ్యవహరించాల్సింది. ఢిల్లీ పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడేందుకు ప్రభుత్వం యువ విద్యార్థుల రక్తం చిందించడానికి కూడా వెనుకాడలేదని వ్యాఖ్యానించారు. నిరసనలో గాయపడిన వారు తనను నేరుగా సంప్రదించాలని కోరారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆర్‌ఎంఎల్ ఆస్పత్రికి వెళ్లి గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. ఒక విద్యార్థిని ప్రస్తుతం అత్యంత విషమ పరిస్థితిలో చికిత్స పొందుతోంది. మిగతా గాయపడిన విద్యార్థులు, పోలీసు సిబ్బందిని ఇప్పటికే డిశ్చార్జ్ చేశారు. సోషల్ మీడియాలో 110 మంది గాయపడినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ సంఖ్యపై అధికారిక సమాచారం లేదని చెప్పారు. మరోవైపు కేంద్ర మంత్రి, మాజీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా ఉదయం ఆర్‌ఎంఎల్ ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అదే సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆస్పత్రికి చేరుకుని గాయపడిన విద్యార్థులను పరామర్శించారు.

## సిక్కింలో సొరంగ ప్రమాదం

### 10 మంది మృతి..

### కొండచరియలు విరిగిపడడంతో టన్నెల్ ప్రవేశద్వారా మూసివేత

### 27 మంది కార్మికులు చిక్కుకున్నట్లు అంచనా



**గ్యాంగ్‌టక్,జులై 21:** సిక్కింలోని నామ్‌చీ జిల్లాలో జరుగుతున్న ఎన్‌హెచ్‌పిసి తీస్తా స్టేజ్6 జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగ నిర్మాణ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య 10కు చేరింది. భారీ కొండచరియలు విరిగిపడటంతో సొరంగం ప్రవేశద్వారం పూర్తిగా మూసుకుపోయింది. దీంతో లోపల పనిచేస్తున్న పలువురు కార్మికులు చిక్కుకుపోయారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం మంగళవారం అధికారికంగా మృతులసంఖ్యను ధృవీకరించింది. సమర్‌డుంగ్ ప్రాంతంలోని నిర్మాణంలో ఉన్న ఈ సొరంగంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతదేహాలను సింగ్‌టామ్ జిల్లా ఆస్పత్రి, గ్యాంగ్‌టక్‌లోని ఎస్‌టీఎన్‌ఎం ఆస్పత్రి, నామ్‌చీ జిల్లా ఆస్పత్రులకు తరలించారు. సిక్కిం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. జిల్లా యంత్రాంగంతో పాటు ఎన్‌హెచ్‌పిసి అధికారులు, జాతీయ విపత్తు స్పందనదళం, రాష్ట్ర విపత్తు స్పందనదళం, అగ్నిమాపక మరియు అత్యవసర సేవల బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలు చేపడుతున్నాయి. సొరంగంలో ఎంతమంది చిక్కుకుపోయారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. కొండచరియలు విరిగిపడిన ప్రభావంతో సొరంగంలో విషవాయువు లీకైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. భూగర్భ శిలాపొరలు కదలికకు గురికావడంతో సహజసిద్ధంగా వాయువు వెలువడినట్లు భావిస్తున్నారు.సొరంగంలో గ్యాస్ వ్యాపించడం వల్ల సహాయక చర్యలు మరింత క్లిష్టంగా మారాయని పోలీసులు తెలిపారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించిన పలువురు రెస్క్యూ సిబ్బందికి తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు. దీంతో గ్యాస్‌మాస్కులు, ప్రత్యేక రక్షణపరికరాలతో సన్నద్ధమైన బృందాలు అత్యంత జాగ్రత్తగా సొరంగంలోకి ప్రవేశించే ప్రయత్నం చేస్తున్నాయి. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అంబులెన్స్‌లను కూడా సిద్ధంగాఉంచారు. జిల్లా కలెక్టర్ అనూపా టామ్లింగ్ మాట్లాడుతూ, సోమవారం మధ్యాహ్నం సుమారు 3.40 గంటలకు ప్రమాద సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలను ఘటనాస్థలికి పంపించినట్లుతెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, జిల్లా పోలీసులు, అగ్నిమాపకశాఖ సంయుక్తంగా సహాయక చర్యలు చేపడుతుండగా, పశ్చిమ బెంగాల్ నుంచి ప్రత్యేక గ్యాస్ రక్షణ పరికరాలతో కూడిననిపుణుల బృందంకూడా ఆపరేషన్‌లో చేరిందని వెల్లడించారు.

## ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందంపై రైతుల భారీ ర్యాలీ



**న్యూఢిల్లీ,జులై 21:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద నిరసన తెలిపేందుకు రైతులు చీమల దండులా కదిలి వచ్చారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తక్కువ ధరకు సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లను తెరవడాన్ని వ్యతిరేకిస్తూ నేడు ఢిల్లీలో రైతులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. దేశ్ బచావో మోర్చా ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈర్యాలీలో పాల్గొనేందుకు పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్‌తో సహా పలు రాష్ట్రాల నుంచి రైతులు దేశ రాజధాని భారీ సంఖ్యలో తరలి వస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి అమెరికాకు మేలు చేస్తోందని మండిపడ్డారు. భారతదేశంలోకి చౌక వ్యవసాయ దిగుమతులను అనుమతించే ఈ భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంతో తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, పశుపోషకులు, చిన్న వ్యాపారులు, దేశ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ప్రతిపాదిత ఒప్పందం కొన్ని వస్తువులకే పరిమితం కాదని, వ్యవసాయం, పాడి, పరిశ్రమ, డిజిటల్ వాణిజ్యం, ఈకామర్స్, ప్రభుత్వ కొనుగోళ్లు, మేధో సంపత్తి హక్కులు, సేవల రంగాన్ని కూడా ఇది కవర్ చేయవచ్చని పాంధర్ అనే నాయకుడు పేర్కొన్నారు. భారత్‌అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, అలాగే దేశంలోని రైతులు,సామాన్య పౌరుల ప్రయోజనాలను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## వాంగ్‌చుక్‌ను ప్రైవేటు ఆస్పత్రికి తరలించడానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 21:** కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) విద్యార్థుల నిరసనకు మద్దతుగా 24 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి నుండి గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రికి వెంటనే తరలించాలని ఢిల్లీ హైకోర్టు మంగళవారం ఆదేశించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19, 21 కింద ఆయన ప్రాథమిక హక్కులను పరిరక్షి ంచడానికి, భద్రతను నిర్ధారించడానికి ఈ తరలింపు అవసరమని కోర్టు పేర్కొంది. వాంగ్‌చుక్ భార్య గీతాంజలి జె. అంగ్మో దాఖలు చేసిన అప్పీల్‌ను అనుమతిస్తూ, ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియాలతో కూడిన ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిమ్స్, సఫ్దర్‌జంగ్ ఆసుపత్రి వైద్యులతో జరి పిన సంప్రదింపుల ద్వారా, నిరంతర పర్యవేక్షణ అవసరమయ్యే కొన్ని వైద్యపరమైన సమస్యలు ఉన్నట్లు వెల్లడైందని ధర్మాసనం గుర్తించింది. వాంగ్‌చుక్‌కు వైద్య నిపుణులచే 'నిరంతర పర్యవేక్షణ అవసరమనే విష యంలో వైద్యులందరి మధ్య ఏకాభిప్రాయం ఉందని కోర్టు నమోదు చేసింది. వాంగ్‌చుక్ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షి ంచడానికి, వైద్య చికిత్సను అందించడానికి తగిన నైపుణ్యం కలిగిన వైద్యుల బృందాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని మేదాంత ఆసుపత్రి డైరెక్టర్‌ను కూడా న్యాయస్థానం ఆదేశించింది.

## సంక్షిప్త వార్తలు

### అమెజాన్ డేటా సెంటర్‌పై ఇరాన్ డ్రోన్ దాడులు



**మనామా, జులై 21:** ఇరాన్-అమెరికా మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. టెహ్రాన్‌లోని పలు ప్రాంతాలపై అగ్రరాజ్యం విరుచుకుపడుతుండగా.. గల్ఫ్ దేశాలలోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఐఆర్‌జిసి దాడులు కొనసాగిస్తోంది. ఇందులో డేటా సెంటర్లు కూడా ఉండటం గమనార్హం. సోమవారం రాత్రి జోర్డాన్‌లోని సైనిక, పౌర మౌలిక సదుపాయాలు.. కువైట్, బహ్రెయిన్‌లలోని పౌర విమానాశ్రయాలు, విద్యుత్ కేంద్రాలపై ఇరాన్ దాడులు చేసింది. అదే సమయంలో బహ్రెయిన్‌లోని అమెరికా దిగ్గజ కంపెనీ 'అమెజాన్' డేటా సెంటల్‌పై డ్రోన్ దాడులు చేసినట్లు ఐఆర్‌జిసి వెల్లడించింది. డేటా సెంటర్‌లోని మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు తెలిపింది.

### ఖర్గేకు జన్మదినశుభాకాంక్షలు తెలిపిన మోడీ

**న్యూఢిల్లీ, జులై 21:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇవాళ 84వ యేట అడుగుపెట్టిన ఖర్గేకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక ఎక్స్‌ద్వారా ప్రధాని తన సందేశాన్ని పంచుకున్నారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకి జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు భగవంతుడు దీర్ఘాయువును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నా అని మోడీ తన సందేశంలో పేర్కొన్నారు.

### కరెన్సీ మ్యాప్ మారుస్తున్న నేపాల్



**ఖాట్మండు,జులై 21:** నేపాల్ ప్రభుత్వం తమ రూపాయి మ్యాప్ డిజైన్‌ను మార్చబోతోంది. భారత్‌తో సరిహద్దు వివాదానికి కేంద్రబిందువైన కాలాపాని, లిపులేఖ్, లింపియాధురా ప్రాంతాలను ఆ రూపాయి నాణెం నుంచి తొలగించనుంది. దాని స్థానంలో దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే ప్రాచీన బౌద్ధ మఠం చిత్రాన్ని చేర్చాలని నిర్ణయించింది. ఈ మేరకు నేపాల్ మంత్రివర్గం కొత్త నాణెం రూపకల్పనకు ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు చలామణిలో ఉన్న నేపాల్ రూ.1 నాణెంపై ఆ దేశ రాజకీయ మ్యాప్‌తో పాటు భారత్‌తో వివాదంలో ఉన్న కాలాపాని, లిపులేఖ్, లింపియాధురా ప్రాంతాలు కూడా కనిపించేవి. తాజా డిజైన్‌లో ఆ మ్యాప్‌ను పూర్తిగా తొలగించి, ముస్తాంగ్ జిల్లాలోని చారిత్రకలో గ్యాకర్ బౌద్ధ మఠం చిత్రాన్ని ముద్రించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### గయానాలో ఫెర్రీ ప్రమాదం: 27 మంది మృతి

**జార్జ్‌టౌన్:** దక్షిణ అమెరికా దేశమైన గయానా తీరంలో జరిగిన ఘోర ఫెర్రీ ప్రమాదంలో ఇప్పటివరకు 27 మంది మరణించగా, 69మందిని సురక్షితంగా ఒడ్డుకుచేర్చారు. మరో 83 మంది ఇంకా గల్లంతైనట్లు గయానా ప్రధానమంత్రి బ్రిగేడియర్ మార్క్ ఫిలిప్స్ వెల్లడించారు.ఎంవీ బరిమా అనే ఫెర్రీ జార్జ్‌టౌన్ నుంచి వాయువ్య ప్రాంతంలోని పోర్ట్ కైతుమా గ్రామానికి వెళ్తుండగా సముద్రంలో బోల్తా పడింది. ఫెర్రీలో మొత్తం 133 మంది ప్రయాణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పయాణికుల జాబితా (మానిఫెస్ట్)లో తప్పులు ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.

### సుప్రీంకోర్టుకు శివసేన ఎంపిల విలీనం వివాదం

**న్యూఢిల్లీ, జులై 21:** ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో ఆరుగురు శివసేన (యుబిటి) ఎంపిల విలీనాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా గుర్తించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ విషయాన్ని అత్యవసర విచారణ కోసం మంగళవారం భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. "ఇది ఒక ముఖ్యమైన విషయం.. ఆరుగురు ఎంపిలు ప్రత్యర్థి పార్టీలో విలీనం కావడాన్ని స్పీకర్ గుర్తించారు. ఇది రాజ్యాంగపరమైన అంశం ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. శనివారం రాత్రి ఆలస్యంగా స్పీకర్ దీనిని గుర్తించడంతో, పార్టీకి పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించిపోయాయ్ని అని సీనియర్ న్యాయవాది దేవదత్ కామత్ సమర్పించారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించడానికి సిజెఐ కాంత్ అంగీకరించారు.

# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మతో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ



**• రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ బలోపేతంపై కీలక చర్చలు**

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి తదితర అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు మరింత మెరుగైన మద్దతు అందించడంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, రైతులకు మార్కెట్ సౌకర్యాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు, పంటల విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రోత్సాహం వంటి అంశాలను మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ దృష్టికి తీసుకెళ్లారు.

రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను కూడా ఈ సందర్భంగా చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం, మౌలిక వసతులు, సముద్రతీరం, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు వంటి అనుకూలతలను వినియోగించుకుని మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అచ్చెన్నాయుడు వివరించారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు పారిశ్రామిక పురోగతికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర సహకారం, సమన్వయంతో ముందుకు సాగేందుకు ఇరువురు నేతలు సానుకూలంగా చర్చించారు. రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి రంగాల్లో మరింత వేగంగా పురోగతి సాధించేందుకు ఈ భేటీ దోహదపడుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## గిరిజనుల సమస్యలపై అధికారుల సమావేశం

### - మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆదేశాలు జారీ



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల సమస్యల పరిష్కారానికి బుధవారం సమావేశం నిర్వహించాలని అధికారులకు మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఆదేశాలు జారీ చేశారు. గిరిజనుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమష్టిగా నిర్ణయం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. జీవో నం.3 పునరుద్ధరణకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 1/70 చట్టంతో పాటు అన్ని గిరిజన సమస్యలపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందన్నారు. జీవో నం.3 పునరుద్ధరణ కోసం న్యాయ నిపుణులు, గిరిజన సంఘాల నాయకులతో పలుమార్లు సంప్రదింపులు నిర్వహించినట్లు చెప్పారు. అన్ని ఐటీడీఏల పరిధిలో గిరిజన ప్రతినిధులు, సంఘాల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరించిందన్నారు.

గిరిజనులకు 50 ఏళ్లకే పెన్షన్, విద్య, వైద్యం, ఐటీడీఏల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు. 1/70 చట్టం గిరిజనుల హక్కు అని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో బాక్సైట్‌కు గత వైసీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని అన్నారు. కూటమి ప్రభుత్వం బాక్సైట్ తవ్వకాలపై అనుమతులు నిలిపివేస్తూ గిరిజనుల ప్రయోజనాలను కాపాడుతోందన్నారు. గిరిజన బిడ్డల భవిష్యత్తు, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మవద్దని.. గిరిజనులకు అండగా నిలిచేది చంద్రబాబు, కూటమి ప్రభుత్వమే అని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

## విశాఖ పోర్టులో కార్గో హ్యాండ్లింగ్ మూలాపేట పోర్టుకు మళ్లింపు

**• పరిశీలించనున్న మంత్రుల కమిటీ: మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి వెల్లడి**



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నాన్ని ప్రపంచ స్థాయి ఐటీ సేవలు, ఐటీ పెట్టుబడులకు కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా, నగరాన్ని పరిశుభ్రమైన, కాలుష్య రహిత, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో, ప్రస్తుతం విశాఖ పోర్ట్ అథారిటీ ద్వారా నిర్వహిస్తున్న దుమ్ము వ్యాప్తికి కారణ మయ్యే బొగ్గు, ఖనిజాలు, ఇతర కాలుష్య కారకాలైన బల్క్ కార్గో హ్యాండ్లింగ్‌ను సమీపం లోని మూలాపేట పోర్టుకు దశలవారీగా మళ్లించే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తు న్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ చర్యలు మూలాపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు ఆపరేషన్లు ప్రారం భించే తొలి రోజు నుంచే కార్గో హ్యాండ్లిగ్‌లో కమర్షియల్ గా విజయవంతంగా పనిచేయడానికి తోడ్పడతాయని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అమల్లోకి రావడం ద్వారా విశాఖ పోర్టు పై ప్రస్తుతం ఉన్న కార్గో హ్యాండ్లింగ్ ఒత్తిడి తగ్గడంతో పాటు, ఓడల టర్న్ అరౌండ్ టైమ్ మెరు గుపడి, షిప్పింగ్ సంస్థలపై పడుతున్న అదనపు ఆర్థిక భారం కూడా తగ్గే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో విశాఖ నగరంలో వాయు కాలుష్యం తగ్గి, ప్రజల జీవన నాణ్యత ప్రమాణాలు మరింత మెరుగుపడు తాయని, స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదనలో భాగంగా, మూలా పేట పోర్టు స్పెషల్ పర్పస్ వెహికల్‌లో 49-50 ఈక్విటీ భాగస్వామ్యాన్ని కల్పించాలని విశాఖ పోర్ట్ అథారిటీ ప్రతిపాదించినట్లు మంత్రి తెలిపారు. అలాగే నామినేషన్/ ఆర్‌ఓఎఫ్‌ఆర్ విధానంలో తొలి ఫేజ్‌లో 2 బెర్తులు, 2వ ఫేజ్‌లో 2 బెర్తులు కేటాయించాలని కోరుతుంది. ఎస్‌పీవీకి బదిలీ చేసే ఉప్పుభూములకు న్యాయ మైన విలువను నిర్ణయించాలని కూడా ప్రతిపాదించినట్లు మంత్రి వివరించారు.

విశాఖ పోర్ట్ అథారిటీ సమర్పించిన ఈ ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి, భాగ స్వామ్య విధివిధా నాలను రూపొందించి, పరస్పర ఆమోద యోగ్యమైన సిఫార్సులను ప్రభుత్వం ముందుం చేందుకు ఇప్పటికే రామాయపట్నం పోర్టుకు సంబంధించిన అంశాలపై మంత్రులు పయ్యావుల కేశవ్, బిసి జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్ నేతృత్వంలో ఏర్పడిన మంత్రుల కమిటీ ఈ అంశాన్ని కూడా పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రుల బృందానికి పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు సహకరిస్తూ అవసరమైన సాంకేతిక, పరిపాలనా అంశాలపై, సిఫార్సుల రూపకల్పనకు తోడ్పాటును అందించనున్నట్లు మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు.

## షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జులై 21 ప్రభాతవార్త:** ఓ సినిమా షూటింగ్ జరుగు తుండగా ప్రముఖ సినిమా నటుడు, హిందూ పురం శాసనసభ్యుడు హీరో నందమూరి బాలకృష్ణకి స్వల్ప గాయాలయ్యాయి. ఫైటింగ్ సీన్ సందర్భంగా జారీ పడడంతో అయిన మోకాలికి స్వల్పంగా గాయపడ్డారు. కాకినాడ పోర్టులో గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రానున్న సినిమాకు సంబంధించి మంచు మనోజ్, బాలకృష్ణ మధ్య యాక్షన్ సీన్స్ చిత్రీకరణ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా కాలుజారి పడిపోవడంతో మోకాలుకు స్వల్ప గాయం జరిగిందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. నాలుగు రోజులుగా కాకినాడలో ఈ సినిమా షూటింగ్ కోసం వచ్చిన ఆయన సందడి చేశారు. అదేవిధంగా కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేతలు పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ ఇంటికి వెళ్లారు. షూటింగ్ సందర్భంగా తమ హీరో బాలకృష్ణకి గాయపడ్డారన్న విషయం తెలిసి అభిమానులు కలవరపడ్డారు. అయితే స్వల్ప గాయాలని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్తారని చిత్ర యూనిట్ సభ్యుల సమాచారం. ప్రస్తుతం కాకినాడలోనే విశ్రాంత తీసుకుంటున్నారు.

## బాలకృష్ణ త్వరగా కోలుకోవాలి: సిఎం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు షూటింగ్ సెట్‌లో స్వల్ప గాయాలయ్యాయి. ఈ సమాచారం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సెట్‌లో బాలకృష్ణ గారికి గాయమైందని తెలిసి ఆయనతో మాట్లాడాను. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఆయనది అలుపెరగని స్ఫూర్తి. త్వరలోనే మళ్లీ షూటింగ్‌కు హాజరవుతారు. త్వరగా కోలుకోండి" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

### జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ కూడా...

బాలకృష్ణ కందరానికి గాయమైందన్న విషయం తెలియగానే కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ కూడా బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అభిమానులు, శ్రేయోభిలాషులు సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు మద్దతుగా సందేశాలు పంపుతున్నారు. బాలకృష్ణ పూర్తిగా కోలుకున్న వెంటనే సినిమా షూటింగ్ తిరిగి ప్రారంభం కానుంది.ఇక బాలకృష్ణను చంద్రబాబు ఫోన్‌లోను పరామర్శించారు.

### మావయ్య త్వరగా కోలుకోవాలి: నారా లోకేష్

నందమూరి బాలకృష్ణకు తన 111వ సినిమా షూటింగ్‌లో స్వల్ప గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న ఆయన అల్లుడు, ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. "బాలా మావయ్య త్వరగా కోలుకోవాలి" అంటూ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షి ంచారు.

## మోసం కేసులో ఈటా దేవి, గేదెల సన్యాసప్పడు ఆస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసగించిన కేసులో ఏ3 ఈటా దేవి, గేదెల సన్యాసప్పడుకు చెందిన మొత్తం రూ.2.39 కోట్ల విలువైన స్థిరాస్తుల జప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖ నగరంలో ఈటా దేవి, గేదెల సన్యాసప్పడు పలువురి నమ్మబలికారు. వారి నుంచి భారీ మొత్తంలో సొమ్ము చేసుకుని మొహం చాటేసారు. దాంతో బాధితులను పోలీసులను ఆశ్రయించారు.ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని మోసగించడంపై వీరిపై విశాఖ ఎంవీపీ కాలనీలో 2025లో పోలీసులు కేసు నమోదు చేశారు.

# 'ఓటు' హక్కు ఒక్కటే కాదు, బాధ్యత కూడా..!

**• ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం... దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి ఉంది**

**• ఓటర్ల అర్హత, అత్యుత్తమ విధానాలపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌లో పలువురు వక్తలు**



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రజల భాగస్వామ్యమే అసలైన బలమని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అమూల్యమైన శక్తి అని పలువురు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఓటు హక్కు అనేది కేవలం రాజ్యాంగం కల్పించిన హక్కు మాత్రమే కాదని, ప్రతి పౌరుడు నిర్వర్తించాల్సిన అత్యున్నత బాధ్యత కూడా అని వారు స్పష్టం చేశారు. ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (ఐఐఐడిఇఎం), ఇసిఐ, ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమొక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్ (ఐడియా), ఏపి సిఇఒ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల అర్హతలపై విజయవాడలో మంగళవారంనాడు అంతర్జాతీయ వర్క్‌షాప్ జరిగింది.

ఈ కార్యశాలకు ఇసిఐ, ఐఐఐడిఇఎం, వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల విభాగాల ప్రతినిధులు, విద్యావేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు భౌతికంగా, వర్చువల్‌గా హాజరయ్యారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) వివేక్ యాదవ్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ ్మశా తదితరులు పాల్గొన్నారు. ఓటు వేయడం కోసం ప్రజలు తమ జీవనోపాధిని లేదా ఉద్యోగాలను వదిలి సొంత ఊళ్లకు రాకుండా, ఎన్నికల ప్రక్రియలో వారిని ఎలా భాగస్వాములను చేయాలనే దానిపై దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్త అత్యుత్తమ విధానాల అధ్యయనం, సమాచార మార్పిడికి ఇలాంటి కార్యశాలలు ఉపయోగపడతాయని అనిల్‌చంద్ర పునేఠా పేర్కొన్నారు.

పొరుగు దేశాలతో చూస్తే మన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉందని.. ఇందుకు ప్రధాన కారణం ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో, విచక్షణతో పనిచేయడమేనని రమేష్ కుమార్ పేర్కొన్నారు. కీలమైన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్)కు సంబంధించి బిఎల్‌ఒలకు సరైన శిక్షణ అందించి, వారి బాధ్యతను గుర్తుచేస్తూ ఇక్కడి కలెక్టర్లు ముందుకు తీసుకెళ్లడం హర్షణీయమని రమేష్ కుమార్ పేర్కొన్నారు.

భారత్ ఈ ఏడాది ఇంటర్నేషనల్ ఐడియా కౌన్సిల్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు మన రాష్ట్రం ఈ కీలకమైన అధ్యయన బాధ్యతను చేపట్టినట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సిఇఒ) వివేక్ యాదవ్ మాట్లాడుతూ తెలిపారు. సమ్మిళిత, శాంతియుత, స్థితిస్థాపక, సుస్థిర ప్రపంచం కోసం ప్రజాస్వామ్యం అనే ప్రధాన ఇతివృత్తంతో ఇంటర్నేషనల్ ఐడియాకు భారత్ అధ్యక్షత వహిస్తున్నట్లు వివరించారు.

ఓటర్ల అర్హత అంశంపై 9సోపానాల ద్వారా క్షేత్రస్థాయి అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో వినియోగించేలా నమూనా ప్రమాణాలను రాష్ట్రం రూపొందిస్తోందని పేర్కొన్నారు. అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించి, 18 ఏళ్లు నిండిన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించి పారదర్శకమైన, లోపరహితమైన ఓటర్ల జాబితాను తయారు చేయడమే ఎస్ఐఆర్ లక్ష ్యమని తెలియజేస్తూ కార్యక్రమం ప్రగతిని సీఈవో వివేక్ యాదవ్ వివరించారు.

అంతర్జాతీయ అత్యుత్తమ విధానాలు, ఓటర్ల అర్హతకు సంబంధించి అంతర్జాతీయ అంశాలు, అంతర్జాతీయ డేటా మోడల్స్ తదితర అంశాలపై వివిధ యూనివర్సిటీల ప్రముఖులు, తదితరులు పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ఇచ్చారు.

## ఎఐ డేటా సెంటర్ కోసం ఆర్‌ఐఎల్‌కు భూ కేటాయింపు ఉత్తర్వుల్లో మార్పులు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లాలో ఆర్‌ఐఎల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో కూడిన గిగాస్థాయి ఏఐ డేటా సెంటర్ భూ కేటాయింపు ఉత్తర్వుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ మేరకు భూ కేటాయింపు జీవో నంబర్ 30లో మార్పులు చేసింది. గతంలో రెవెన్యూ డిపార్టుమెంట్ నేరుగా ఎపిఐఐసీకి భూములు అప్పగించాలని తెలిపింది. 75 శాతం భూమి ఖరీదు ఏపీఐఐసీకి చెల్లించాలని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది. కానీ ఇప్పుడు ఆర్‌ఐఎల్‌కు అవసరమైన భూమిని ఏపీఐఐసీ సమకూర్చాలని సవరణ ఉత్తర్వులు ఇచ్చింది. భూమి లేని పక్షంలో భూసేకరణ చేసి అప్పగించాలని సవరించిన ఉత్తర్వులలో ఆదేశాలిచ్చింది.

## పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌పై కేసు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా పామర్రులో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌పై కేసు నమోదైంది. సోమవారం నాడు పీఎస్‌లో హంగామా సృష్టించడంతో పాటు పోలీసు విధులకు అడ్డుపడ్డారంటూ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కైలే అనిల్‌తో పాటు మరికొందరు వైఎస్సార్సీపీ నేతలపై కేసు నమోదుచేశారు. సోషల్ మీడియా పై ఫిర్యాదుతో స్టేషన్‌కు వచ్చిన అనిల్, వైఎస్సార్సీపీ నేతలు అక్కడ కేసు నమోదు కోసం సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనపై డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదును అనుసరించి కేసు నమోదైంది.

# జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారు!

**• 2019లో టిడిపి ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తయ్యేది • జలవనరుల శాఖపై మంత్రి నిమ్మల శ్వేతపత్రం విడుదల**



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.24,611 కోట్లు ఖర్చు చేయగా అందులో రూ.12,484 కోట్లు రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 36 ప్రధాన ప్రాజెక్టులను రూ.35,555 కోట్లతో 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు రూపొందిం చిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరిం చారు. తెలుగుదేశం పార్టీకి ముందు తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత అన్నట్లుగా రాష్ట్ర ఇరిగేషన్ రంగాన్ని చూడాలని మంత్రి అన్నారు. విధ్వంస మైన జలవనరుల రంగాన్ని రెండేళ్లలో గాడిలో పెట్టి ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకటించుకుని ముందు కెళ్తున్నామని మంత్రి నిమ్మల తెలిపారు. 2019 లో ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం 2021 కల్లా పూర్తయ్యేదని గుర్తు చేశారు. జగన్ ఒక్క చాన్స్ అంటూ వచ్చి డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. గత 2 ఏళ్లలో రూ.1050 కోట్లు ఖర్చు చేసి జులై 2026 నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటి సరఫరా లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. పూర్తికాని వెలుగొండను జాతికి అంకితం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో గొడ్డలి పార్టీ రూ.981 కోట్లు వెలుగొండకు వెచ్చిస్తే గత రెండేళ్లలో రూ.1108.12 కోట్లు ఖర్చు చేశామని స్పష్టం చేశారు. రూ.3,870 కోట్లతో హంద్రీనీవా 2 దశల పనులు 100 రోజుల్లో పూర్తి చేశామని వెల్లడించారు. జలవనరుల శాఖపై సచివాలయం లో మంత్రి శ్వేతపత్రం విడుదల చేశారు. ముఖ్యమైన ప్రాజెక్టులు 2024నాటి పరిస్థితులు తాజా స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టుకు భూములిచ్చిన నిర్వాసితులు మోసానికి గురయ్యారని పాద యాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గొడ్డలి పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితులను ఏనాడు పట్టించుకోని వైఎస్సార్సీపీకి ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఏజెన్సీలు, కాంట్రాక్టులు రద్దు చేయవద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఎవరెంత హెచ్చరించినా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఖాతరు చేయలేదని మంత్రి నిమ్మల అన్నారు. 17 నెలల పాటు ఏజెన్సీ, అధికారులు లేకుండా రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం తప్పిదం చేసిందని 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రంవాల్ దెబ్బతిందని నిపుణులు చెప్పారని తెలిపారు. 17 నెలలపాటు కాలయాపన చేయడమే తప్పిదమని నాడు చెప్పారని ఇంకా ఇది ప్రకృతి తప్పిదం కాదని మానవ తప్పిదమని నాటి ప్రభుత్వానికి నిపుణులు రిపోర్టు ఇచ్చారని వెల్లడించారు.

**భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లు**

# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని ముఖ్యమంత్రి ఆంక్షాంక్షించారు. టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు తొడిగేలా అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేశాం. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి పౌరుడ్ని భాగస్వామిని చేయాలి. ఉత్తరాంధ్రకు మణిహారంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిలుస్తుంది. ఆగస్టు 1వ తేదీన అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభిస్తారు. ఎయిర్ పోర్టు పాసింజర్ టెర్మినల్, ఏవియేషన్ యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, ఏవియేషన్ హబ్, ఎడ్యుసిటీలను ప్రారంభించుకోబోతున్నాం. అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించుకోవాలి. అల్లూరి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఏపీకి ఓ లాజిస్టిక్స్ కేంద్రంగా గ్లోబల్ కనెక్టివిటీని అందిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి ఇది ఓ గేమ్ చేంజర్. ఎయిర్ పోర్టుతో పాటు ఏఐ డేటా సెంటర్లు, రేర్ ఎర్త్ మినరల్స్ లాంటి ఖనిజాలు ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు టేకాఫ్ అయితే ఉత్తరాంధ్రతో పాటు యావత్ రాష్ట్రానికి కీలక ప్రాజెక్టుగా మారుతుంది. ఈ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులను, యజమానుల్ని గౌరవిస్తూ ఒకమారు ఉచిత విమాన ప్రయాణ అవకాశం కల్పిస్తున్నాం. వచ్చే 9 రోజుల పాటు ఉత్తరాంధ్రలోని ప్రతీ ఇంటా ప్రారంభోత్సవ వేడుక స్ఫూర్తి చేరాలి. ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించే బాధ్యత తీసుకోవాలి. అరకు కాఫీ, ఇక్కడి సంస్కృతీ సంప్రదాయాలు, స్థానిక కళారూపాలను కూడా ఘనంగా ప్రదర్శిద్దాం. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో భోగాపురం ఎయిర్ పోర్టు ఎంతటి కీలకమైన పాత్రపోషిస్తుందో ప్రజలకు వివరించి చెప్పాలి. పరిశ్రమలు, టూరిజం, లాజిస్టిక్స్, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.



# సమన్వయంతో ముందుకెళ్లండి

**• భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ ఏర్పాట్లుపై రాష్ట్ర ఉన్నతాధికారుల సమీక్ష**

**విజయనగరం, జులై 21 ప్రభాతవార్త:** భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రధాని పర్యటన కార్యక్రమం నోడల్ ఆఫీసర్ ఎంటీ కృష్ణబాబు, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, పీఎం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ వీరపాండ్యన్ మంగళవారం అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ కృష్ణబాబు మాట్లాడుతూ ప్రధాని ప్రయాణించే మార్గంలోని 4 లైన్ల ట్రంపెట్ రోడ్డు పనులను జులై 28 నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రధానికి స్వాగతం పలికే మార్గంలో స్పష్టమైన ప్రొఫెషనల్ సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులు, విద్యార్థులకు ప్రత్యేకంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. హోల్డింగ్ ఏరియాల్లో 15 ఎల్ఈడీ స్క్రీన్లను ఐ అండ్ పీఆర్ శాఖ సలహాతో ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ప్రతి పార్కింగ్ ప్రాంతంలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, సీసీ కెమెరాలతో పాటు సభా ప్రాంగణంలో దిశానిర్దేశక సూచిక బోర్డులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రత్యేక కార్యదర్శి వీరపాండ్యన్ మాట్లాడుతూ, వివిధ శాఖలతో సమన్వయం కోసం జీఎంఆర్ సంస్థ తరఫున ప్రత్యేక లైజన్ అధికారులను నియమించాలని చెప్పారు. ప్రారంభోత్సవానికి సుమారు 2 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమావేశమై అదనపు మొబైల్ టవర్లు, తాత్కాలిక నెట్‌వర్క్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నిరంతరాయ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భోగాపురం ఎయిర్పోర్టు నుంచి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సభా ప్రాంగణంలోని ప్రతి ఎన్‌క్లోజర్‌కు 10 చొప్పున వాటర్ బబ్లర్లు, పేపర్ కప్పులతో తాగునీరు ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం 500 మొబైల్ టాయిలెట్లు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జీఎంఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరం ఆధునికమైతే... పోలీసింగ్ అంతకంటే ఆధునికం కావాలి

**● ఫ్యాక్షన్ నుంచి సైబర్ నేరాల వరకు కఠిన పోరు ● ఈగల్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో నేరాలపై ఉక్కుపాదం ● 112 స్పందన వేగం పెంపు... మహిళలపై నేరాలు తగ్గింపు ● సాంకేతిక పోలీసింగ్‌తో దేశానికే ఆదర్శంగా ఎపి ● 'ఫ్యూచర్‌రెడీ: ఎపి పోలీస్ రిట్రీట్-2026' వర్క్‌షాప్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత**





**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** నేరాల స్వరూపం రోజురోజుకు సాంకేతికత ఆధారంగా మారుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ కూడా అంతకంటే ఆధునికంగా, వేగవంతంగా, ప్రజా కేంద్రీకృతంగా రూపాంతరం చెందాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. విజయవాడలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని డా. బిఆర్ అంబేద్కర్ కళా వేదికలో నిర్వహించిన రిట్రీట్‌లో ముఖ్య అతిధిగా మంత్రి అనిత పాల్గొన్నారు. కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఆమె ఉద్వేగభరితంగా మాట్లాడుతూ ఒక నేరంగా జరిగిన సందర్భంలో ఘటనపై పోలీసు సత్యశోధన జరిగే లోపుగానే సామాజిక మాధ్యమాలు తప్పుడు ఇన్వెస్టిగేషన్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. నేర నియంత్రణతో పాటు వాస్తవాలను పక్కదోవపట్టించే పరిస్థితులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఉన్నత పోలీసు అధికారులను ఉద్దేశించి హోం మంత్రి అనిత మాట్లాడుతూ. 2001లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పోలీసు సంస్కరణల రిట్రీట్ సంప్రదాయాన్ని 25 సంవత్సరాల అనంతరం అదే దూరదృష్టి, అదే సంస్కరణల స్ఫూర్తితో పునరుద్ధరించడం చారిత్రాత్మకమని హోంమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ సవాళ్లను ముందుగానే అంచనా వేసి పోలీసు వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన లక్ష్యమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల తరఫున ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు, డిజిపి కార్యాలయం, జిల్లా ఎస్పీలు, పోలీసు సిబ్బందిని ఆమె అభినందించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు చేస్తున్న సేవలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు, వామపక్ష తీవ్రవాదం, మతకలహాలను గణనీయంగా అదుపులోకి తీసుకురాగలిగామని పేర్కొన్న హోంమంత్రి, ప్రస్తుతం సైబర్ నేరాలు, రౌడీయిజం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆధునిక నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు కూడా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం పెరుగుతోందని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వాస్తవాలు, ఆధారాలతో తిప్పికొట్టే బాధ్యత పోలీసులదే నని అన్నారు. ప్రతి ఘటనపై ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించడం ద్వారా పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని పేర్కొన్న మంత్రి, మహిళలపై నమోదవుతున్న నేరాలను సుమారు నాలుగు శాతం తగ్గించగలిగామని తెలిపారు. గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈగల్ వ్యవస్థ ద్వారా ఎస్పీలు, పోలీసు అధికారులు సమన్వయంతో గంజాయి సాగు, అక్రమ రవాణాపై సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. 112 అత్యవసర స్పందన వ్యవస్థ ద్వారా స్పందన సమయాన్ని గణనీయంగా తగ్గించామని, పోలీసింగ్‌లో 'గోల్డెన్ టైమ్' అత్యంత కీలకమని హోంమంత్రి పేర్కొన్నారు. వేగవంతమైన స్పందన వల్ల నేరస్థులను త్వరగా అదుపులోకి తీసుకురావడంతో పాటు బాధితుల్లో భరోసా పెరుగుతుందని అన్నారు.

పోలీసు శాఖ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ఇప్పటికే 6,000 మంది కానిస్టేబుళ్ల పోస్టులను భర్తీ చేశామని, భవిష్యత్తులో కూడా ప్రతి జాబ్ క్యాలెండర్‌లో కొత్త పోలీసు పోస్టులను భర్తీ చేస్తూ శాఖను మరింత బలోపేతం చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేయడానికి, నూతన తరహా నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ రెండు రోజుల రిట్రీట్‌లో మహిళలు, చిన్నారులపై నేరాల నియంత్రణ, సైబర్ భద్రత, రౌడీయిజం నిర్మూలన, ఫ్యాక్షన్ రాజకీయాల నియంత్రణ, వామపక్ష తీవ్రవాద నిర్మూలన, మతసామరస్య పరిరక్షణ వంటి ఆరు కీలక అంశాలపై వర్కింగ్ గ్రూపులు చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. క్షేత్రస్థాయి అనుభవాల ఆధారంగా రూపొందే సూచనలు రాష్ట్ర పోలీసింగ్‌కు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికగా మారనున్నాయని చెప్పారు.

'నేరం ఎంత ఆధునికమైనా... ఆంధ్రప్రదేశ్ పోలీసింగ్ దానికంటే ఒక అడుగు ముందే ఉంటుంది. సాంకేతికత, వేగవంతమైన స్పందన, పారదర్శకత, ప్రజల విశ్వాసం ఆధారంగా ఫ్యూచర్‌రెడీ ఎపి పోలీస్ వ్యవస్థను నిర్మించి దేశానికే ఆదర్శంగా నిలబెడతాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా, రాబోయే 20సంవత్సరాల సవాళ్లను ఎదుర్కొనే అత్యాధునిక పోలీసింగ్ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమన్నారు. మారుతున్న నేరాల స్వరూపాన్ని దృష్టిలో పెట్టుకుని 10 కీలక అంశాలతో కూడిన భవిష్యత్ కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. సాంప్రదాయ పోలీసింగ్‌కు బదులుగా డిజిటల్, టెక్నాలజీ ఆధారిత పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. విదేశాల నుంచి జరిగే సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లు, అనామక సైబర్ బెదిరింపులను ఎదుర్కొనేందుకు ముందస్తు నిఘా వ్యవస్థలను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. డ్రోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డ్రోన్ నిఘా, నిర్వహణ కోసం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భౌతిక అర్హతలతో పాటు కోడింగ్, క్రిప్టోగ్రఫీ, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన యువతను పోలీస్ బలగాల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అత్యవసర సేవల 112 కాల్ వచ్చిన వెంటనే క్షణాల్లో స్పందించే వ్యవస్థను అభివృద్ధి చేయడం, పోలీస్- వైద్య- మహిళా సంక్షేమ శాఖల సమన్వయంతో గృహ హింస, ఆత్మహత్యలు, బాలలపై నేరాల నివారణకు డిజిటల్ హెల్త్ అండ్ సేఫ్టీ గ్రిడ్, ప్రిడిక్టివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ లక్ష్యాల సాధన కోసం స్వల్పకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ఏపీ పోలీస్ శాఖ ముందుకు సాగుతుందని డిజిపి హరీష్ స్పష్టం చేశారు.

## స్త్రీ, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై నేడు అసెంబ్లీ కమిటీ సమావేశం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** స్త్రీ, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ ఈనెల 22వ తేది బుధవారం ఉ.10.30 గం.లకు అసెంబ్లీ కమిటీ హాల్లో మహిళా, శిశు, దివ్యాంగ, సీనియర్ సిటిజన్స్ సంక్షేమంపై అసెంబ్లీ కమిటీ సమావేశం అసెంబ్లీ కమిటీ హాల్లో జరగనుందని అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర తెలియజేశారు.

## గురుకుల సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మక సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటిగ్రేటెడ్ ఐఐటి, జెఇఇలలో ఉచిత శిక్షణతో కూడిన జూనియర్ ఇంటర్మీడియట్, సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి /బైపిసి కోర్సులలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ జాయింట్ సెక్రటరీ (అకాడమిక్) డా. ఐ. శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని మేఘాద్రిగడ్డ (విశాఖపట్నం జిల్లా), అమరావతి తాడికొండ (గుంటూరు జిల్లా), కోట (నెల్లూరు జిల్లా)లలోని మూడుసెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలలో ఈ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆమె వివరించారు. మార్చి 2026లో జరిగిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణులై, కనీసం 85శాతం, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు అర్హులని, అలాగే మార్చి 2026 జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 75శాతం మార్కులు సాధించిన విద్యార్థులు సీనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యతో పాటు ప్రముఖ శిక్షణ సంస్థల అధ్యాపకులచే సమగ్రమైన ఐఐటి, జెఇఇ, నీట్ ప్రవేశ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్, పూర్తి ఉచిత వసతి, పౌష్టికాహార భోజనం, స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొత్తం సీట్లలో 75శాతం సీట్లు షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు, 25శాతం సీట్లు ఇతర వర్గాల విద్యార్థులకు కేటాయించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించడానికి జులై 30, 2026 చివరి తేదీ అని తెలియజేశారు. ఇప్పటికే ఇతర జూనియర్ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు కూడా ఈ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఎంపికైన పక్షంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ప్రవేశం పొందవచ్చని సూచించారు. అర్హత గల విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా. ఐ. శ్రీదేవి ఆ ప్రకటనలో కోరారు.

## తప్పు దిద్దుకున్న టిటిడి అధికారులు... ఆ అధికారి పోస్టింగ్‌పై వెనుకడుగు

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో ముఖ్యంగా తిరుమలలో విధులు నిర్వహించడానికి ఉద్యోగులు, అధికారులు ఉత్సాహం చూపుతుంటారు. రోజువారీగా విదులకు హాజరయ్యే ముందు శ్రీవారి ఆలయంలోనికి ప్రవేశించే అవకాశంతో బాటు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని ఆ తరువాత విధులు నిర్వహించే వీలుంది. అలాంటిది తిరుమలలో ఏ విభాగంలో అయినా పోస్టులు ఖాళీ అయితే అక్కడ విదులకు పెద్ద ఎత్తున ఉత్సాహం చూపుతుంటారు. టిటిడికి సంబంధించి తిరుపతి పరిపాలన భవనంలో గానీ, స్థానిక ఆలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు తిరుమలకు రావడానికి వారివారి స్థాయిలో సిపార్సులు కూడా చేసుకుంటారు. టిటిడి తిరుపతి జెఇఒ ఉద్యోగుల బదిలీలపై, పోస్టింగ్‌లపై సిఫార్సుచేస్తే అదనపు ఇఒ, ఇఒలు వారి అంగీకారం తెలియజేసి అవసరమైన మేరకు సంబంధిత ఉద్యోగులను బదలీ చేస్తుంటారు. అలాంటిది తిరుమలలో ఇటీవల ఖాళీ అయిన ఇంజనీరింగ్ విభాగం లోని డిప్యూటీ ఇఇ -ఉత్తర సెక్షన్ టి.వీరప్రసాద్ పదవీ విరమణ స్థానంలో తిరుపతిలోని ఎఇఇ పిఎంవి సుబ్రమణ్యంకు పోస్టింగ్ కల్పించారు. అయితే ఆయన ఇదివరకే సిఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, గతంలో అరెస్ట్ అయిన సందర్భంలో ఉద్యోగులకు స్వీట్లు పంచిపెట్టడం జరిగింది. ఈ విషయం తెలిసినా టిటిడి ఉద్యోగుల నుండి వ్యతిరేకత వచ్చినా ఇఒ, సిఇలు ఆ వివాదాస్పద అధికారికి తిరుమలలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ విషయంపై దూమరం రేగడంతో మంగళవారం ఆ అధికారిని అక్కడ నుండి మళ్ళీ రిలీవ్ చేసి బదలీ చేశారు. ఆ స్థానంలో వేణుగోపాల్‌ను నియమించారు. అయితే ఆ అధికారి నోటిదురుసుతోనే ఈ రాద్దాంతం జరిగిందని ఉద్యోగుల్లో చర్చ. అయితే టిటిడి ఇఒ, అదనపు ఇఒ, జెఇఒలతో బాటు సిఇ వివాదాస్పద అధికారికి ఎలా తిరుమలో పోస్టింగ్ ఇచ్చారనేది ఇప్పుడు సంచలనంగా మారింది. దీనిపై సిఎం చంద్రబాబునాయుడు కూడా ఆరా తీసినట్లు సమాచారం. మరీ టిటిడిలో జరుగుతున్న వివాదాస్పద విధానాలపై రానున్న రోజుల్లో ఎలాంటి చర్యలు ఉంటాయనేది ఉద్యోగ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఎట్టకేలకు గతనెల 30న జరిగిన టిటిడిలో ఈ వివాదస్పదమైన పోస్టింగును సిఇ సత్యనారాయణ సరిదిద్దడంతో వివాదం సద్దుమణిగింది.

## పిడుగు పడి వృద్ధుడు మృతి



**సంతకవిటి (శ్రీకాకుళం జిల్లా), జులై 21 ప్రభాత వార్త:** శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం మల్లయ్యపేట గ్రామంలో పిడుగు పడి మూల కృష్ణమూర్తి (60) మృతి చెందారు. పొలంలో ఎదలో కలుపు తీస్తుండగా భారీ వర్షం పడింది. వర్షంతో పాటు ఉరుములు మెరుపులతో ఒక పిడుగు పడి కృష్ణమూర్తి అక్కడికక్కడే చనిపోయాడు. ఈయనకి ఇద్దరు మగ పిల్లలు కలరు. ఒకరు సబ్ ఇన్‌స్పెక్టర్, ఇంకొకరు ఎలక్ట్రికల్ ఏఈ. కృష్ణమూర్తి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అగ్నిప్రమాదంపై విచారణ జరపాలి



**తిరుపతి, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాద ఘటనపై టిఎన్ఎస్ ఎఫ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి సాంకేతిక, పరిపాలనా విచారణ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఆ సంఘం నేతలు డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు వెంకటేష్ నాయుడు, రాఘవేంద్ర, వెంకటరెడ్డి, దాదు, ఫక్రుద్దీన్, ఆదర్శ తదితరులు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. ఫార్మసీ భవనం నిర్మాణ నాణ్యత, నిర్మాణ ప్రక్రియ, టెండర్ల మంజూరు, వ్యయ వివరాలు సంబంధిత రికార్డులపై సమగ్ర పరిశీలన చేపట్టి, పూర్తి నివేదికను బహిర్గతం చేయాలని కోరారు. అక్రమాలు వెలుగులోకి తీసి సంబంధిత బాధ్యులపై చట్టపరమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం



## తిరుమలకు పోటెత్తిన భక్తులు

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు భారీగా చేరారు. కొండపై మంగళవారం ఉదయానికి వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపల శిలాతోరణం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 8 గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. మొక్కులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకుంటుండటంతో తిరుమల కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వరకు 41వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. కాగా తిరుమలకు భక్తుల రాక పెరగడంతో అలిపిరి తనిఖీకేంద్రం వద్ద మంగళవారం ఉదయం భారీగా వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు, టిటిడి విజిలెన్స్ సిబ్బంది చర్యలు చేపట్టి వాహనాలను క్రమబద్ధంగా కొండపైకి అనుమతించారు. భక్తులు సహకరించాలని అలిపిరి ఎవిఎస్ఒ రమేశ్ కృష్ణ విజ్ఞప్తి చేశారు.

## అలిపిరి కాలిబాటలో అడవి పందికి పూజలు



**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వరాహమూర్తిగా భావించి నుదుటిపై బొట్టు పెట్టి నమస్కరించిన యువతి ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్‌కావడంతో టిటిడి అటవీశాఖ స్పందించింది. కాలినడక మార్గాల్లో అడవి జంతువుల వద్దకు వెళ్లడం ప్రాణానికే ప్రమాదమని హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భక్తి విశ్వాసాలు అపారమైనా, ఆ భక్తి కొన్నిసార్లు హద్దులు దాటి ప్రాణాల మీదకు తెస్తుంటుందని పేర్కొన్నారు. తిరుమల నడకదారిలో ఓ యువతి వరాహ అవతారంగా భావించి ఓ అడవి పందికి ఆమె పూజలు చేయడం సంచలనంగా మారింది. కాలినడకమార్గాల్లో అడవి జంతువులను చూస్తే భయపడి భక్తులు దూరంగా వెళ్తారు. యువతి మాత్రం ధైర్యంగా ఆ అడవి పంది వద్దకు వెళ్లి, దాని నుదుటిపై కుంకుమ బొట్టు పెట్టి, నమస్కరించి పూజలు చేసింది. ఆ సమయంలో ఆ అడవి పంది కూడా ఎలాంటి హాని తలపెట్టకుండా నిశ్చలంగా ఉండిపోవడం ఆశ్చర్యం కలిగించింది. అక్కడున్న కొందరు ఈ దృశ్యాన్ని తమ ఫోన్లలో చిత్రీకరించి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్‌గా మారింది. అడవి పందులు అత్యంత క్రూరమైనవని, వాటి కోరలతో దాడి చేస్తే ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని గుర్తుచేశారు. ఇదిలా ఉండగా తిరుమలలోనూ అతిధిగృహాలు, విశ్రాంతి గృహాల ప్రాంతాల్లో, ఆలయం పరిసరాల్లోనూ అడవిపందులు సంచారం ఉండటం విశేషం.



## 24 నుండి 26 దాకా గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులకు ఈనెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జ్యేష్ఠాభిషేకం (అభిధేయక అభిషేకం) నిర్వహించనున్నారు. ఈ వార్షిక ఉత్సవంలో స్వామివారి స్వర్ణకవచాలను శాస్త్రోక్తంగా తొలగించి, పవిత్రంగా శుద్ధి చేసి తిరిగి అలంకరిస్తారు. 24వ తేదీ కవచాధివాసం, 25న కవచ ప్రతిష్ఠ, చివరగా 26న కవచ సమర్పణ జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం మహాశాంతి హోమం, పుణ్యాహవచనం, ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం శతకలశ స్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడతాయి. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో జ్యేష్ఠా నక్షత్రం సందర్భంగా నిర్వహించే ఈ జ్యేష్ఠాభిషేకం ద్వారా గోవిందరాజస్వామి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చి అనుగ్రహిస్తారని ఆలయ ఆగమ పండితులు పేర్కొంటున్నారు.

## వైభవంగా ద్రౌపదీదేవి కల్యాణం

**శ్రీకాళహస్తి, జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ద్రౌపదమ్మ కల్యాణం నిర్వహించారు. ఆలయ ఆవరణను ఓ కల్యాణ వేదికగా ముస్తాబు చేశారు. మామిడి తోరణాలు, అరటి మొక్కలతో చక్కగా తీర్చిదిద్దారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా మన సంప్రదాయాన్ని అద్దంపట్టే విధంగా ముస్తాబు చేశారు. వేదపండితులు వేద మంత్రాల్ని ఘోషిస్తుండగా సంప్రదాయ బద్దంగా కళ్యాణ తంతుమ ప్రారంభించారు. ఆలయ పూజారి దయానందం సూచనలతో పూజారులు పురుషోత్తం కార్యక్రమాల్ని నిర్వహించారు. ద్రౌపదీ దేవిని వధువుగా ముస్తాబు చేశారు. అర్జునుని వరుడుగా ముస్తాబు చేసి కళ్యాణ మండపం వద్దకు వేదమంత్రాలతో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో చేర్చారు. ఇక్కడ హోమా లు, కల్యాణ మంత్రాలు, సంప్రదాయ బద్దంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఒ బికె వెంకటేశులు, డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఉత్సవాల ఇన్‌చార్జి ఎఇఒ హేమామాలిని, లక్ష్మయ్య, పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వ హించారు. కల్యాణోత్సం కమనీయంగా నిర్వహించారు. వేదపండితుడు అర్ధగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఉభయ దారులు హాజరు కాగా కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. తరువాత గ్రామోత్సవం జరిపారు.



## సప్పరంలో అర్జునుని దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి, జులై 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం అర్జునుడు సప్పరం వాహనంపై దివ్య దర్శనం ఇచ్చారు. అర్జున సమేత ద్రౌపదీదేవి, కృష్ణుడు ఉత్సవర్లను లంకార మండపంలో అలంకార గురుకుల్ చక్కగా ముస్తాబు చేశారు. పట్టణంలోని జయరామా రావు వీధి, తేరువీధి, బజారువీధి, నగరి వీధి, నెహ్రూవీధుల గుండా ఊరేగింపు సాగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఒ బికె వెంకటేశులు ఉత్సవాన్ని పర్య వేక్షించారు. ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గాప్రసాద్, సిబ్బంది వెంటరాగా ఊరేగింపు సాగింది.



## గుర్తుతెలియని భక్తుడు తిరుమలలో మృతి

**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో రెండవ వైకుంఠం కాంప్లెక్స్ కంపార్ట్మెంట్ 6 హాల్‌లో ఓ గుర్తుతెలియని భక్తుడు ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఉన్నట్లుండి అనారోగ్య కారణంగా స్పృహ తప్పి పడి ఉండగా అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది గమనించి అతనిని అంబులెన్స్‌లో తిరుమల అశ్విని ఆసుపత్రికి తరలించారు. విధుల్లో ఉన్న డాక్టర్లు పరీక్షి ంచి ఆ భక్తుడు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు కూడా లభించలేదు. గుండు చేయించుకొని ఉండి, ఎడమ చెవికి పోగు కుట్టబడి ఉంది, మెడలో తెల్ల పూసల దండ ధరించి ఉన్నాడు, కుడి చేయికి స్టీల్ కడియం, బ్రౌన్ కలర్ టీ చొక్కా, బ్లూ రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. ఆ వ్యక్తిని ఎవరైనా గుర్తించిన తిరుమల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు గానీ, 0877 -2289027, 94407 96771 నంబర్లకు తెలపాలని పోలీసులు కోరారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్‌తో సుగంధ ద్రవ్యాల బోర్డు సిఇఒ భేటీ



**తిరుపతి, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ అవార్డు అందుకున్న ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు (ఎపిఎంఎపి) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఒ) రాష్ట్ర అటవీశాఖ సీనియర్ అధికారి ఆవుల చంద్రశేఖర్ మంగళవారం తిరుపతికి విచ్చేశారు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్‌ను కలసి వివరాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో మొక్క, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. ఇటీవల లండన్ నగరంలోని బ్రిటన్ పార్లమెంట్ హౌస్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ నుంచి అంతర్జాతీయ అవార్డు అందుకున్న సిఇఒ ఆవుల చంద్రశేఖర్ కృషిని కలెక్టర్ ప్రశంసించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమిష్టి కృషితోనే అంతర్జాతీయ అవార్డు దక్కిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో తనకు ఎంతగానో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి సిఇఒ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ రికార్డు సాధించేలా ప్రోత్సహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి సత్యకుమార్‌కు, వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆవుల చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగారునగలు భక్తుడికి అప్పగింత



**తిరుమల, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు ఉన్నఫళంగా మరచివెళ్ళిన బంగారు నగలున్న విలువైన సంచిని అలిపిరి విజిలెన్స్ అధికారి సురక్షితంగా భక్తులకు అందజేశారు. సాధారణంగా అలిపిరి తనిఖీ కేంద్రంలో వాహనాలను దిగిన తరువాత భక్తులు వారివారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీకోసం స్కానర్‌లో వదలుతారు. స్కానింగ్ అయిన తరువాత భక్తులు తిరిగి సంచులను తీసుకోవాల్సి ఉంది. హైదరాబాద్‌కు చెందిన మహేష్ కుటుంబంతో తిరుమలకు వచ్చారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో నగలున్న సంచిని మరచిపోయాడు. విధుల్లో ఉన్న సిబ్బంది అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్‌కృష్ణకు తెలిపారు. ఆయన వెంటనే సిసికెమెరా ఫుటేజీ గమనించి ప్రచారసాధనాల ద్వారా ప్రకటన చేయించడంతో అప్పటికే సంచిని మరిచిపోయిన విషయాన్ని తెలియజేసి భక్తుడిని వెంటనే కార్యాలయానికి పిలిపించుకున్నారు. పూర్తి వివరాలను ధృవీకరించిన అనంతరం వందగ్రాములు బంగారునగలునన్న సంచిని అప్పగించారు. టిటిడి యాజమాన్యానికి, విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది నిజాయితీ, అప్రమత్తత, సేవాభావాన్ని భక్తుడు మహేష్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## కాణిపాకం ఆలయంలో సిబ్బంది చేతివాటం

**● ప్రత్యేక అభిషేకం టిక్కెట్ రొటేషన్ చేస్తూ పట్టుబడ్డ ఉద్యోగి**

**కాణిపాకం, జులై 21 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి ఆలయంలో పనిచేసే ఉద్యోగి తన చేతి వాటాన్ని ప్రదర్శించారు. మంగళవారం భక్తురాలి నుండి ప్రత్యేక అభిషేకంకు డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ఆలయంలోని అనుమతించడంతో తనికీల్లో ఉద్యోగి అవినీతి భాగోతం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... దేవస్థానంలో కార్తీక్ అనే వ్యక్తి ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈనేపథ్యంలో మంగళవారం ప్రత్యేక అభిషేకం టిక్కెట్ కౌంటర్‌లో విధులు కేటాయించారు. ఉదయం 9గంటలకు ప్రత్యేక అభిషేకంకు టిక్కెట్ కావాలని కౌంటర్‌లో విధులు నిర్వహిస్తున్న కార్తీక్‌ను ఓ భక్తురాలు కోరింది. అయితే డబ్బులు తీసుకుని టిక్కెట్ తన వద్దనే వుంచుకుని భక్తురాలిని ప్రత్యేక అభిషేకంకు లోనికి పంపించారు. ఈవిషయం అధికారుల తనిఖీల్లో వెలుగు చూసింది. ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలకు పూనుకున్నారు.

**అవినీతికి పాల్పడిని ఉద్యోగిపై చర్యలు తీసుకుంటాం:** కాణిపాకం దేవస్థానంలో భక్తురాలి నుండి డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ప్రత్యేక అభిషేకంకు ఆలయంలోనికి అనుమతించిన ఆలయ ఉద్యోగి కార్తీక్‌పై చర్యలు తీసుకుంటామని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే పంచామృతాభిషేకంకు ఆలయ ఉద్యోగి కార్తీక్ భక్తురాలి నుండి డబ్బులు తీసుకుని టిక్కెట్ ఇవ్వకుండా ఆలయంలోని పంపినట్లు తనిఖీల్లో బయట పడినట్లు తెలిపారు. ఈమేరకు కార్తీక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.



# నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

సింహాచలం, జూన్ 21, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులను సీఎం చంద్రబాబు కలవనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మితమైన అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం ఆగస్టు 1వ తేదీన ప్రారంభంకానుంది. దీన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులు మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఆహ్వానించనున్నారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కూడా సీఎం చంద్రబాబు (తరువాయి 8వ పేజీలో)

- భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం
- హోంమంత్రితో పాటు పలువురు కేంద్రమంత్రులను కలవనున్న ముఖ్యమంత్రి



## స్వయం సమృద్ధి దిశగా
# దేశ రక్షణ రంగం

**గీతంలో రక్షణ రంగ నిపుణుడు డాక్టర్ ప్రహ్లాద రామారావు వెల్లడి**



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

భారత రక్షణ రంగం తన అవసరాలకు ఇతర దేశాల పై ఆధారపడే స్థితి నుంచి స్వయం సమృద్ధి సాధించి, ఆధునిక రక్షణ సాంకేతికలను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి విజయవంతంగా రూపాంతరం చెందిందని ప్రముఖ రక్షణ రంగ నిపుణుడు మరియు హైలెనర్ టెక్నాలజీస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్, డిఆర్‌డిఓ విశిష్ట విశ్రాంత శాస్త్రవేత్త మరియు డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (డిఐఎటి) పూణె మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రహ్లాద రామారావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి మరియు కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎమఎస్ఐ) సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్ వి.భుజంగరావు ఎండోమెంట్ లెక్చర్ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. వికసిత భారత్ మరియు దేశ రక్షణ రంగం అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ ప్రస్తుతం భారత్ నుంచి పినాక్ రాకెట్ వ్యవస్థలతో పాటు బ్రహ్మోస్, ఆకాశ్ వంటి శక్తివంతమైన క్షిపణీ వ్యవస్థలు భారీగా ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆపరేషన్ సింధూర్‌లో (తరువాయి 8వ పేజీలో)

## సింహగిరి ప్రదక్షిణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి
- 32 కి.మీ. మేర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్





సింహాచలం, జూలై 21, ప్రభాతవార్త :

ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక సింహగిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సింహగిరి ప్రదక్షిణ జరిగే 32 కిలోమీటర్ల మార్గాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, దేవస్థానం ఈవో వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లుంబినీ పార్కు నుంచి ఎంవీపీ సర్కిల్, ఇసుకతోట జంక్షన్, డబుల్ రోడ్ జంక్షన్, సీతమ్మధార, మురళీనగర్, మారియెట్ హోటల్ మీదుగా జాతీయ రహదారి, ఎన్ఎస్‌టీఎల్, కుమారి కళ్యాణ మండపం నుంచి తొలి పావంచ వరకు గిరి ప్రదక్షిణ మార్గాన్ని బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించారు. రహదారుల మరమ్మతులు, అభివృద్ధి పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటు, భూగర్భ కేబులింగ్ పనులు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల కోసం వేచి ఉండే ప్రదేశాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. భూగర్భ కేబులింగ్ పనులను వేగంగా పూర్తి చేసి రహదారులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రదక్షిణ మార్గంలో 30 అసిస్టెన్స్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆరు నుంచి ఏడు ప్రాంతీయ కంట్రోల్ రూమ్‌లతో పాటు హనుమంతువాకలో ప్రధాన కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. అసిస్టెన్స్ సెంటర్లలో పోలీసు, దేవస్థానం, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన సీనియర్ అధికారులను అందుబాటులో ఉంచాలని సూచించారు.

భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని పోలీసు, రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి, శ్రీకాకుళం, అనకాపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలకు అవసరమైన చోట ముందస్తు ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలన్నారు. హనుమంతువాక నుంచి మద్దిలపాలెం వరకు రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ మార్పులపై ప్రజలకు ముందుగానే విస్తృతంగా సమాచారం (తరువాయి 8వ పేజీలో)

## ఏపీలో కరోనా
# విజృంభణ

**19కి చేరిన కేసులు..**

**కడప జిల్లాలోనే అత్యధికం!**



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్లో ఒమిక్రాన్ ఆర్.ఎఫ్.5 వేరియంట్ విస్తరణ ఆందోళన కలిగిస్తోంది. కొత్త వేరియంట్ రాకతో రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకూ పుంజుకుంటున్నాయి. తాజా గణాంకాల ప్రకారం ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య 19కి చేరగా, అందులో అత్యధికంగా ఒక్క కడప జిల్లాలోనే 8 కేసులు వెలుగుచూశాయి. మిగిలిన కేసుల్లో గుంటూరు, కాకినాడ జిల్లాల్లో రెండేసి చొప్పున నమోదు కాగా, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, నెల్లూరు, బాపట్ల జిల్లాల్లో ఒక్కో కేసు చొప్పున నిర్ధారణ అయ్యాయి.

తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారిపై ఈ ప్రభావం ఎక్కువగా పడుతుండటంతో ఇప్పటి వరకు ఈ వేరియంట్ బారిన పడి నలుగురు మరణించారు. మరో ముగ్గురు బాధితులు పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. వేరియంట్ వేగంగా వ్యాపిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వ వైద్యారోగ్యశాఖ అప్రమత్తమైంది. సర్వైలెన్స్ విభాగం ద్వారా ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, ప్రజలు భయాందోళన చెందకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, మాస్కులు ధరించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచిస్తోంది.

# గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్), మేనేజ్‌మెంట్ (ఎంబిఎ, బిబిఎ, బికామ్), సైన్స్ (ఎమ్మెస్సీ, బిఎస్సీ, ఎమ్‌సిఎ, బిసిఎ), లా కోర్సులు, హ్యుమానిటీస్, నర్సింగ్, ఫిజియోథెరిపి మరియు పారామెడికల్ కోర్సులలో 2026–27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతున్నాయని అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు.

**ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులకు :**

ఇంజనీరింగ్ కోర్సులతో పాటు బిఫార్మశీ, ఎమ్.ఫార్మశీ, బిఆర్క్ మరియు ఎమఆర్క్ కోర్సులలో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు (తరువాయి 8వ పేజీలో)

## జనసేన పార్టీ సంస్థాగత బలోపేతానికి
# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలి
- జనసేన పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం
- పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలు ఖండించాలి
- జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

సీతంపేటలోని జనసేన పార్టీ విశాఖ నగర కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని జనసేన పార్టీ నాయకులు, ముఖ్య నేతలు, పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జనసేన పార్టీ రాష్ట్రంలో కీలక పాత్ర పోషిస్తోందని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జనసైనికులు, నాయకులు ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం అంకితభావంతో, కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు జనసేన పార్టీలో సముచిత స్థానం, గుర్తింపు ఉంటుందని వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, జనసేన పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు రెహమాన్ గారు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు కోన తాతారావు, శ్రీమతి ఉషాకిరణ్, శ్రీమతి ప్రశాంతి, శివ ప్రసాద్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి, జనసేన పార్టీ ముఖ్య నేతలు, మాజీ కార్పొరేటర్‌లు, వివిధ విభాగాల ప్రతినిధులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్‌నగర్ భూ కేటాయింపుపై
# ప్రభుత్వ సానుకూలత

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, జులై 21, ప్రభాతవార్త :

ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ నిర్మాణం కోసం భూమి కేటాయించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. తిమ్మాపురంలోని కల్చరల్ సెంటర్ కార్యవర్గంతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014–19 లో తిమ్మాపురంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి, శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే జీఓ లో లీజు గడువు పేర్కొనని కారణంగా సాంకేతిక సమస్య తలెత్తిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వాన్ని కార్యవర్గం ఎన్నిసార్లు కోరినా పట్టించుకోలేదని చెప్పారు. ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని, గడువు పేర్కొంటూ (తరువాయి 8వ పేజీలో)



# అడ్డు రోడ్డు ఆర్డీవోగా కె.వి రామలక్ష్మి

(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పడిన రెవిన్యూ డివిజన్ అడ్డు రోడ్డు అధికారిగా కె.వి.రామలక్ష్మిలను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు ఇన్చార్జిగా నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు.

## రెండో రోజు కొనసాగిన
# దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

(నక్కపల్లి/ అడ్డురోడ్డు – ప్రభాతవార్త)

జీవో నెంబర్ 396 కు వ్యతిరేకంగా చేస్తున్న దస్తావేజు లేఖరుల పెన్డౌన్ సమ్మె రెండో రోజు మంగళవారం కొనసాగింది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద తమ వృత్తి భద్రతను కాపాడాలి అంటూ నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలని , పి పి పి విధానాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరగడం వలన తమ వృత్తిని కోల్పోయి వీధిని పడే అవకాశం ఉందని , తక్షణం రద్దు చేసి లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కొంగరచిన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎన్ వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, బొంతు రాజు, రమేషు ,గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, త్రినాధ్, ముద్ద బాబ్జి, నవీన్ ,హేమంత్, లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఆ పిల్లలు ఎటు వెళ్లారో..!

**కుటుంబ కలహాలతో తల్లిదండ్రులు చెరో దారి**

**ముగ్గురు పిల్లలు కనిపించకపోవడంతో బంధువుల ఆందోళన**



గాజువాక, జూలై 21, ప్రభాతవార్త :

తల్లిదండ్రుల కలహాలు పిల్లలకు శాపంగా మారాయి. అనురాగం పంచి అనుబంధం పంచాల్సిన అమ్మా నాన్నా తలో దారి వెళ్లడంతో ఆ చిన్నారుల కలలు ఛిద్రమైపోయాయి. అండ లేక బెంగపడ్డ ఆ చిరు హృదయాలు చితికి ఆ అయోమయంలో అయినవారికి దూరంగా వెళ్లిపోయారు. వారు కనిపించకుండా పోవడంతో బంధువులు ఆందోళన పడుతున్నారు. గుండెను పిండే ఈ బాధాకర సంఘటన గాజువాకలో జరిగింది. ఇంట్లో నెలకొన్న విభేదాల కారణంగా తండ్రి పిల్లలను వదిలి వెళ్లిపోగా, తల్లి ప్రస్తుతం మహారాష్ట్రలోని సోలాపూర్లో ఉంటున్నట్లు గాజువాక పోలీసులు తెలిపారు. వారి ముగ్గురు పిల్లలు హర్షిత్ (16), రోహన్ (14), సాహిద్ (12) పినతండ్రి సోమనాథ్ సంరక్షణలో ఉన్నారు. తల్లిదండ్రులను వెదుకుతూ వెళ్లారో, మనసు వికలమై పరారయ్యారో గానీ సోమవారం నుంచి (తరువాయి 8వ పేజీలో)

## డివిజన్ విభజనతో
# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**రైల్వే బోర్డు తక్షణం జోక్యం చేసుకోవాలి: డీఆర్‌యూసీసీ సభ్యులు చలసాని గాంధీ**



విశాఖపట్నం, జూలై 21, ప్రభాత వార్త:

సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుతో విశాఖ పట్నం రైల్వే డివిజన్‌లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న బదిలీలు, పదోన్నతులు, సీనియారిటీ అంశాల్లో నెలకొన్న అయోమయాన్ని వెంటనే తొలగించాలని డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యులు చలసాని గాంధీ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం జూన్ 1 నుంచి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అమల్లోకి రావడంతో పూర్వపు వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం, రాయగడ డివిజన్లుగా విభజించారని తెలిపారు. దీంతో సుమారు 18 వేల మంది ఉద్యోగులు రెండు డివిజన్లకు విడిపోయారని, అయితే బదిలీలు, పదోన్నతులు, సీనియారిటీ వంటి సేవా అంశాలపై స్పష్టత లేక ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.

రాయగడ డివిజన్‌లో పని చేస్తున్న ఉద్యోగుల కుటుంబాలు ఇప్పటికీ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలపైనే ఆధార పడి ఉన్నాయని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రైల్వే బోర్డు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల నుంచి ఆప్షన్ ఫారాలు స్వీకరించి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతో పాటు, సౌత్ కోస్ట్ రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులతో గుర్తింపు పొందిన కార్మిక సంఘాల ప్రతినిధుల సమక్షంలో అత్యవసర సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల బదిలీలు, (తరువాయి 8వ పేజీలో)

# మెదడు ఆరోగ్యకరమైన జీవితానికి పునాది



**నేడు ప్రపంచ మెదడు దినోత్సవం**



విశాఖపట్నం, జూలై 21, ప్రభాత వార్త:

మెదడు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు ప్రతి సంవత్సరం జూలై 22న ప్రపంచ మెదడు దినోత్సవాన్ని నిర్వహి స్తారు. ఈ ఏడాది "అందరికీ మెదడు ఆరోగ్యం" అనే అంశంతో నాణ్య మైన నాడీ వైద్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటు లో ఉండాలనే సందేశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రచారం చేస్తోంది. మెదడు మన శరీరానికి ప్రధాన నియంత్రణ కేంద్రం. ఆలోచనలు, జ్ఞాపకశక్తి, మాట, కదలికలు, భావో ద్వేగాలను నియంత్రించే మెదడు ను ఆరోగ్యంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేజీహెచ్ నరాల వైద్య విభాగాధిపతి డాక్టర్ సీపాన గోపి తెలిపారు. పక్షవాతం (స్ట్రోక్), మూర్ఛ, డిమెన్షియా, పార్కిన్సన్స్, మైగ్రేన్ వంటి నాడీ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలో గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని ఆయన చెప్పారు. మెదడు ఆరోగ్యానికి సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగిన నిద్ర, మానసిక ఒత్తిడి నియంత్రణతో పాటు రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానా నికి దూరంగా ఉండాలని పేర్కొన్నారు. స్ట్రోక్ లక్షణా లైన ముఖం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం, చూపు తగ్గడం వంటి లక్షణాలు కని పిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. మూర్ఛ వచ్చిన ప్పుడు నోటిలో వస్తువులు పెట్టకుండా రోగిని (తరువాయి 8వ పేజీలో)

# నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

(7వ పేజీ తరువాయి)

కలవనున్నారు. అదే విధంగా కేంద్రమంత్రులు పియూష్ గోయల్, మనోహర్ లాల్ ఖట్టర్, సీఆర్ పాటిల్‌ను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం 7.30 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 10 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులను కలిసిన అనంతరం రేపు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి బస చేస్తారు. ఢిల్లీలో కార్యక్రమాలను ముగించుకుని గురువారం ఉదయం 10.20 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

# ఆ పిల్లలు ఎటు వెళ్లారో..!

(7వ పేజీ తరువాయి)

వారు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. పిల్లలు కనిపించకపోవడంతో పినతండ్రి సోమనాథ్ గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబంలో పెద్దల మధ్య తలెత్తిన విభేదాలు, చిన్నారుల మనోభావాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి అనడానికి ఈ సంఘటనే నిదర్శనం. తల్లిదండ్రుల మధ్య తలెత్తే కలహాల వల్ల పిల్లలే ఎక్కువగా నష్టపోతున్నారనే ఆవేదన వ్యక్తమవుతోంది. కుటుంబ సమస్యలకు పిల్లలను బలి చేయకుండా, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్దలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పలువురు సూచిస్తున్నారు. పిల్లల ఆచూకీ తెలిసిన వారు గాజువాక పోలీసులకు సమాచారం ఇవ్వవలసిందిగా గాజువాక సీఐ కోరారు.

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై ప్రభుత్వ సానుకూలత

(7వ పేజీ తరువాయి)

త్వరలోనే జీఓ జారీ చేయడానికి హామీ ఇచ్చారన్నారు. భూమి కేటాయింపు కోసం కృషి చేస్తున్న గంటాకు కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది. అధ్యక్షుడు ఆర్.వి. చంద్రమౌళి ప్రసాద్, కోశాధికారి కె.బాలాజీ శివప్రసాద్, సంయుక్త కార్యదర్శి ఎన్.ఆర్.కె. రెడ్డి, జాస్తి శ్రీకాంత్, అశోక్ కుమార్, హరివర్మ, ఎ.ఎల్.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెదడు ఆరోగ్యకరమైన జీవితానికి పునాది

(7వ పేజీ తరువాయి)

ఒకవైపుకు తిప్పి వైద్యుల ను సంప్రదించాలని తెలిపారు. జ్ఞాపకశక్తి తగ్గడం, చేతులు వణకడం, నడక మంద గించడం వంటి లక్షణాలను వయసు ప్రభావంగా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో సీటుబెల్ట్ వినియోగించడం వంటి జాగ్రత్తలు కూడా మెదడు గాయాలను నివారించడంలో కీలకమని పేర్కొన్నారు.

ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా "మెదడు ఆరోగ్యం ప్రతి ఒక్కరి బాధ్యత" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా నాడీ సంబంధిత వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ సీపాన గోపి పిలుపునిచ్చారు.

## డివిజన్ విభజనతో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

(7వ పేజీ తరువాయి)

పదోన్నతులు, సీనియారిటీపై స్పష్టత వచ్చేలా జాయింట్ ప్రొసీజర్ ఆర్డర్ లేదా పరస్పర అవగాహన ఒప్పందం అమలు చేయాలని, రెండు డివిజన్లలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే 18 వేల మంది ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని చలసాని గాంధీ హెచ్చరించారు.

## ద్వారకా ఏసీపీగా పోస్టింగ్ పొందిన మల్లేశ్వరరావు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:

బాధ్యతాయుతమైన సేవలందించిన ఆరిలోవ పోలీస్ ఇన్స్పెక్టర్ (సీఐ) మల్లేశ్వరరావుకు ఏసీపీగా పదోన్నతి లభించిన విషయం విదితమే . ద్వారకా ఏ సి పి గా తాత్కాలిక ఉత్తర్వులు డి జి పి విశాఖపట్నం నగర సిపి కు ఆదేశాలు జారీ చేశారు. రెండు మూడు రోజుల్లో ఆయన విధులు చేరనున్నారనీ సంబంధిత శాఖ సిబ్బంది తెలుపుతున్నారు. ఆయనకు పదోన్నతి లభించడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.సి ఐ గా పనిచేసిన ద్వారకా సబ్ డివిజన్ లో ఏ సి పి గా రావడం కొసమెరుపు

## జూలై 27న జీవీఎంసీ సౌత్ జోన్‌లో బహిరంగ వేలం

### షాపులు, మార్కెట్లు, కళ్యాణ మండపాల లీజుకు వేలం నిర్వహణ



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

జీవీఎంసీ సౌత్ జోన్ పరిధిలోని పలు వాణిజ్య సముదాయాల్లోని షాపులు, మార్కెట్లు, కళ్యాణ మండపాలను లీజుకు ఇవ్వడానికి ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు సూర్యబాగ్‌లోని సౌత్ జోన్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు సౌత్ జోనల్ కమిషనర్ ఎం. మల్లయ్య నాయుడు తెలిపారు. ఈ వేలంలో స్ప్రింగ్ రోడ్ డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయం (గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్), జగదాంబ వాణిజ్య సముదాయం, పాత బస్ స్టాండ్ ఫేజ్-1, ఫేజ్-2, పద్మనగర్, సూర్యబాగ్, టీఎస్ఆర్, డైమండ్ పార్క్, ఆశీల్‌మెట్ట వాణిజ్య సముదాయాల్లోని షాపులు లీజుకు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా ఏవీఎన్ కాలేజీ సమీపంలోని రోడ్‌సైడ్ ఫిష్ మార్కెట్, నెహ్రూ బజార్ మార్కెట్, శ్రీనగర్ మార్కెట్‌లతో పాటు సైలాడ పైడితల్లి నాయుడు మరియు శ్రీ పొట్టి శ్రీరాములు కళ్యాణ మండపాలు కూడా బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు బహిరంగ వేలంలో పాల్గొనాలని, మరిన్ని వివరాలకు సౌత్ జోన్ కార్యాలయంలో పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.

## కనకమహాలక్ష్మి ఆలయంలో వైభవంగా స్వర్ణపుష్పార్చన, ఖడ్గమాల సేవలు

### ఉభయదాతల పాల్గొనికతో ప్రత్యేక పూజలు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించే స్వర్ణపుష్పార్చన, ఖడ్గమాల సేవలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక సేవల్లో ఉభయదాతలు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

దేవస్థానం ప్రధాన అర్చకులు కే. శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి మంగళవారం ఈ ప్రత్యేక సేవలు నిర్వహించబడతాయని, సేవల్లో పాల్గొనదలచిన భక్తులు మనమిత్ర ద్వారా ఆన్‌లైన్‌లో లేదా వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా సేవా టికెట్లు పొందవచ్చని దేవస్థానం అధికారులు తెలిపారు.

# సింహగిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

(7వ పేజీ తరువాయి)

అందించాలన్నారు. ప్రదక్షిణ మార్గంలో ఉన్న హెల్త్ సిటీ, పాఠశాలలు, కళాశాలలు, ఐటీ సంస్థలతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రదక్షిణ మార్గానికి ఆనుకుని ఉన్న విద్యాసంస్థలు, సంస్థలకు అవసరమైన సూచనలు, అడ్వైజరీలు జారీ చేయాలని ఆదేశించారు.

ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా గిరి ప్రదక్షిణ పూర్తి చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. నగర ప్రజలు, భక్తులు



అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు. వివిధ విభాగాల అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధి దిశగా దేశ రక్షణ రంగం

(7వ పేజీ తరువాయి)

ఉపయోగించిన ఆకాశ్ క్షిపణి తయారీ సమయంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పనిచేసిన నాటి అనుభవాలను పంచుకుంటూ ఈ క్షిపణి నమనా రూపకల్పన వెనుక 12 జాతీయ పరిశోధనాశాలలకు చెందిన 1000 మందికి పైగా శాస్త్రవేత్తలు 15 ఏళ్ల పాటు సాగించిన కృషి దాగి ఉందన్నారు. ఆకాశ్ క్షిపిణి వ్యవస్థ, ప్రపంచంలోనే అత్యంత ఆమోదయోగ్యమైన, సమర్థవంతమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన ఉపరితలం నుండి గగనతలంలోకి ప్రయోగించే క్షిపణి వ్యవస్థగా గుర్తింపు పొందిందని, అంతర్జాతీయ స్థాయిలో ప్రధాన ఎగుమతి ఆర్డర్లను సాధించిందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజులలో సూపర్ స్మార్ట్ సొసైటిల లో సరికొత్త ఆవిష్కరణలకు యువత కేంద్ర బిందువు కానున్నదని ఆయన తెలిపారు.

డిఆర్‌డిఓ కేవలం పరిశోధనలకే పరిమితం కాకుండా పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు మరియు శాస్త్రవేత్తలను అనుసంధానించే ఒక జాతీయ ఆవిష్కరణ వేదికగా మారిందని డాక్టర్ రావు కొనియాడారు. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రవేటు పరిశ్రమలు, ఎంఎసఎంఈలు మరియు వేలాది సరఫరా యనిట్లతో కూడిన బలమైన రక్షణ పారిశ్రామిక వ్యవస్థ దేశంలో ఏర్పడిందన్నారు. యువతలోని ఆవిష్కరణ శక్తి మరియు పరిశ్రమల పోటీతత్వమే స్వయంసమృద్ధి కలిగిన సురక్షితమైన భారత్‌ను నిర్మిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2047 నాటికి "వికసిత్ భారత" సాధించడమే నవ భారత్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఛైర్మన్, ఎనఎస్‌టిఎల్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ వి.భుజంగరావు మాట్లాడుతూ పారిశ్రామిక మరియు రక్షణ రంగాలలో కండిషన్ మానిటరింగ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సిఎమఎసఐ అధ్యక్షుడు పి.వి.ఎస్.గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇండస్ట్రీలో కండిషన్ మానిటరింగ్ కీలకంగా మారిందని, కృత్రిమ మేధ, డేటా ఎనలిటిక్స్ సహకారంతో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గీతం ప్రో- వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ భరణిచంద్రకుమార్, మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్‌లు ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ, ఎనఎస్‌టిఎల్ అధికారులు, గీతం విభాగాధితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతం ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు

(7వ పేజీ తరువాయి)

ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సులతో పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 4 సంవత్సరాల బిఎస్సీ (ఆనర్స్) కోర్సులు అడ్మిషన్ల డైరక్టర్ తెలిపారు. అలాగే 3 సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిజి స్థాయిలో అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఉపాది అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ ప్రాంగణంలో బిఎస్సీ మెడికల్ ల్యాబోరేటరీ టెక్నాలజీ, బిఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

**కామర్స్ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులు:** మేనేజ్‌మెంట్ విద్య పట్ల ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ మరియు అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్టు (గ్యాట్-2026) ను దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో జులై 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. దీనికి సంబంధించి గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచిన వారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చున న్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జూలై 24వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# సింహాచలం గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

### భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో కీలక మార్పులు

### ప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించిన ఈవో జల్లేపల్లి వెంకట్రావు



సింహాచలం, జూలై 21, ప్రభాతవార్త :

ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి గిరి ప్రదక్షిణకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్ల వ్యవస్థలో కీలక మార్పులు చేపడుతున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు తెలిపారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి క్యూలైన్లను మరింత సౌకర్యవంతంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కొండ చుట్టూ ప్రదక్షిణ పూర్తి చేసి వచ్చే భక్తులు ఎక్కువ దూరం నడవాల్సిన పరిస్థితిని నివారించేందుకు క్యూలైన్ల మధ్య దూరాన్ని తగ్గించి, మరింత సమీపంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో భక్తులు తక్కువ దూరం నడిచి, వేగంగా స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గిరి ప్రదక్షిణ మార్గాన్ని ఈవో జల్లేపల్లి వెంకట్రావు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలినడకన వచ్చే భక్తులకు ఎక్కడా ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రదక్షిణ మార్గంలోని ముఖ్య కూడళ్ల వద్ద దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేసి భక్తులు సులభంగా గమ్యస్థానానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గిరి ప్రదక్షిణకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# రైల్వే భద్రతపై సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సమీక్ష

### లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద అప్రమత్తత పెంచాలని అధికారులకు ఆదేశాలు



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త:

సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ జోన్‌లోని నాలుగు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు), ప్రధాన విభాగాధిపతులతో భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. రైళ్ల సురక్షిత రాకపోకల కోసం ట్రైన్ పాసింగ్ సిబ్బంది అప్రమత్తత, లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని ఆదేశించారు. రైళ్ల సురక్షిత నిర్వహణలో ట్రైన్ పాసింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్న జనరల్ మేనేజర్, విధుల నిర్వహణలో నిరంతర అప్రమత్తతతో పాటు నిర్దేశిత భద్రతా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని స్పష్టం చేశారు. సమయానుకూల సమాచార మార్పిడి, క్రమశిక్షణతో విధుల నిర్వహణ ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. లెవల్ క్రాసింగ్ గేట్ల నిర్వహణపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహించిన ఆయన, అన్ని గేట్ల వద్ద నిర్దేశిత ఆపరేటింగ్ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని, గేట్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైలు నిర్వహణ, లెవల్ క్రాసింగ్ గేట్ల నిర్వహణలో పనిచేసే సిబ్బందికి భద్రతపై నిరంతర అవగాహన కల్పించాలని, తరచూ కౌన్సెలింగ్, భద్రతా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. భద్రతాపరమైన లోపాలను ముందుగానే గుర్తించి సకాలంలో సరిదిద్దే చర్యలు చేపట్టాలని అన్ని విభాగాలకు ఆదేశించారు. భద్రత విషయంలో రాజీకి తావు లేకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలనే సంకల్పంతో సమావేశం ముగిసింది.

## రాంబిల్లి, పెద్ద కలవలపల్లి, వెల్చూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

రాంబిల్లి, జులై 21, ప్రభాతవార్త :

రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా కొబ్బరిలో వేసిన పి.యం.డి.యస్., జనుము పంటలను పరిశీలించారు.వీటి సాగు వలన భూసారం పెరగడమే కాకుండా ఆకుకూరలు, బీర, ఆనప,దోస వంటి తీగ జాతులు నుండి అదనంగా ఆరోగ్యకరమైన కూరగాయలు లభిస్తాయని ఎలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి లోవకుమారి తెలియజేశారు. మురకాడ, కట్టుబోలు, దిమిలి, కొప్పుగొండు పాలెం రైతుసేవకేంద్రాలలో 94.8 క్వింటాళు ఆర్‌జిఎల్ -2537 వరి విత్తనాలు మరియు



పంచదార్ల, రాంబిల్లి, పి.కె.పల్లి, కేజి పాలెం, గోరపూడిలో 72 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు వ్యవసాయసిబ్బందిని సంప్రదించా లని మండల వ్యవసాయ అధికారి-సి.సుమంత తెలియజేశారు. పునర్వవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల భీమాలో వరి పంటకు ఎకరానికి రూ.84/- చెల్లించిన ప్రకృతి వైపరీత్యాల వలన పూర్తిగా పంట నష్టపోయిన వారికి రూ. 42492/- వచ్చే అవకాశం ఉన్నందున ఆగష్టు 15 వ తేదీ లోగా క్రాఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది -మహేష్ ,శ్రీనివాస్,పైడికొండ, గ్రామ వ్యవసాయ సహాయకులు కోటేశ్వరరావు, అనూష ఏఈఓ దేవుడు పాల్గొన్నారు.

# పెళ్లి చేస్తానని నమ్మించి లైంగిక దాడి

### నిందితుడికి జీవిత ఖైదు

### విశాఖ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు

### మరో ఇద్దరు నిందితులకు జైలు, జరిమానా



విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త :

పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని మోసం చేసి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడిన కేసులో విశాఖపట్నంలోని 11 అదనపు జిల్లా న్యాయస్థానం, ఎస్సీ-ఎస్టీ ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు చోచుపట్ల జగదీశ్వరరావు అలియాస్ నానికి కఠిన కారాగార జీవిత ఖైదుతో పాటు రూ.2.50 లక్షల జరిమానా విధించింది. బాధితురాలిని కులం పేరుతో దూషించిన నిందితురాలు సి.హెచ్. ప్రభావతికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా, ఫోన్‌లో బెదిరించిన పి. త్రివేణికి రూ.10 వేల జరిమానా విధించింది. అలాగే బాధితురాలికి రూ.2 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2019లో మహారాణిపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, హైదరాబాద్‌లో చదువుకుంటున్న సమయంలో నిందితుడు బాధితురాలితో ప్రేమ పేరుతో సన్నిహితంగా ఉంటూ, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. ఆమె విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని పలుమార్లు లైంగికంగా వేధించడంతో పాటు తన ఖర్చుల కోసం డబ్బు కూడా తీసుకున్నాడు. అనంతరం కుటుంబ సభ్యులు అంగీకరించడం లేదని చెప్పి పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు జనవిజ్ఞాన వేదికను ఆశ్రయించగా, అక్కడ జరిగిన సమావేశంలో నిందితుడి కుటుంబ సభ్యులు ఆమెను కులం పేరుతో బహిరంగంగా దూషించడం, ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు నమోదైంది. పోలీసులు దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో బలమైన సాక్ష్యాధారాలు సమర్పించడంతో విచారణ అనంతరం న్యాయస్థానం ప్రధాన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ, ఇతర నిందితులకు కూడా శిక్షలు ఖరారు చేసింది.

## అప్పన్నపాలెంలో తహసిల్దార్‌తో రైతులు వాగ్వాదం



రాంబిల్లి జులై 21, ప్రభాతవార్త :

తమ డిమాండ్లు అంగీకరించకుండా ఇళ్ల సర్వే చేపట్టడంపై రైతులు తాహసిల్దార్ తో వాగ్వాదానికి దిగారు, సెజ్ రెండో విడత భూసేకరణలో ఉన్న గొరపూడి పంచాయతీలో ఎకరాకు రూ23 లక్షలు పరిహారం ఇస్తే ఆ డబ్బులతో ఏ గ్రామంలోనూ ఐదు సెంట్ల స్థలం దొరకదని రైతులు వాపోయారు, వారం రోజుల తర్వాత ఇళ్ల సర్వేను చేయాలని రైతులు గ్రామస్తులు కోరారు, దీనిపై తాహసిల్దార్ నిరాకరించడంతో వాగ్వాదానికి దిగారు, తాహసిల్దార్ సత్యనారాయణ కోర్టు నుంచి నుంచి ఆదేశాలు వస్తే తప్ప సర్వేను ఆపేది లేదని స్పష్టం చేశారు, దీంతో రైతులు గ్రామస్తులు నిరసన తెలిపారు, 1200 జనాభా ఉన్న తమ గ్రామాన్ని యుద్ధ ప్రాతిపధకాన తొలగించేందుకు అధికారులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, రెవెన్యూ రోడ్డు భవనాల శాఖ సిబ్బంది, తాహసిల్దార్ పర్యవేక్షణలో ఇళ్ల సర్వేలు చేస్తున్నారు, ప్రతి ఇంటికి కొలతలు తీసుకుని నమోదు చేస్తున్నారు. తాహసిల్దార్ గడువు పొడగించేది లేదని చెప్పడంతో గ్రామస్తులు అయోమయంలో పడ్డారు,

# మహిళలపై నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించిన పోలీసులు

### రాంబిల్లి జూనియర్ కళాశాల, కొత్తపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అభయ అవగాహన సదస్సు



రాంబిల్లి, జులై 21, ప్రభాతవార్త :

లాలం కోడూరు లో ఉన్న జూనియర్ కళాశాలలో, కొత్తపట్నం లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో మహిళల భద్రత రక్షణ పై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన అభయ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు, మహిళలు బాలికలపై జరుగుతున్న నేరాల గురించి వాటిని ఎలా ఎదుర్కోవాలో సహాయం కోసం ఎవరిని సంప్రదించాలో స్థానిక పోలీసులు వివరంగా తెలియజేశారు, అలాగే అభయ యాప్ వంటి సేవలు గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు, అసభ్య ప్రవర్తన వేధింపులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కళాశాల, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

### సిఐటియు ఈ నెల 30న చలో కలెక్టరేట్



రాంబిల్లి, జులై 21, ప్రభాతవార్త :

రాంబిల్లి మండలం లో, కార్మికులకు కనీస వేతనాలు, 26 వేలకు పెంచాలని, ఈనెల 30న చలో కలెక్టరేట్ ను కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, సిఐటియు విజ్ఞప్తి చేస్తుంది. రాంబిల్లిలో ఈరోజు, కనీస వేతనాల పెంపుకై, గోడపత్రికను, సిఐటియు జిల్లా కార్యదర్శి, జి దేవుడు నాయుడు, సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వాలు, పెరిగిన ధరలు కు అనుగుణంగా కలిసి వేతనాలు పెంచలేదని డిమాండ్ చేశారు. 71 ఇండస్ట్రియల్ రంగంలో పనిచేసే, వివిధ రంగాల కార్మికులకు, కనీసం ఐదేళ్ల కి ఒకసారి అయినా, బేసిక్ వేతనాలు పెంచవలసి ఉందని, ప్రభుత్వాలు మాత్రం, సర్వ సంపదలు సృష్టించే, కార్మికులకు వేతనాలు పెంచకుండా మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం కనీస వేతనాలపై ఒక జీవో విడుదల చేస్తే, కార్మికులకు జీతాలు పెరిగే అవకాశం ఉందని, అటువంటిది కార్మికులకు సమస్యలు పట్టించుకోకుండా, పారిశ్రామిక అధిపతులు లాభాలు తప్ప, కార్మికుల ప్రయోజనాలు ప్రభుత్వాలకు పట్టడం లేదని విమర్శించారు. నిత్యవసర వస్తువుల ధరలు, అన్ని రంగాల్లో విపరీతంగా పెరిగినప్పటికీ, విద్య, వైద్యం ఖర్చులు పెరిగినప్పటికీ, కార్మికుల జీతాలలో ఎటువంటి మార్పులు లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికలకు ముందు, కార్మికులకు జీతాలు పెంచుతామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న వర్కర్స్ ను పర్మినెంట్ చేస్తామని, నమ్మించి ఓట్లు వేసుకున్న పాలకులు, గద్దినెక్కాక, కార్మిక సమస్యలను పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. కార్మిక సమస్యలు పరిష్కారానికై, ఈనెల 30 న జరుగు అనకాపల్లి చలో కలెక్టరేట్ ను అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు, కొండ్రపు సోమనాయుడు, నారాయణరావు, రమణ, తాతారావు, ధనరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం

### ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

అనారోగ్యానికి గురైన పేదలకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిదని వారిని ఆర్థికంగా ఆదుకుంటుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన అత్యవసర చికిత్స పొందిన లబ్ధిదారుగాను రూ.31084 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి కుటుంబ సభ్యులకు మంగళవారం ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఖరీదైన వైద్య చికిత్సలు చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు నోచుకోలేని కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. గత 25 నెలల కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందలాది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సహాయం అందేలా కృషి కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూకబ్జాకు పాల్పడిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను అరెస్టు చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

నాడు వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగ పదవిలో స్పీకర్ పదవిలో ఉన్న తమ్మినేని సీతారాం స్పీకర్ పదవికి కళంకం తీసుకొచ్చి బతికున్న వ్యక్తిని చనిపోయినట్లుగా కాగితాల్లో చంపేసి నాలుగు కోట్ల విలువైన భూమిని కబ్జా చేసిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం రాజకీయానికే కళంకం తెచ్చారని మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. మంగళవారం రింగ్ రోడ్‌లో ఉన్న తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ్మినేని సీతారాముని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్పీకర్‌గా పనిచేసిన కోడెల శివప్రసాద్‌ను అన్యాయంగా లేనిపోని ఆరోపణలు చేసి మానసికంగా వేధించి శోభకు గురిచేసి తన జీవితాన్నే నాశనం చేశారని నాగ జగదీష్ అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఫర్నిచర్‌ను స్పీకర్‌గా పదవి విరమణ తర్వాత అప్పగిస్తామని లేఖలు తెలియజేసినప్పటికీ స్వాధీనం చేసుకోకుండా దీని ఫర్నిచర్ విలువని ప్రభుత్వం చెబితే చెల్లిస్తామని కూడా చెప్పడం జరిగిందని, అయినప్పటికీ రాజకీయ కక్ష సాధింపులు చర్యలు పాల్పడ్డారని నాగ జగదీష్ మండిపడ్డారు. అటువంటిది తమ భూమిని తమ్మినేని సీతారాం కబ్జా చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ భూమి యజమాని విషయం పట్టించుకోలేదని, చివరకు అతను చనిపోయినట్లుగా చూపించి తమ్మినేని సీతారాం భూ కబ్జాకు పాల్పడ్డారని, వైసిపి పాలనలో అహంకారం, భూ దాహం ఏ స్థాయికి చేరిందో అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతంలో వైసిపి అవినీతి అక్రమాలు బయటపడుతున్నాయని, బలహీనంగా ఉన్న వ్యక్తుల భూములు పై దృష్టి పెట్టి అధికారాన్ని ఉపయోగించి, సబ్ రిజిస్టర్ ఆఫీసర్, పోలీసులను గుప్పిట్లో పెట్టుకుని భూ దందాలు చేసిన రాజ్యాంగం పదవిలో తమ్మినేని సీతారాం నాడు నీతి కబుర్లుచెప్పి నేడు అవినీతికి పాల్పడ్డాం నీతిమాలి చర్యని, తక్షణమే తమ్మినేని సీతారాంను అరెస్టు చేసి రిమాండ్ కి పంపాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు భూ కబ్జా చేసిన భూమిని భూ యజమానికి అప్పగించి రికార్డులు సరిచేయాలని జిల్లా కలెక్టర్ కు నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ, బోడి వెంకటరావు, మల్ల శివన్నారాయణ, మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందజేసిన రోటరీ క్లబ్ ప్రతినిధులు



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆసుపత్రిలో మంగళవారం గర్భిణీలకు పౌష్టిక ఆహారం ని పంపిణీ చేశారు. ప్రతి నెల సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈనెల గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని అధ్యక్షులు బొగ్గారపు సోమ సుందర్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ డిడి నాయుడు పాల్గొని పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ పిల్లలకి తల్లిలు మీరు మంచి పౌష్టికాహారం తీసుకొని పిల్లల్ని బాగా సౌరక్షించుకోవాలని, పిల్లలకు తల్లిపాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో. క్లబ్బు కార్యదర్శి ఏవీఎస్ కుష్యాంత్, ట్రెజరర్ ఎస్ కృష్ణ, బుద్ధ రమణజీ, ఎల్ ఎన్ కుమార్, కే ఎల్ ఎల్ కుమార్, మల్లేశ్వరరావు, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు కొనసాగిన లేఖరుల నిరసన



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలలో ప్రైవేటు సంస్థలకు భాగస్వామ్యం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 396 ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం విధానంకు నిరసనగా దస్తావేజుల లేఖరుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనకాపల్లి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 11 రోజుల నిరసన దీక్ష శిబిరంలో భాగంగా మంగళవారం రెండవ రోజు కొనసాగింది. ఈరోజు దీక్షా శిబిరంలో సభ్యులు దస్తావేజు లేఖరుల వృత్తిని కాపాడాలని జీవో నెంబర్ 396 రద్దు చేయాలని ప్లకార్డులు చేత పట్టుకొని నిరసన తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీ ఓ నెం 396 విధానం వలన రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది దస్తావేజు లేఖరులు వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం మానవతా దృక్పథం తో పునరాలోచన చేయాలని కోరుతూ అనకాపల్లి కలెక్టర్ వారి కార్యాలయము వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మీ భూమి.- మీ హక్కు ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో అనకాపల్లి మండలం, కొండు పాలెం పంచాయతీ, చేనుల అగ్రహారం గ్రామంలో ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మంగళవారం మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఘనంగా ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎస్.రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం సంఘ నాయకుల మంగళ వారం ఘనంగా నిర్వహించారు. మండలం లో ఉన్న తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని వాటిని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ముందు వరుసలో ఉంటుందని తెలియజేస్తూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి. వెంకటపతి రాజు మాట్లాడుతూ జిల్లా విభజనలో భాగంగా ఉపాధ్యాయులు నష్టపోకుండా సాధ్యమైనంత త్వరగా రాష్ట్ర సంఘంతో మాట్లాడి నష్టం జరగకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబీఎల్వీఎన్ ధర్మారావు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి విజయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా యూనిట్ సభ్యులు, మండల యూనిట్ సభ్యులు, మండల శాఖ అధ్యక్షులు జి.సునీల్, ప్రధాన కార్యదర్శి కే.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## రెండో రోజు కొనసాగిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్

(నక్కపల్లి/ అడ్డు రోడ్డు, ప్రభాతవార్త)

జీవో నెంబర్ 396 కు వ్యతిరేకంగా చేస్తున్న దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ సమ్మె రెండో రోజు మంగళవారం కొనసాగింది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద తమ వృత్తి భద్రతను కాపాడాలి అంటూ నిరసన తెలియజేశారు. జీవో నెంబర్ 396 రద్దు చేయాలని, పిపిపి విధానాల్లో దస్తావేజుల రిజిస్ట్రేషన్ జరగడం వలన తమ వృత్తిని కోల్పోయి వీధిన పడే అవకాశం ఉందని, తక్షణం రద్దు చేసి లేఖర్ల జీవనోపాధిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొంగరపేన కృష్ణమూర్తి, అధ్యక్షుడు దాశారం మురళీకృష్ణ, కార్యదర్శి బత్తుల శ్రీను, ఉపాధ్యక్షుడు ఎవి వి రమణ, ట్రెజరర్ లోవరత్నం, సహాయ కార్యదర్శి డిఎంపి కుమార్, రాంబాబు, సూర్యనారాయణ, జొంతు రాజు, రమేష్, గోవిందు, వరహాలు, శేఖర్, నూకరాజు, శ్రీనాథ్, ముద్ద బాబ్జి, నవీన్ ,హేమంత్, లక్ష్మి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి - మీ హక్కు ప్రభుత్వ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం, కొండుపాలెం పంచాయతీ, చేనుల అగ్రహారం గ్రామంలో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ రైతులకు పాస్ బుక్ పంపిణీ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల్లో చోటుచేసుకున్న లోపాలు, వివాదాలను పూర్తిగా సరిదిద్ది ప్రతి భూ యజమానికి సరైన హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రీసర్వే అయిన భూములకు రైతుల పేర్లతో, రైతుల ఫోటోలతో కూడిన, రాజ ముద్ర, సరికొత్త క్యూఆర్ కోడ్‌తో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే ప్రక్రియలో ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే రైతులు నిర్భయంగా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేయాలని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ రికార్డులను పారదర్శకంగా, శాశ్వతంగా భద్రపరిచేందుకు ఆధునిక సాంకేతికతో వినియోగిస్తూ భవిష్యత్తులో మరింత సురక్షితమైన పద్ధతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రస్తావించారు. సామాజిక భద్రతా పెన్షన్, తల్లికి వందనం, పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఆర్థిక సహాయం జమ చేయబడుతుందని, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, జనసేన నాయకులు మధుపాడు లక్ష్మీణరావు., ఎంపిటిసి. జనసేన మండల నాయకులు చదరం నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి బాబి, పిఎసిఎస్ అధ్యక్షులు బంటు రవి, ఎమ్మార్వో ఆనంద . ఎండిఓ ఆసాజ్యోతి , తలారి కాశీనాయుడు, గంగు పాము జగదీష్, కొండుపాలెం చేను అగ్రహారం కూటమి ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి జూలై 21 (ప్రభాత వార్త)



అనకాపల్లి మండలంలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో చేనులఅగ్రహారం, సిహెచ్ఎన్ అగ్రహారం, కోడూరు, రేబాక గ్రామాల్లో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులను మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భం గా చేనులఅగ్రహారం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులను పనుల పురోగతి, నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెరువుల అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం సిహెచ్ఎన్ అగ్రహారం, కోడూరు, రేబాక గ్రామాల్లో పూర్తయిన చెరువుల అభివృద్ధి పనులను పరిశీలించి, చేపట్టిన పనుల నాణ్యత, పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఏఈతో పాటు ఇతర సంబంధిత అధికారులు, అనకాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఓంకార రూపిణీ నమో నమః -గూడుపమ్మకు ప్రత్యేక పూజలు



నక్కపల్లి,ప్రభాతవార్త

మండలంలోని రేబాక గూడుపమ్మ ఆలయంలో ఆషాఢమాసం తొలి రోజు నుంచి ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అమ్మవారికి ప్ర త్యేక కుంకుమార్చన పూజలు చేస్తున్నారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో వారాహి నవరాత్రులను పురస్కరించుకుని పూజా 'కార్యక్రమాలు కూడా ఘనంగా జరుగుతున్నాయి. రోజూ సాయంత్రం నుంచి రాత్రి వరకూ ఆలయంలో సామూహిక కుంకుమార్చన, సామూహిక హారతులు అమ్మవారికి ఇస్తున్నారు. మంగళవారం వారాహీ కవచం, అష్టోత్తర పూజలు చేశారు. ఆలయ సింహస్తంభం వద్ద మహిళా భక్తులు పెట్టిన ఓంకారం, త్రిశూల హారతులు భక్తులను పులకింపజేశాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజలనంతరం భక్తులకు విశే ష ప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు.

## మెగా పేరెంట్స్ సమావేశాలు పండుగలా నిర్వహించాలి

### ఎంఈవో కే.నరేష్



నక్కపల్లి, ప్రభాతవార్త

జూలై 21:ఈనెల 24న ప్రతిష్టాత్మకంగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నతపాఠశాలల్లో నిర్వహింప తలపెట్టిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశాన్ని ఒక పండుగవాతావరణంలో పెద్ద యెత్తున నిర్వహించాలని మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ కోరారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వెబెక్స్ సమావేశంద్వారా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ తమ తల్లిదండ్రులను తీసుకుని వచ్చి తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ సారి సమావేశానికి తల్లులతో పాటు తండ్రులుకూడా పాల్గొనేలా చూడాలని తమ పిల్లల విద్యాప్రగతి పై చర్చించాలన్నారు. విద్యార్థుల ప్రగతిని తెలియజేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులపై పేరెంట్స్ కు అవగాహన కల్పించాలన్నారు. సమావేశానికి హాజరయిన పేరెంట్స్ కు పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం రుచికరంగా అందించాలన్నారు. విద్యాశాఖ రూపొందించిన లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఆన్ ఆంధ్ర ప్రదేశ్ లీప్ యాప్ ను తల్లిదండ్రులు కూడా విస్తృతంగా ఉపయోగించేలా చూడాలన్నారు. ప్రతీ తల్లిదండ్రులూ యాప్ ఖచ్చితంగా డౌన్ లోడ్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల ప్రగతికి పాఠశాలల్లో అమలవుతున్న సంస్కరణలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు,దాతలు భాగస్వామ్యం అయ్యేలా సమావేశంలో చర్చించాలన్నారు. ముఖ్యంగా పదవతరగతిలో షైనింగ్ స్టార్స్ ప్రతిభను అభినందించడంతో పాటు రైజింగ్ స్టార్స్ ను మరింత మెరుగైన ఫలితాల సాధనకు చేపడుతున్న చర్యలు గురించి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేసి చర్చించాలని ఎంఈవో కే.నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎంఈవో ఆర్.నాగన్నదొర మాట్లాడుతూ అన్నిపాఠశాలలనూ మామిడితోరణాలతో సర్వాంగసుందరంగా అలంకరించాలని, పాఠశాల గ్రంథాలయంలో పుస్తకాలతో పాటు సైన్స్ ప్రయోగశాలలో పరికరాలను ప్రదర్శనగా ఉంచాలని అన్నారు.

## అప్పన్నదొరపాలెంలో పరిశ్రమలు ఏర్పాటుకు పరిశీలన



మాకవరపాలెం, జూలై 21, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం తూటిపాల రెవిన్యూ పరిధిలోని అడిగర్లపాలెం అప్పన్నదరపాలెం ఏరియాలో పరిశ్రమలు ఏర్పాటుకు భూములు పరిశీలించారు. ఈమేరకు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, విదేశీ పారిశ్రామికవేత్తలతో కలిపి భూములను పరిశీలించారు. అప్పన్నదొరపాలెం, అడిగర్లపాలెం గ్రామాల మధ్య ఉన్న భూములు కంపెనీ ఏర్పాటుకు అవసరమైన పరిస్థితులపై సమీక్షించారు. విదేశీ పారిశ్రామికవేత్తలతో కలిసి జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ ఆప్రాంతాన్ని పరిశీలించారు. కంపెనీకి సంబంధించి భూములను ప్రత్యేక మ్యాప్ ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రతినిధులకు భూముల పరిస్థితులను వివరించారు. కాగా ఇదే ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటుకు 550ఎకరాలు భూములు రైతుల నుంచి సేకరించనున్నట్టు సమాచారం. పరిశ్రమల ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతం నుంచి జాతీయ రహదారికి (నేషనల్ హైవే) అవసరమైన రోడ్డును ఏర్పాటు విషయమై చర్చించారు. గుర్తించిన భూముల మీదుగా భారీ విద్యుత్తు లైను వెళుతున్న విషయమై కంపెనీ ప్రతినిధులు ప్రశ్నించగా,జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ దీనిపై మ్యాప్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో మాకవరపాలెం తాసిల్దార్ కాకర నూకరాజు, మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ, ఇరిగేషన్ జేఈ పాత్రుడు, మండల సర్వేరు వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు దాహార్తికి రూ.2 లక్షల ఊరట

### ఎమ్మెల్యే, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ చొరవతో నిధుల మంజూరు

బుచ్చయ్య పేట జులై 21, ప్రభాతవార్త



వడ్డాది గ్రామంలోని కొత్తూరు ప్రాంతంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను గుర్తించిన వడ్డాది పీఏసీఎస్ చైర్మన్ దొండా నరేష్ ఆ ప్రాంతంలో పర్యటించి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం సమస్యను చోడవరం శాసనసభ్యుడు కె.ఎస్.ఎన్. రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధులు కొత్తూరు ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.2 లక్షల గ్రాంట్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తూరు ప్రజలు తమ సమస్యపై తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అలాగే సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లిన పీఏసీఎస్ చైర్మన్ దొండా నరేష్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన పనులు ప్రారంభించి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.




## శివాలయం పక్కనే కోళ్ల వ్యర్థాల గుట్టలు..!

### దుర్గంధం.. ఈగలతో భీమలింగేశ్వరుని దర్శనానికి భక్తుల అవస్థలు



బుచ్చయ్యపేట, జులై 21, ప్రభాతవార్త

బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట-పి.భీమవరం గ్రామాల సరిహద్దులో వెలసిన ప్రాచీన, మహిమాన్విత శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం ప్రస్తుతం తీవ్ర అస్వచ్ఛత సమస్యతో భక్తులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఆలయానికి ఆనుకుని ఉన్న కోళ్ల ఫారాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, చనిపోయిన కోళ్లను సమీప పొలాల్లో పడేయడం వల్ల పరిసర ప్రాంతమంతా భరించలేని దుర్గంధంతో నిండిపోతోందని భక్తులు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యర్థాల నుంచి ఉద్భవిస్తున్న దుర్వాసనతో పాటు వేల సంఖ్యలో ఈగలు ఆలయ ప్రాంగణంలోకి చేరుతున్నాయి. దీంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ముక్కులు మూసుకుని పూజలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆలయానికి వచ్చే చిన్నారులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల కారణంగా పరిసర ప్రాంతాల్లో అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ సమస్యపై సంబంధిత అధికారులు, పంచాయతీ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు. కోళ్ల ఫారాల నిర్వాహకులు పర్యావరణ నిబంధనలు పాటిస్తూ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాలను వెంటనే శుభ్రపరిచి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కూటమి నేతలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నేడు ఎమ్మెల్యే కొణతాల మాటా మంతీ



అనకాపల్లి, జులై21, ప్రభాతవార్త

మాజీ మంత్రి ,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కూటమి నేతలతో బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాటా మంతీ కార్యక్రమం నిర్వహిస్తారు. ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. సంబంధిత కూటమి నాయకులందరూ నిర్దేశిత సమయానికి తప్పకుండా హాజరైలి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంగళం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కొణతాల కోరారు.

## ఏఎంఏఎల్ కళాశాలలో గాడ్రెజ్ జెర్సీ క్యాంపస్ డ్రైవ్

### ఇద్దరు విద్యార్థులకు తొలి దశలో ఉద్యోగాలు



అనకాపల్లి, జూలై 21, ప్రభాతవార్త

ప్రఖ్యాత పాల ఉత్పత్తుల సంస్థ గాడ్రెజ్ జెర్సీ ఆధ్వర్యంలో జూలై 4, 2026న ఏఎంఏఎల్ కళాశాల, అనకాపల్లిలో ఫీల్డ్ సూపర్వైజర్ ఉద్యోగాల భర్తీ కోసం క్యాంపస్ నియామక ప్రక్రియ నిర్వహించారు. ఈ నియామక ప్రక్రియలో బి.వొకేషనల్ (డెయిరీయింగ్ అండ్ అనిమల్ హస్బెండ్రీ) విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలి దశ ఎంపికల్లో కళాశాలకు చెందిన జి.వెంకటేష్, పి. రాజ్ గోపాల్ ఫీల్డ్ సూపర్వైజర్ పోస్టులకు ఎంపికయ్యారు. రెండో దశ ఎంపికల్లో మరికొందరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యే అవకాశముందని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మంగళవారం కళాశాల కరస్పాండెంట్ పి.వి.రామారావు, అధ్యక్షులు ఎస్.కృష్ణ పెర్రాజు, సూపరింటెండెంట్ అనూరాధ, అకాడమిక్ ఆఫీసర్ డా.జి.జయబాబు, ప్రిన్సిపాల్ బి.ఎస్.సాగర్, బి.వొకేషనల్ కో-ఆర్డినేటర్ డా.రూపా సుధ, అధ్యాపకులు డా.వై.శ్వేత, జి.మానస, ఎం.జ్యోత్స్న అభినందిస్తూ, వారి భవిష్యత్ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్యాంపస్ నియామక కార్యక్రమాలు విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలతో కూడిన విద్యను అందించడంలో ఏ ఎం ఏ ఎల్ కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా పసుమర్తి సంతోష్ రాము రెండవసారి ఏకగ్రీవం

చోడవరం, జూలై 21, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా పసుమర్తి సంతోష్ రాము రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత పదవీకాలంలో కూడా అధ్యక్షునిగా ఎన్నికైన సంతోష్ రాముని మరల ఇప్పుడు కూడా ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో పలువురు అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గంతో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు వజ్రాల వేంకట నాగిరెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. అసోసియేషన్ కార్యక్రమంలో తలలో నాలుకలా వ్యవహరించే పసుమర్తి సంతోష్ రాము అధ్యక్షునిగా మరల ఎన్నికవ్వడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షునిగా ఎన్నికైన పసుమర్తి సంతోష్ రాము మాట్లాడుతూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ బలోపేతం చేయడం మరియు సభ్యుల సంక్షేమం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా డీఈవో చేతుల మీదుగా తార్పాలిన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## రైతులు అందరూ పంటల బీమా చేయించుకోవాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్" దేవర సత్యన్నారాయణ"



(నక్కపల్లి,ప్రభాతవార్త)

మండలంలోని దేవవరం, చినదొడ్డిగోళ్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము లో భాగంగా మంగళవారం వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ వర్షా భావ పరిస్థితిలో నారు మడులు బెట్టు పరిస్థితి రాకుండా తగినంత జీవ తడులు ఇవ్వాలని సూచించారు. ఆలస్యంగా నారు పోసుకునేవారు తేలిక రకాలైన 1224, 1121 (శ్రీధృతి), 1156 (తరంగిణి), ఎన్ఎల్ఆర్ 34449, ఆర్ఎన్ఆర్-15048 సాగు చేసుకోవాలన్నారు. కాలువ నీరు లేదా బోరు వసతి అందు బాటులో ఉంటే దీర్ఘకాలిక వరి రకాలైన ఉటిర-181, ఆర్జీయల్ 2537 (శ్రీకాకుళం సన్నాలు), బిపిటి-3291, -5204 (సాంబ మషూరి), ఎం టి యు 7029 (స్వర్ణ), -1262, 1061 (ఇంద్ర), 1318, 1064, ఆర్ జి ఎల్-7039 వంటి రకాలు కొనసాగించవచ్చు అని చెప్పారు. జూలై చివరి వరకు ఆలస్యమైతే, ఇవే రకాలను నేరుగా విత్తే వరి విధానం (ఎద వరి)లో సాగు చేయాలన్నారు. ఒకవేళ వర్షాలు తగినంత పడకపోతే చిరుధాన్యాలు సాగు చేసుకోవాలి అని సూచించారు. వరి పంట వేసే ప్రతి రైతు కూడా ఎకరానికి 84 రూపాయలు ప్రీమియం కట్టి మీసేవ కేంద్రాల్లో పంటల బీమా ( క్రాప్ ఇన్స్యూరెన్స్) చేయించుకోవాల్సింది గా కోరారు. దీని వలన ప్రకృతి వైపరిత్యాల వలన పంట దెబ్బతింటే ఎకరానికి 42,400 రూపాయలు పరిహారం అందుతుందన్నారు. వరికి చివరి తేదీ- 15 ఆగస్టు 2026 మీసేవలో సమర్పించవలసిన పత్రాలు ఆధార్ కార్డు, 1 బి (రైతు సంతకం పెట్టీ అప్లోడ్ చెయ్య వలెను. ఫోన్ (రైతు ఆధార్ లింక్ అయిన మొబైల్‌కి ఓటిపి ద్వారా సిద్ధం చేసుకోవాలని, పంట ధృవీకరణ పత్రం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వెలగా సుధాకర్, గట్టెం నానాజీ ,ఏ ఈ ఓ లు సత్యనారాయణ,శ్రీనివాస్, సాయి,ఆర్ ఎస్ కే సిబ్బంది మౌనిక, రూప,వందన , రైతులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం, జూలై 21, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో ఆనందపురం లోని గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరెస్పాండెంట్ దుక్క అప్పలరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ డిగ్రీ విద్యలో మంచి మార్కులు సాధించడంతో పాటు విద్యార్థులు ఉద్యోగ నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సూచించారు. అన్ని రంగాలపై అవగాహన పెంచుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ బెల్లాన రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ఉద్యోగార్హత పెంపొందించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, పోటీ పరీక్షలకు కోచింగ్, నిపుణులతో కెరీర్ గైడెన్స్ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. నాలుగో సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన చుక్క కల్పన, యరా అనురాధ, చిమ్మ శిరీష, జీ.జోష్నా, సీహెచ్. సంతోషి, సారికి శిరీష, ఎం. ఆశ, జీ. రూప తదితర విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించింది. కార్యక్రమంలో అధ్యాపకులు సీహెచ్.సునీత, బి.సత్యనారాయణ, ఎస్. భారతి, ఎస్. ప్రియాంక, జి. లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధన

ఆనందపురం, జూలై 21, ప్రభాతవార్త



ఆనందపురం, జూలై 21: రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి సూచించారు. ఆనంద పురం మండలం వేములవలస, వెల్లంకి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన -పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు విధానాలను పాటించడం ద్వారా పంట దిగుబడులను పెంచుకోవచ్చన్నారు. రైతులందరూ ఏపీఏఐఎంఎస్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకుని పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రైతులకు అందుబాటులోకి వస్తున్న వ్యవసాయ శాఖ సేవలు, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి బి.హెచ్. సంధ్య రత్న ప్రభ మాట్లాడుతూ ఏపీఏఐఎంఎస్ యాప్‌లో ఎరువుల నమోదు విధానం, యాప్ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సేవలు, ప్రభుత్వ పథకాల వినియోగం గురించి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువుల లభ్యత కోసం రైతులు ముందస్తుగా ఏపీఏఐఎంఎస్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా పంటల నాణ్యత, దిగుబడిని మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఉద్యాన శాఖకు సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ హైబ్రిడ్ కూరగాయల సాగు, హైబ్రిడ్ కూరగాయల విత్తనాలపై లభించే రాయితీలు, విడి పువ్వుల సాగు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ హరికృష్ణ, వేములవలస పీఏసీఎస్ చైర్మన్ ఆర్. నాగరాజు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వేములవలస గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భూసార పరిరక్షణపై వ్యవసాయ అధికారుల అవగాహన

ఆనందపురం, జూలై 21, ప్రభాతవార్త



భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసారాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యవసాయ అధికారులు విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఆనందపురం పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్‌లో మంగళ వారం భూసారవంతం, భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కె.అప్పలస్వామి మాట్లాడుతూ భూమి ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు భూసార పరీక్షలు ఎంతో అవసరమని, భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించనున్న విద్యార్థులు నేల పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మొబైల్ సాయిల్ టెస్టింగ్ ఏడీఏ టి. దాసు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లోని మట్టిని ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. భీమిలి ఏడీఏ బి.విజయ ప్రసాద్ మాట్లాడుతూ భూమిలోని పోషక పదార్థాల స్థాయితో పాటు చౌడు గుణాలు, సున్నం శాతం, నేల కాలుష్యాన్ని గుర్తించేందుకు కూడా మట్టి పరీక్షలు అవసరమని వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ జి.హరికృష్ణ మాట్లాడుతూ రసాయన ఎరువులను అధికంగా వినియోగించడం వల్ల నేలల్లో ఆమ్ల, క్షార గుణాలు పెరిగి, మొక్కలకు అవసరమైన పోషకాలు అందని పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని ప్రయోగాత్మ కంగా చేసి చూపించారు. వ్యవసాయ అధికారులు సంధ్యా రత్న ప్రభ, నాయక్, నీలవేణి, ప్రసాద్, వీఏఓ రేఖ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు, సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాసు, 8, 9 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్ది గ్రామంలో భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పండగ మహోత్సవవం

పద్మనాభం, జూలై 21, ప్రభాతవార్త



మండలంలో మద్ది గ్రామ ప్రారంభంలో కొలువుదీరిన ముత్యాలమ్మ పండగ మహోత్సవము ను మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యంగా రైతులకు, పశువులకు ఆహారపంటైన వరి విత్తనాలు వేసిన సమయంలో ప్రతి సంవత్సరము ముత్యాలమ్మ పండగ జరుపుకోవడం ఒక ఆనవాయితీ. సకాలంలో వర్షాలు కురవాలని, వరి పంట బాగా పండి మంచి దిగుబడులు రావాలని కోరికతో ప్రజలు ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు. అయితే ముందుగా పూజారి కనకల అచ్చన్న ఇంటి వద్ద అమ్మవారికి పూజలు చేసిన అనంతరము సరాబుల వీధిలో మొదటి సూర్యనారాయణ కుటుంబ సభ్యులు తయారు చేసిన అమ్మవారి ప్రతిములను ఊరేగింపుగా రాజు వీధి గుండా పలు సంస్కృతి కార్యక్రమాల తో అమ్మవారి గుడికి ప్రజలు తీసుకువెళ్లారు. అక్కడ పూజారి అచ్చన్న,ఎంపీపీ రాంబాబు, అమ్మవారికి నిత్య పూజలు చేస్తున్న కనకాల అప్పలరాజు,నాయకులు సత్యనారాయణ, మధు, చిన్న అప్పలనాయుడు, కే నారాయణరావు,ప్రకాష్, సన్నీ బాబు , సన్యాసి నాయుడు,ప్రజలు అమ్మవారికి విశేష పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## వామన -నృసింహ స్వామి అవతారంలో జగన్నాథుడు

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారు మంగళవారం వామన, నృసింహ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాద స్వరం, లలిత సహస్ర నామార్చన, మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఫెస్టివల్ ఆఫీసర్ టి అన్నపూర్ణ పర్యవేక్షణలో జగన్నాథ స్వామి దేవస్థానం ఈఓ టి. రాజగోపాల రెడ్డి మరియు ధర్మ కర్తల మండలి చైర్మన్ మరియు సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 800 మంది భక్తులకు అన్న సంతర్పణ చేసారు, సాయంత్రం బాలలీలామృతం మరియు భరత నాట్యం పిల్లలచే నిర్వహించారు.

## ఫీడ్ ధరల పెరుగుదలతో హాచ్‌రీలు, రొయ్యల రైతులపై భారం

### తక్షణం సహాయక చర్యలు తీసుకోవాలి..వేచలపు దొరబాబు డిమాండ్

విశాఖపట్నం, జూలై 21, ప్రభాతవార్త



ఆక్వా రంగంలో ఫీడ్ ధరలు విపరీతంగా పెరుగుతుండటం వల్ల హ్యాచరీ యజమానులు, రొయ్యల రైతులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందని శ్రీ పవన్ ఆక్వా గ్రూప్ ప్రతినిధి వేచలపు దొరబాబు వెల్లడించారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. సీడ్ ఉత్పత్తి వ్యయం పెరిగిందని హ్యాచరీలు బ్రాండ్‌స్టాక్, ఉత్పత్తికి ఉపయోగించే ప్రత్యేకఫీడ్‌లు, పోషకాలు ఉత్పత్తులు, ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగడం వల్ల ఫీడ్ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. విద్యుత్, కార్మిక వ్యయం, మందులు, రసాయనాలు, నిర్వహణ ఖర్చులు పెరగడం వ్ల హ్యాచరీలు నిర్వహణ తలకుమించిన భారంగా మరిందన్నారు. రొయ్యల చెరువుల్లో ఉపయోగించే వాటి ఫీడ్ ధరలు పెరగడంతో అధిక పెట్టుబడులు పెట్టాల్సిరావటం జరుగుతుందన్నారు. గిట్టుబాటు ధర లభించకపోతే రైతులు నష్టాలు చవిచూస్తున్నారన్నారు. ఈ పరిశ్రమకు ప్రోత్సాహం ఎంతైనా అవసరం వెల్లడించారు. దేశానికి విలువైన విదేశీ మారకద్రవ్యాన్ని ఈ పరిశ్రమ అందిస్తుందన్నారు. లక్షలాది మంది రైతులు కార్మికులు హ్యారీలు, ఫీడ్ పరిశ్రమ, ప్రాసెసింగ్ యనిట్లు , ఎగుతమతుదారులు ఈ రంగం పై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కొన్ని విజ్ఞాప్తులు చేశారు. ఫీడ్ ధరల నియంత్రనకు తక్షణ చర్యలు, నాణ్యమైన ముడి పదార్ధల లభ్యతను పెంచాలని సూచించారు. తక్కువ వడ్డీతో రుణాలు, బీమా, సాంకేతికసాయం అందించాలి. ఎగుమతుల ప్రోత్సహం, కొత్త మార్కెట్ల అన్వేషణకు , ఆక్వా పరిశ్రమకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని సూచించారు. సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించిన ఎంపీపీ, తహశీల్దార్, సీఐ

పద్మనాభం, జూలై 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ ప్రతినిధులు గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ, జి శ్రీనివాసరావులను మంగళవారం ఎంపీపీ రాంబాబు, తహశీల్దార్ డి.శైలజ, సీఐ మీసాల చంద్రమౌళి ఘనంగా అనంత పద్మనాభ స్వామి చిత్రపటాలు సాలువాలతో సత్కరిం చారు. పద్మనాభ మండలం అనంతవరం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ ఈసీ సభ్యులుకొంటుబోతు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల ను పరిష్కరించడానికి తాము సంపూర్ణంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. పాత్రికేయులు ప్రగతికి సాధకులని వారు అభివర్ణించారు. అలాగే జాతీయ జర్నలిస్టు సంఘ కార్యదర్శి శ్రీనుబాబు మాట్లాడుతూ అందరు సహకారంతో ఇటీవల సుమారు 800 మంది ఫెడరేషన్ సభ్యత్వం పొందారని ఆయన అన్నారు. మండలాల్లో పర్యటించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. పాత్రికేయులు తులసీదాసు, రాజు, త్రినాథ్, ప్రసాదు, దేవుడు, రవి పాల్గొన్నారు.

## ఆకాశం వైపు ఆశగా రైతు చూపు..!

### వర్షాభావంతో బుచ్చయ్యపేట మండలంలో అల్లాడుతున్న అన్నదాతలు -ఆకు మళ్లను కాపాడేందుకు నీటి కోసం అవస్థలు

బుచ్చయ్యపేట, జూలై 21, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పొలాల్లో నాటిన పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ముఖ్యంగా ఆకు మళ్లను తడుపుకునేందుకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆకాశం మేఘావృతంగా కనిపించిన ప్రతిసారీ వర్షం కురుస్తుందనే ఆశతో రైతులు ఎదురు చూస్తున్నా, నిరాశే మిగులుతోంది. చెరువులు, కాలువలు, బోర్లు నీటి మట్టాలు తగ్గిపోవడంతో సాగునీటి కొరత మరింత తీవ్రమైంది. ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగిన నేపథ్యంలో వర్షాభావం రైతుల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోంది.రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసి పంటలు గట్టెక్కాలని అన్నదాతలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. వెంటనే వర్షాలు కురవకపోతే ఖరీఫ్ పంటలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ఏంటీ అర్ధరాత్రి గోల ...

### జ్ఞానాపురంలో గంజాయి, మందు తాగి ఇబ్బంది పెడుతున్న యువత ... అర్ధరాత్రి దాటినా రోడ్లపై ... ఆటోల్లోనే యువకులు .. కంచరపాలెం పోలీసులు వీరిని నియంత్రించండి ...

జ్ఞానాపురం, జూలై 21, ప్రభాతవార్త

జ్ఞానాపురం విచ్చల విడి మందుతో విలవిల లాడుతోంది. రహదారుల్లో బీర్ సీసాలు నిత్యం దర్శనమిస్తుంటాయి. పగలు, రాత్రి తేడా లేకుండా తాగి ఊగుతున్నారు. యువతను నియంత్రించే పరిస్తితి లేదు. పోలీసులు కూడా వీరిని నియంత్రిచలేక చేతులు ఎత్తేశారు. మాన్యువల్ వీది నుంచి గెడ్డ వీది వరకు పదుల సంఖ్యలో యువకులు గంజాయి, మందు తాగేసి రోడ్లపై విచ్చల విడిగా ప్రవర్తిస్తున్నారు. అర్ధరాత్రి 2 గంటలు దాటినా సరే యువకులు ఇళ్లకు వెళ్లకుండా రోడ్లపైనే తిష్టవేసి కూర్చుంటున్నారు. జ్ఞానాపురం ప్రధాన రహదారిపై కంచరపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన ప్రత్యేక స్టేషన్ ఒకటి ఏర్పాటు చేశారు. అక్కడ పోలీసులు ఏం చేస్తున్నారో ఎవరికీ అంతుబట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో ఒకరిద్దరు పోలీసులు విజల్ ఊదుతూ రావడం కుర్రకారుని తరిమేయడం.... డ్యూటీ అయిపోయిందని వారు వెళ్ళిన తర్వాత యదాతథా పరిస్థితి. గోడ పక్కన నిలుస్తున్న ఆటోల్లో యువకులు కూర్చొని మందు తాగడం, గంజాయి సేవించడం నిత్యకృత్యమైనట్టు స్థానికులు చెబుతున్నారు. వీరికి పగలు, రాత్రి తేడా లేకుండా వైన్ ఎలా వస్తుందనేది తెలియదు. మరో విచిత్రం ఏంటంటే జ్ఞానాపురంలో వైన్‌షాపులు లేవు, ప్రజలు తిరుగుబాటు చేసి వైన్‌షాపులు తొలగింపజేశారు. అయినా మందు విచ్చల విడిగా దొరుకుతుంది. కంచరపాలెం పోలీసులకు మందు విక్రయిస్తున్న వారి జాబితా తెలుసు అనే ఆరోపణలు స్థానికులు చేస్తున్నారు. అనధికార మందు విక్రయాలు నియంత్రించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. రాత్రి 11 గంటల నుంచి తెల్లారి 3 గంటల దాకా కుర్రకారు పెద్ద అరుపులతో గోల చేస్తున్నట్టు స్థానికులకు నిద్ర పట్టడం లేదని చెబుతున్నారు. మాన్యువల్ వీది, సాలివీది చర్చి గేటు వద్ద, సెబాస్టియన్ కాలనీ నుంచి గెడ్డ వీది వరకు 13 సంవత్సరాల పిల్లల నుంచి 25 ఏళ్ళ వయస్సు వారు ఆటోల్లో కూర్చుని సెల్ గేమ్‌లు ఆడటం, వైన్ తాగడం, గంజాయి సేవించడం నిత్యం జరుగుతునే ఉంది. స్థానిక పెద్దలు కూడా వీరిని నియంత్రించే పరిస్థితి లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై తాగిన మైకంలో వీరు మకుమ్మడి దాడికి తెగబడుతున్నట్టు స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాలన్నీ పోలీసులకు తెలియనివి కాదు, కాని నిర్లక్ష్యం తాండవిస్తోంది. విజల్ వేసుకుని రావడంతో యువకులు పారిపోతున్నారు. పది నిముషాలు హడావుడి చేస్తున్న పోలీసులు రాత్రంత కనిపించడం లేదు. దీంతో యువకులు దర్జాగా విందు, మందు పార్టీలు నడి రోడ్లపై కానిస్తున్నారు. ఇక స్థానికేతరులు కూడా బారీగా ఈ గ్రామంలో అద్దెలకు దిగడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. స్థానిక గుడికి వెళ్ళే మహిళలు యువకుల చేష్టలకు ఇబ్బంది పడుతున్నా ప్రశ్నించలేకున్నారు. చిన్న అమ్మాయిలు కూడా అబ్బాయిలతో చెట్టాపట్టాలేసుకుంటూ తిరుగుతున్నారు. మందు మైకంలో జరగరాని సమస్యలు ఏర్పడితే పరిస్థితి విషమించే అవకాశాలు ఉన్నాయి. పిల్లలు రాత్రి 9 గంటలు దాటినా ఇళ్ళకు రాకపోతే వారిని ప్రశ్నించలేక మిన్నకుంటున్నట్టు తెలుస్తుంది. పేరెంట్స్‌పై కూడా కొంతమంది యువకులు తిరుగుబాటు చేయడంతో పేరెంట్స్ కూడా పిల్లలు ఎలాపోతే పోనీ అనే ధోరిణితో వ్యవహరించడంతో పరిస్థితి అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే కొంతకాలానికి మహిళలు ఇళ్ళ నుంచి బయటకు వచ్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. ఈ తరహా ఆకతాయిల బెడద పడలేక అనేక మంది స్థానికులు జ్ఞానాపురం విడిచి వెళ్ళిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఆకతాయిల బెడదనుంచి రక్షణ కల్పించి రాత్రి 9 గంటల తర్వాత యువకులు రోడ్లపై లేకుండా నియంత్రించాల్సిన అవసరం వుంది.

## ఎస్ఎస్ఎన్ నగర్‌లో గెడ్డల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, జూలై 21, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13 వ వార్డు ఎస్ఎస్ఎన్ నగర్‌లో మంగళవారం గెడ్డల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 48 లక్షల జీవీఎంసీ నిధులతో గెడ్డల ఆధునీకరణ(ఎస్ డబ్ల్యు డ్రైన్) పనులకు శ్రీకారం చుట్టామని, గెడ్డలకు ఇరువైపున చెట్లను నాటాలని అలాగే రామకృష్ణాపురం, శ్రీకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్ గ్రామాల మూడసర్లోవ రెవెన్యూ సర్వేనెంబర్ 26 వాటర్ జోన్లో కావడంతో వాళ్లకు చంద్రన్న పట్టాలు ఇవ్వడం జరగలేదని, అతి కొద్ది రోజుల్లోనే వారికి కూడా చంద్రన్న పట్టాలు మంజూరు చేసి ఆస్తి హక్కు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్క్స్ ఈఇ గంగాధర్, వార్డ్ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత, విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పోత్రకాండ ధర్మారావు, వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 14న పాయకరావుపేటకు సీఎం చంద్రబాబు రాక

### ఏర్పాట్లను పరిశీలించిన పాయకరావుపేట నాయకులు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల సందర్భంగా వచ్చే నెల 14న నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు జలహారతి నిర్వహించ నున్న పాయకరావుపేట దుర్గ కాలనీ సమీప ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై నాయకులు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో మేలు చేసే చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ తోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## ఆపదలో 'శక్తి యాప్' రక్షణ కవచం : దువ్వాడ ఎస్ఐ వెంకటలక్ష్మి

గాజువాక,జూలై 21,ప్రభాతవార్త



ఆపత్కాలంలో ఉన్న మహిళలు, యువతులకు 'శక్తి యాప్' రక్షణ కవచంలా నిలుస్తుందని దువ్వాడ ఎస్ఐ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో దువ్వాడ రైల్వేస్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యార్థినులు, మహిళలకు రక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. ఆకతాయిల వేధింపులు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి శక్తి యాప్, వాట్సాప్ నంబర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పని ప్రదేశాల్లో ఇబ్బందులు ఎదురైతే చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. ఆన్‌లైన్, సోషల్ మీడియా పరిచయాలతో అపరిచితులకు దగ్గరై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. శక్తి టీమ్ ఏఎస్ఐ వినయ్, హేమసుందర్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధుల వ్యాప్తి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి

పీఎంపాలెం, ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు బుచ్చిరాజుపాలెం, లక్ష్మి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది. బుచ్చిరాజుపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వారు విధుల గైర్హాజరు అవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైద్యాధికారికి వేతనంలో ఒక రోజు కోత విధించమని వెంటనే సంబంధిత ప్రోగ్రాం అధికారి డిపిఎంఒ వారిని ఆదేశించారు. ఇ.హెచ్.ఆర్., అభ ఐడి రిజిస్ట్రేషన్, ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా హాస్పిటల్ సేవలు అందుతున్నవి లేనివి తెలుసుకొనుట పబ్లిక్ పెర్సప్షన్, కె.పి.ఐ. ఇండికేటర్స్, ఆర్.బి.ఎస్.కె సేవలు, ఓపి, ఐపి సేవలు, ల్యాబ్ టెస్టులు, మందులు లభ్యత, ఎఫ్.ఆర్.ఎస్. హాజరు మొదలగు విషయాల గురించి సమీక్ష నిర్వహించారు. రోజు వారీ ముఖ ఆధారిత హాజరు ఇక పై ప్రతి రోజు జిల్లా కార్యాలయం నుండి పర్యవేక్షణ జరుగుతుంది అని సమయ పాలన పాటించని వారి పట్ల తీవ్ర మైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడం జరిగింది. కీటక జనిత వ్యాధుల వ్యాప్తి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని డ్రై డే ఫ్రైడే కార్యక్రమం ప్రభావితంగా అమలుచేయాలని ఆదేశించారు. ఇక పై డ్రై డే కార్యక్రమాల్ని క్షేత్ర స్థాయిలో జిల్లా వైద్యాధికారి, ప్రోగ్రాం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారని కార్యక్రమంలో లోపాలు గమనించిన యెడల సంబంధించిన సిబ్బందిపై చర్యలు తీస్కోబడునని హెచ్చరించడం జరిగింది. ఈ అసిస్టెంట్ మలేరియా అధికారి బి. నాగభూషణ రావు, మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 23లోగా ఓటర్ల జాబితా పెండింగ్ కేసులన్నీ పూర్తి చేయాలి

### ఏఈఆర్‌ఓలు, అదనపు ఏఈఆర్‌ఓలకు ఆదేశాలు -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి టి.నిశాంతి

పాడేరు,జూలై21,ప్రభాతవార్త:



ఓటర్ల జాబితా సవరణ, శుద్ధీకరణ ప్రక్రియలో భాగంగా నియోజకవర్గాల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను ఈ నెల 23వ తేదీ లోగా పూర్తిగా పరిష్క రించాలని అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు అదనపులను జిల్లా కలెక్టర్ టి.నిశాంతి ఆదేశించారు. ఓటర్ల జాబితా పారదర్శకతను పెంచేందుకు అధికారులు క్రింది అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. ఏఎస్‌డిడి లోపాలు (గైర్హాజరు, నివాస స్థలం మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్లు) ఏఎస్‌డి డి కేటగిరీ కింద నమోదు కాబడిన ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వేగవంతంగా ధృవీకరించి, అవసరమైన సవరణలను వెంటనే పూర్తి చేయాలి. డి ఎస్ ఈ కేసులు (ఒకే పోలికలు ఉన్న ఓటర్ల వివరాలు) ఒకే వ్యక్తి వివరాలు లేదా ఫోటోలతో వేర్వేరు చోట్ల నమోదైన కేసుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, సదరు దరఖాస్తులను త్వరితగతిన పునఃపరిశీలించి పరిష్కరించాలి.

**మ్యాపింగ్ లేని మరియు సాంకేతిక వ్యత్యాసాలు**

పోస్ట్-డ్రాఫ్ట్ నోటీసుల జారీని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు, మ్యాపింగ్ లేని ఓటర్ల వివరాలను, జాబితాలోని సాంకేతిక వ్యత్యాసాలను తక్షణమే సరిదిద్దాలి.

**గడువు తీవ్రత**

జులై 23వ తేదీ నాటికి ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై నియమావళి ప్రకారం చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలో నిర్ధారించిన మీటింగ్ మినిట్స్ అప్లోడ్ చేసేముందు అత్యంత జాగ్రత్తగా పరిశీలించి చేయవలెనని ఆదేశించడం జరిగింది.

## శ్రీ సంపత్ వినాయక స్వామి వారి వినాయక నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక అభిషేకం సేవా

విశాఖపట్నం, జూలై 21 ప్రభాతవార్త



ఆశిలమెట్ట కొలువైవున్న శ్రీ సంపత్ వినాయక స్వామి వారి వినాయక నవరాత్రుల సందర్భంగా పలు సేవలు కోసం నమోదు చేయించుకోవాలని ఆలయ ఈవో ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 14 నుండి 22 వరకు అతి వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించబడును. ఈ సందర్భంగా భక్తులు శ్రీ సంపత్ వినాయక స్వామి వారి కృపాకరుణా కటాక్షములు పొందు నిమిత్తం ప్రత్యేక అభిషేకం రుసుములు ఆలయ ఆవరణలో మధ్యాహ్నం గం 12.00 లనుండి ఆలయ ప్రధాన అర్చకులు పి.మోహన్ స్వామి వారిని సంప్రదించాలని తెలిపారు. వినాయక చవితి నాడు అనగా సెప్టెంబర్ 14 సోమవారం రోజున ప్రాతః కాలంలో గం 4.00 లనుండి సాముహిక మహా అభిషేకం నిర్వహించబడునని, ఆ తరువాత రోజులలో ఉదయం గం 7.00ల నుండి 15 మంది దంపతులు చొప్పున ప్రతి గంటకు 11.00 గంటల వరకు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవడమైనది. కావున ఆశక్తి గల భక్తులు ఈ సేవలో పాల్గొనుటకు తమ గోత్ర నామాలు మరియు ఏ తేదీలో పాల్గొనాలో తెలియజేసి రూ.2500 సేవా రుసుమును ఆలయ కార్యాలయములో చెల్లించి తగిన రశీదును పొందవలసినదిగా కోరారు. అభిషేకం పూజలో పాల్గొన్న దంపతులకు దేవస్థానం తరుపున పంచ, చీర మరియు ప్రసాదాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం.9491000712, 0891-2760740 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

## గాజువాకలో 'టీబీ ముక్త భారత్' అవగాహన సదస్సు

గాజువాక,జూలై 21,ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో ప్రజా రోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని, టీబీ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 66వ వార్డు అజీమాబాద్, శివాజీ నగర్ ప్రాంతాల్లో 'టీబీ ముక్త భారత్' అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు క్షయ (టీబీ) వ్యాధి లక్షణాలు, ముందస్తు జాగ్రత్తలపై నిపుణులు అవగాహన కల్పించారు. అనంతరం శిబిరానికి వచ్చిన ప్రజలకు ఉచితంగా చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 66వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రారంభంలోనే టీబీని గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, ముస్లిం మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి, వార్డు మాజీ అధ్యక్షుడు స్వర్ణపుడి సత్యనారాయణ, రమేష్, ఆర్పీ లీలారాణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, టిడిపి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, PILLA PADMA W/O PILLA NOOKA RAJU, previously called PILLA PADMAVATHI, R/O 16-38-19, KOTHA JALARIPETA, VISAKHAPATNAM, now changed my name from PILLA PADMAVATHI to PILLA PADMA. Hence forth I will be called as PILLA PADMA for all purposes.
(Ro.No.15869)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచీలలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరిననూ, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరిననూ, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా 30.07.2026 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్ర. | ఖాతా నెంబర్లు | ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| దువ్వాడ బ్రాంచ్ (13599), విశాఖపట్నం, ఫోన్: 99850 73194 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలిసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0013599 | | | |
| 1. | 164044609750 | కనపర్తి కార్తీక్, హెచ్ నెం.1-61-1, రామాలయం వీధి, పరవాడ, లంకెలపాలెం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా. | 15.4 గ్రాములు |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.30.07.2026 గురువారం రోజున మ॥ 12.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది.29.07.2026 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 99481 82222 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది: 22.07.2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

22-7Pg7exHMNWJQE.qxd:22-7Pg7exHMNWJQE.qxd 1/1/02 6:45 AM Page 1



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత

**• విజయనగరం జిల్లాలో అభివృద్ధికి రూ.28 కోట్లు నిధులు • అందుబాటులోకి విఎంఆర్‌డిఎ జోనల్ కార్యాలయం • విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్**



**విజయనగరం, జులై 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ సూచనలతో గ్రామీణ ప్రాంతాలను పట్టణాలుగా తీర్చిదిద్దటానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. మంగళవారం విజయనగరంలోని జోనల్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజాదర్బార్‌లో పాల్గొన్నారు.

### మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయం

ఎంఆర్‌డిఎ ఇప్పటివరకు పట్టణాల అభివృద్ధికి కీలక భూమిక పోషించిందని, ఐతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్ద పీట వేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధానంగా విఎంఆర్‌డిఎ పరిధిలోని నాలుగు మునిపాలిటీ లను బలోపేతం చేసేలా ఆయా ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగింద న్నారు ఇందులో భాగంగానే విజయనగరం జిల్లాలో విజయనగరం, నెల్లిమర్ల మున్సిపాలిటీ లకు గత రెండేళ్లలో ఇప్పటి వరకూ సుమారు రూ.28 కోట్లు నిధులు కేటాయించామని పేర్కొన్నారు. సీతం కళాశాల జెఎన్‌టియు మాస్టర్ ప్లాన్ రహదారిని సుమారు రూ.7.20 కోట్లతో 1.45కి.మీ పొడవున 80 అడుగుల వెడల్పుతో విస్తరణ చేపట్టామని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపాలిటీ రూపురేఖలు మారేలా నిధులు కేటాయించామని, ఇందులో భాగంగానే విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కోరిన మేరకు ఈ రెండేళ్లలో విజయనగరం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.16 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. గత ఏడాది విజయనగరంలో గాంధీ, పిఎస్‌ఆర్ పార్కులను అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.1 కోటి వరకు ఖర్చు చేశామని వివరించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, ఇప్పటి వరకు రూ.10 కోట్లను ఇచ్చాం. ఈ నిధులతో రహదారులు, కాలువలు, కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. అలానే మరో రూ.5 కోట్లు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాం. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కాగానే, రూ.5 కోట్లు విడుదల చేస్తామన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.4 కోట్ల వరకు కేటాయించటం జరిగిందనీ తెలిపారు.

### ఉడా పార్క్ తరహాలో అధునాతన సదుపాయాలతో మోడల్ పార్కు :

విఎంఆర్‌డిఎ ఆధ్వర్యంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నామని, విజయనగరంలో తగిన స్థలాలు కేటాయిస్తే విశాఖలోని ఉడా పార్క్ తరహాలో అధునాతన సదుపాయాలతో మోడల్ పార్కును అభివృద్ధి చేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి వస్తున్న వినతులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

### అందుబాటులోకి జోనల్ కార్యాలయం

విఎంఆర్‌డిఎ పరిధిలో ప్రజలు తమ వినతులు ఇవ్వటానికి విశాఖలోని ప్రధాన కార్యాలయం వరకు రానవసరం లేదని, జిల్లా ప్రజల సౌకర్యార్థం విజయనగరం ఆనంద గజపతి ఆడిటోరియం ఆవరణలో జోనల్ కార్యాలయం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజాదర్బార్ జరుగుతుందని, అందువల్ల ప్రజలు ఇక్కడే విఎంఆర్‌డిఎకి సంబంధించిన వినతులు ఇవ్వవచ్చన్నారు. కార్యాలయం పర్యవేక్షణ కోసం విశ్రాంతి ఆర్‌డిఓ మహేశ్వరరావును జిల్లా సమన్వయాధికారిగా నియమించామని, ఆయన ఈ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మన్యం జిల్లాకు రెండు కుంకీ ఏనుగులు

**• డి.సిఎం పవన్ ఆదేశాలతో గుచ్చిమి క్యాంపునకు తరలించేందుకు ఏర్పాట్లు • పలమనేరు శిబిరంలో అటవీ శాఖ అధికారుల సన్నాహాలు పూర్తి • ఒడిశా సరిహద్దు గ్రామాల ప్రజలకు అడవి ఏనుగుల బెడద నుంచి ఉపశమనం**



**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రెండు కుంకీ ఏనుగులను పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ముసలమడుగు క్యాంపు నుంచి వీటిని పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపుకి తరలించనున్నారు. పవన్ కళ్యాణ్ చొరవతో అడవి ఏనుగుల బెడదతో దీర్ఘకాలంగా పడుతున్న ఇబ్బందుల నుంచి పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ఉపశమనం కలగనుంది. ఉపముఖ్యమంత్రి సూచనతో రాష్ట్రంలోని నానియల్ ఏనుగుల శిబిరంలో ప్రత్యేక శిక్షణ పొందిన జయంత్ అనే కుంకీతో పాటు కర్ణాటక నుంచి తీసుకువచ్చిన అభిమన్యుని పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ అధికారులు సిద్ధం చేశారు. ఈ రెండూ.. మానవ– ఏనుగు సంఘర్షణ నియంత్రణ కార్యక్రమాల్లో అత్యంత అనుభవం కలిగిన కుంకీ ఏనుగులు. ఇటీవల కాలంలో అభిమన్యు, జయంత్ లు ఆరు మేజర్ ఆపరేషన్లలో భాగస్వామ్యమై విజయవంతంగా పూర్తి చేశాయి. ఇటీవల పలమనేరు సమీపంలో ఒంటరి మగ అడవి ఏనుగుని బంధించిన ఆపరేషన్ లో ఈ రెండు కుంకీలు అత్యంత కీలకంగా వ్యవహరించాయి. రెండింటి మధ్య సమన్వయం, ఆపరేషన్లలో పనితీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దులకు ఒడిశా రాష్ట్రం నుంచి అడవి ఏనుగుల గుంపులు పదే పదే తరలివస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో చొరబడి పంటలను నాశనం చేయడంతో పాటు గ్రామాల మీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. అడవుల విభజన, అటవీ ఆవరణ తగ్గడం, ఆహారం, నీటి కొరత తదితర సమస్యల కారణంగా తరచూ అడవి ఏనుగులు ఒడిశా సరిహద్దుల నుంచి మన్యం జిల్లాకి చెందిన గ్రామాల్లో చొరబడుతున్నాయి. మన్యం జిల్లాలో ఏనుగుల బెడద నివారణకు ఒడిశా ప్రభుత్వంతో చర్చించి, తిరిగి మళ్లించు చర్యలు చేపట్టడంతో పాటు ఆ రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులను కూడా తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. అంతకుముందు ముందు తక్షణ ఉపశమన చర్యల్లో భాగంగా మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న రెండు కుంకీలను పలమనేరు నుంచి గుచ్చిమి క్యాంపుకి తరలించాలని ఆదేశించారు. గుచ్చిమి క్యాంపు నుంచి ఈ రెండు కుంకీల సహాయంతో సమస్యాత్మక ప్రాంతాల్లో సంఘర్షణల నియంత్రణ చర్యలు చేపడతారు. వీటితోపాటు సోలార్ కంచెల నిర్మాణం, ఏనుగులను నిరోధించడంలో వీలుగా కందకాలు తవ్వడం, నీటి వనరుల అభివృద్ధి, ఏఐ ఆధారిత పర్య వేక్షణ, డ్రోన్ నిఘా, హనుమాన్ ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచి, సమస్య తీవ్రత ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లాంటి చర్యలు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అమలు చేయనున్నారు.

# శాకంబరి ఉత్సవ ఏర్పాట్లపై ఇఒ సమీక్ష



ఆషాడం సారె సమర్పించి దుర్గమ్మకి మొక్కుతున్న భక్తబృందాలు

**ఇంద్రకీలాద్రి, జులై 21 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ఈనెల 27 నుండి 29 వరకు మూడు రోజులపాటు నిర్వహించబోతున్న శాకంబరి ఉత్సవ ఏర్పాట్లపై ఇఓ వికె శీనా నాయక్ అధికారులతో మంగళవారం సమీక్షించారు. శాకంబరి ఉత్సవాలకు విస్తృతంగా భక్తులు వచ్చే అవకాశమున్నందున ఏర్పాట్లు పకడ్బంధీగా చేయాలని ఇఓ అధికారులను ఆదేశించారు.

**దుర్గమ్మకి ఆషాఢం సారె:** దుర్గమ్మకి మంగళవారం పలువురు మహిళా భక్తులు ఆషాఢం సారె సమర్పించారు. శ్రీ కనకదుర్గమ్మని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రికి 7 రోజు మంగళవారం తరలివచ్చారు. సాయంత్రం 5 గంటల వరకు 29 సారె బృందాలకు చెందిన 10,856 మంది భక్తులు సారె సమర్పణ చేశారు. వారికి భవానీ అనుగ్రహ దర్శన్ రూ.100లు క్యూ లైన్ దర్శనం మొత్తం సారె భక్తులకు కేటాయించారు.

**దుర్గమ్మ సేవలో దేవాదాయ ట్రిబ్యునల్ చైర్ పర్సన్:** దుర్గమ్మని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ట్రిబ్యునల్ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జిల్లా జడ్జి జస్టిస్ ఎ.భారతి మంగళవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. డిప్యూటీ ఈవో కిషోర్ కుమార్ వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# తమ్మినేని సీతారాం భూ అక్రమాలపై చర్యలుంటాయి: మంత్రి అనగాని

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత, ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారం భూ అక్రమాలపై తప్పకుండా చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు భూమిపై చట్టవిరుద్ధంగా వ్యవహరించిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో జరిగిన అన్ని అక్రమాలపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మంగళవారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడారు. వైసిపికి రాజకీయ స్వలాభం కోసమే అసత్య ఆరోపణలు చేస్తోందని మంత్రి అనగాని ధ్వజమెత్తారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సామాన్యుల ఇబ్బందులు తొలగించేవే ఆర్ఎస్కోలు అని వెల్లడించారు. ఇవి ప్రజలకు మేలు చేసేవే తప్ప.. వీటివల్ల ఏ ఒక్కరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్లను పిలిపించి మాట్లాడితే వారు కూడా దీనిపై సానుకూలంగా స్పందించారని అన్నారు. కొందరు, కొన్ని రాజకీయ పార్టీల నేతలు స్వార్థం కోసం వేసే ట్రాప్‌లో పడొద్దని కోరారు. రెవెన్యూ సంస్కరణల్లో భాగంగా ఆర్ఎస్కోలు ఓ నూతన సాంకేతిక విధానమని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# గీతం ఇంజనీరింగ్, సైన్స్ కోర్సులలో ప్రవేశాలు

**విశాఖపట్టణం, జులై 21 ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ (బి.టెక్, ఎమ్.టెక్), ఫార్మశీ (బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ), ఆర్కిటెక్చర్ (బి.ఆర్క్, ఎమ్.ఆర్క్), మేనేజ్‌మెంట్ (ఎంబిఎ, బిబిఎ, బికామ్), సైన్స్ (ఎమ్మెస్సీ, బిఎస్సీ, ఎమ్‌సిఎ, బిసిఎ), లా కోర్సులు, హ్యుమానిటీస్, నర్సింగ్, ఫిజియోథెరిపి మరియు పారామెడికల్ కోర్సులలో 202627 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతున్నాయని అడ్మిషన్ల డైరెక్టర్ ఎమ్.జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్ కోర్సులకు:** ఇంజనీరింగ్ కోర్సులతో పాటు బిఫార్మశీ, ఎమ్.ఫార్మశీ, బిఆర్క్, ఎమఆర్క్ కోర్సులలో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంటర్మీడియట్ సైన్స్ కోర్సులతో పూర్తి చేసిన విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విత్ కాగ్నిటివ్ సిస్టమ్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సులలో 4 సంవత్సరాల బిఎస్సీ(ఆనర్స్) కోర్సులు అడ్మిషన్ల డైరెక్టర్ తెలిపారు. అలాగే 3సంవత్సరాల బిసిఎ కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిజి స్థాయిలో అప్లైడ్ మేథ్స్, బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యులర్ బయాలజీ, డేటా సైన్స్, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్, మైక్రోబయాలజీ, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, ఫుడ్‌సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్సులలో 2 సంవత్సరాల ఎమ్మెస్సీ కోర్సులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వీటితో పాటు మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసిఎ) కోర్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య రంగంలో పెరుగుతున్న ఉపాది అవకాశాలను దృష్టిలో ఉంచుకుని విశాఖ ప్రాంగణంలో బిఎస్సీ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, బిఎస్సీ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజియోథెరిపి, నర్సింగ్ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

**కామర్స్ , మేనేజ్‌మెంట్ కోర్సులు:** మేనేజ్‌మెంట్ విద్య పట్ల ఆసక్తి గల విద్యార్థులకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా యుజి స్థాయిలో బికామ్, బిబిఎ (బిజినెస్ ఎనలిటిక్స్) బిబిఎ (ఫైనాన్సియల్ మార్కెట్స్), జనరల్ బిబిఎ కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. పిజి స్థాయిలో ఎంబిఎ కోర్సుతో పాటు వైద్య ఆరోగ్య రంగంలో నిపుణులకు పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్, అకాడమి ఆఫ్ హస్పటల్ మేనేజ్‌మెంట్‌తో సంయుక్తంగా ఎంబిఎ హస్పిటల్ అండ్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కోర్సులలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్టును దేశ వ్యాప్తంగా 12 రాష్ట్రాలలో ఎంపిక చేసిన 42 పట్టణాలలో జులై 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం అడ్మిషన్ల డైరెక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. దీనికి సంబంధించి గ్యాట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోదలచినవారు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్‌ను పరిశీలించ వచ్చునన్నారు. ఈ కోర్సులలో ప్రవేశానికి జులై 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని గీతం అడ్మిషన్ల డైరెక్టర్ ఎమ్.జగదీష్ సూచించారు.

# చాట్ల వాసు హత్య కేసులో ముద్దాయి అరెస్టు

**కావలి(నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం, తాగేటివారిపాలెం గ్రామానికి చెందిన చాట్ల వాసు హత్య కేసులో 4వ ముద్దాయి అయిన కావలి రూరల్ మండలం, గౌరవరం గ్రామానికి చెందిన దేవరపల్లి నవీన్‌ను మంగళవారం డిఎస్‌పి వి.వి.రమణ కుమార్ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని కావలి రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు.

# జెన్‌కో ఎండి నాగలక్ష్మికి అదనపు బాధ్యతలు

**విజయవాడ, జులై 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి జెన్‌కో ఎండీ నాగలక్ష్మికి రెండు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎపి ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఎపి ఎనర్జీ ఎఫిషియన్సీ మిషన్ సిఇఒగా అదనపు బాధ్యతలిచ్చారు. ఆ మేరకు ఇంధన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నాగలక్ష్మి ఈ బాధ్యతలను తక్షణం చేపట్టాల్సి ఉంటుంది.

# ఆ ద్రోహులకు పార్టీలోకి మళ్లీ నో ఎంట్రీ: మమత

**కోల్‌కతా, జులై 21:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతాబెనరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పార్టీని వీడి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదని ఆమె స్పష్టంచేశారు. అదే సమయంలో రాష్ట్రంలో బీజేపీని ఎదుర్కొనేందుకు ఇండియా కూటమిలోని పక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. లౌకిక వాదాన్ని, సమాఖ్య స్ఫూర్తిని, ప్రజా సంక్షేమ పాలనను కాపాడుకోవడానికి ప్రతిపక్షాల ఐక్యత ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. విపక్ష కూటమిలోని పార్టీలు విభేదాలను పక్కనపెట్టి ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్టీని వీడిన ద్రోహులను ఎప్పటికీ తిరిగి చేర్చుకోబోమని, ఈ విషయంలో తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టంచేశారు. పార్టీని వీడుతున్న వారికి నేను ఒక్కటే చెబుతున్నా. బీజేపీకి మద్దతుగా నిలవాలనుకుంటే నేరుగా ఆ పార్టీలోనే చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ చేస్తున్నా. ఎంత ఎక్కువమంది వెళ్లిపోతే నాకు అంత సంతోషం అని పేర్కొన్నారు.

# సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించడమే లక్ష్యం

**• సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**



**పొదలకూరు (నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త:** పొదలకూరు మండల అభివృద్ధి జరిగిందే మా హయాంలో ఎన్టీఆర్ నాయకత్వంలో పనిచేసే అవకాశం లభించడం నాఅదృష్టం అమ్మవారిపాళెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది పొదలకూరు మండలం అమ్మవారి పాళెంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మొదట ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మీయ్య నాయుడుతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ మోటారు సైకిల్ ర్యాలీతో సోమిరెడ్డికి ఘన స్వాగతం పలికిన అమ్మవారిపాళెం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమిరెడ్డి కామెంట్స్ సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్..

ప్రజా సంక్షేమం విషయంలో దేశంలో ఎవరికీ రాని ఆలోచనలు ఆయనకు వచ్చాయి పింఛన్లు, పక్కా ఇల్లు, రూ.2కే కిలో బియ్యం, రైతులకు హార్స్ పవర్ విద్యుత్ రూ.50కి వంటి కీలక పథకాలకు శ్రీకారం చుట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందిమండల వ్యవస్థను తేవడంతో పాటు సింగిల్ విండో సొసైటీలతో రైతుబాంధవుడిగా నిలిచారు పెద్దాయన ఎన్టీఆర్ పుణ్యం, అప్పటి మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక చొరవతో మన జిల్లాకు 146 టీఎంసీల సామర్థం కలిగిన సోమశిల, కండలేరు జలాశ యాలు ఏర్పడ్డాయిఎన్టీఆర్ నాయకత్వంలో సెంట్రల్ బ్యాంకు చైర్మన్‌గా, టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మె ల్యేగా పనిచేసే అవకాశం నాకు లభించిందితోడేరు రెడ్డి పర్సనాలిటీ చూసి పొదలకూరు మండల ప్రజలు ఆయనకు ఓట్లు గుద్దేస్తున్నారు. కానీ మొదటి నుంచి ఆయన చేసేవి దుర్మార్గాలే అత్తగారి ఊరు వావిలేటిపాడులో దళితుల భూములు ఆక్రమించారు. ఆ పక్కనే విశ్రాంత ఉద్యోగుల స్థలా లను చెరపట్టేశాడు జెడ్పీ చైర్ పర్సన్ గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పదవులు అనుభవించి పొదలకూరు మండలానికి చేసింది శూన్యం చేసిందేమీ లేకపోగా, గతంలో మేం చేపట్టిన ప్రాజెక్టులపై కక్షకట్టి అర్థంతరంగా ఆపేశాడుఈ ప్రాంత ప్రజల పాతికేళ్ల కల అయిన సోమశిల దక్షిణ కాలువను 201419 మధ్య సాకారం చేశాం...2019లో నేను ఓడిపోగానే ఆ కాలువ పనులను అడ్డుకున్నారు సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులను పూర్తి చేసి మిగిలిన గ్రామాలకు కూడా నీరు అందిస్తా గంటా రమణయ్య ఆశీస్సులతో కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయించే బాధ్యత నాది ఎవరు ఎంతకాలం బతుకుతామో తెలియదు..బతికిన కొంత కాలమైనా ప్రజలకు సేవ చేసి మంచి అనిపించుకోవాలి.

# నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం అండ



గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**గూడూరు, (నెల్లూరు), జులై 21 ప్రభాతవార్త :** నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలకి స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని రాబోయే రోజుల్లో గూడూరు నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యూ మహిళా కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. ఎంపికైన వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ కంపెనీలు ఏర్పాటు చేసే వారికి స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని తెలియజేస్తున్నామని నియోజకవర్గంలో క్రిస్ సిటీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అలాగే భారీ ఫర్నిచర్ పరిశ్రమ త్వరలో ప్రారంభం కానుంది అని ఇంకా అనేక పరిశ్రమలు వస్తాయని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జాబు క్యాలెండర్ కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని అనేకమంది డీఎస్సీ చదివిన వారికి టీచర్ పోస్టులు ఇవ్వడం జరిగిందని వీటిని రద్దు చేయాలని ప్రతిపక్ష వైసిపి పార్టీ కోర్టుకు వెళ్లిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అని గత వైసిపి ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని దీనిపై ఉద్యోగాలు పొందిన వారందరూ నిరసన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీం, వెంకటేశ్వరరాజు, వాటంబేడు హరి కుమార్, రవీంద్ర రెడ్డి, చిన్నా వైయస్సార్, ముమ్మడి వెంకటేశ్వర్లు, హనుమంత రావు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ కేసులో సిపి, డిజిపి అసలు నిందితులు

**• ఎసిపిపై కూడా విచారణ జరిపించాలి • వైసిపి(జనరల్ సెక్రటరీ) న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి ప్రైవేటు కేసు దాఖలు**



**విజయవాడ (కార్పొరేషన్), జులై 21 ప్రభాతవార్త:** విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో లాకప్‌డెత్‌కు గురైన గాదె సాయికృష్ణకు సంబంధించి రాష్ట్ర డిజిపి, విజయవాడ సిపిలతో పాటు ఎసిపిలను నిందితులుగా చేర్చాలని పేర్కొంటూ న్యాయవాది, వైసిపి పార్టీ జనరల్ సెక్రటరీ(లీగల్ వ్యవహారాలు) పొన్నవోలు సుధాకరరెడ్డి తదితరులు విజయవాడ కోర్టులో మంగళవారం పిటీషన్‌ను దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గాదె సాయికృష్ణ లాకప్‌డెత్ వ్యవహారంలో అసలు నేరస్థులు క్రింది స్థాయి పోలీసులు మాత్రమే కాదని, ఉన్నతాధికారులైన అప్పటి డిజిపి హారీష్‌కుమార్ గుప్తా, సిపి రాజశేఖరబాబు, ఎసిపి మానసలు ప్రధాన కుట్రదారులన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని తమ అబద్ధాలతో ఈ సీనియర్ ఐపిఎస్ అధికారులు బురిడీ కొట్టించారని వీరిని ఎ–1, ఎ–2, ఎ–3లుగా కేసులో చేర్చాలని పేర్కొన్నట్లు తెలిపారు. బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 233 క్రింద విజయవాడ కోర్టులో క్రిమినల్ పిటీషన్‌ను దాఖలు చేసామని ఆయన వెల్లడించారు. కూటమి పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తోందని, రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పూర్తిగా పక్కన పెట్టారన్నారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహనరెడ్డి సాయికృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన తర్వాతే పోలీసు వ్యవస్థలో కదలిక వచ్చిందన్నారు. ఉన్నతాధికారులను కాపాడేందుకు ప్రభుత్వం వేసిన సిట్ ఒక కంటితుడుపు చర్య అన్నారు. చట్టం ముందు ఎవరూ అతీతులు కాదని, ఈ ఘటనపై సిబిఐ విచారణ చేపట్టి, బాధ్యులైన ఐపిఎస్‌లకు మూడేళ్ళ నుండి ఐదేళ్ళ వరకు జైలు శిక్ష పడే వరకు వైఎస్సార్‌సిపి న్యాయపోరాటం ఆపదని ఆయన స్పష్టం చేశారు.

**భాధితులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు:** హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటీషన్ అడిషనల్ అఫిడవిట్‌లను భాధితులను వివిధ మార్గాల ద్వారా విత్‌డ్రా చేయించారని పొన్నవోలు సుధాకరరెడ్డి పేర్కొన్నారు. అందుకే మా పార్టీ ఎంపీ ఎం.గురుమూర్తి చొరవతో సామాజిక భాధ్యతగా మంగళవారం ప్రైవేటు కేసును దాఖలు చేశామన్నారు. కోర్టులో గంటన్నర పాటు సుదీర్ఘ వాదనలు దీనిపై వినిపించామని, హైకోర్టులో కూడా దర్యాప్తు ట్రాన్స్‌ఫర్‌పై విచారణ జరుగుతోందన్నారు.

ఈ కేసులో ఎంతటి ఉన్నతాధి .కారులున్నా వదిలిపెట్టేది లేదని, చివరి వరకు పోరాడతామని పొన్నవోలు సుధాకరరెడ్డి తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు మల్లసాని మనోహారరెడ్డి, జల్ల సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు ఒగ్గు గవాస్కర్‌లు పాల్గొన్నారు.

# ప్రేమ వ్యవహారమైతే ఒకరిపైనే చర్యలు సరికాదు

**ట్రైనీ ఐపిఎస్ ఉదయ్‌కృష్ణారెడ్డి ఉదంతంపై మాజీ డిజి నాగేశ్వరరావు వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జులై 21, ప్రభాతవార్త:** జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న ఐపిఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఉదంతంపై విశ్రాంత ఐపిఎస్ అధికారి సిబిఐ మాజీ తాత్కాలిక డైరక్టర్ మన్నెం నాగేశ్వరరావు ఎక్స్ వేదికగా మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన వెనుక ప్రేమ వ్యవహారం వుంటే కేవలం ఉదయ్ కృష్ణారెడ్డిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సరికాదని ఆయన తెలిపారు. ఈ ఉదంతంలో ట్రై నీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై నమోదైన ఎఫ్ఐఆర్ కారణంగా అతన్ని వెంటనే సస్పెండ్ చేయడం అనేక ప్రశ్నలను లేవనెత్తేలా వుందని నాగే శ్వర రావు తెలిపారు. ప్రేమ బంధం విఫలమైతే దానిని క్రిమినల్ కేసుగా మార్చవద్దని ఆయన పోలీసులకు సూచించారు.

ఈ కేసులో నిస్పక్ష పాతంగా విచారణ జరగాలని, పరస్పర అంగీకారంతో సంబంధం వుంటే ఇద్దరికి సమానంగా క్రమశిక్షణా చర్యలు వుండాలని ఆయన పేర్కొన్నా రు. ఒకరిపై చర్యలు తీసుకుని మరొకరిని నిరపరాధిగా చూడడం సరైంది కాదని ఆయన తెలిపారు. ఈ కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిపై విధించిన సస్పెన్షన్‌పై పునసమీక్షించాలని కేంద్ర హోం శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసు విచారణ పూర్తయ్యే వరకు ఉదయ్ కృష్ణారెడ్డి శిక్షణ కొన సాగేలా చూడాలని ఆయన కోరారు. ఐపిఎస్ అధికారులకు శిక్షణ ఇచ్చే జాతీయ పోలీసు అకాడమిలో వెలుగు చూసిన ఈ ఘటనపై సమగ్ర వి చారణ చేయాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్‌తో పాటు తెలంగాణ డిజిపికి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి పోలీసు శాఖలో ఒక కానిస్టేబుల్ నుంచి తన ప్రయాణం మొదలుపెట్టి ప్రతిష్టాత్మకమైన ఐపిఎస్ అందుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడని, ఈ విషయంలో ఎ పి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెంది న నాగేశ్వరరావు 1986 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఒడిషా కేడర్‌లో సుధీర్ఘ కాలం పనిచేసి కేంద్ర సర్వీసులోనూ సేవలందించారు. ఈ క్రమంలో నే 2018 అక్టోబర్ నుంచి 2019 ఫిబ్రవరి నెల వరకు సిబిఐ తాత్కాలిక డైరక్టర్‌గా పనిచేశారు.

### హైకోర్టును ఆశ్రయించిన ఉదయ్ కృష్ణారెడ్డి..

ఇదిలావుండగా తనపై నమోదైన నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టి వేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి హైకోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశాడు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరగనుంది. అకాడమిలో తమ వాడికి న్యాయం జరగకుంటే కోర్టులో దీనిపై తేల్చుకుంటామని ఉదయ్ కృష్ణారెడ్డి కుటుంబీకులు ఇప్పటికే వెల్లడించడం తెలిసిందే. ఈ విషయాన్ని అతని సోదరుడు ప్రణయ్ కృష్ణా రెడ్డి మీడియాకు వెల్లడించడం గమనార్హం. మరోవైపు ఉదయ్ కృష్ణారెడ్డి ఇంకా ఆసుపత్రిలోనే వున్నట్లు తెలిసింది. అతను ఆసుపత్రి నుంచి డి శ్చార్జి అయితే విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇదే కేసుకు సంబంధించి అత్తాపూర్ పోలీసులు పో లీసు అకాడమిని సందర్శించి అక్కడి అధికారులతో మాట్లాడి ఈ ఘటనపై వివరాలు సేకరించడంతో పాటు సిసిటివి ఫుటేజిలను స్వాధీనం చేసుకున్నారు.

22skl13:22skl13.qxd 21-07-2026 21:15 Page 1



## షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైన సంస్కారభారతి విద్యార్థి

**సోంపేట, జూలై 21, ప్రభాతవార్త :**



సోంపేట పట్టణంలో గల సంస్కార భారతి హైస్కూల్ విద్యార్థి పురోహిత్ హర్షిత్ కుమార్ మదన్‌లాల్ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 585 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులు నగదు పురస్కారం, మెరిట్ పత్రం, మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని మరియు వారి తల్లిదండ్రులను కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, డైరెక్టర్ నిమ్మన లీలారాణి, ఏవో, ప్రధానోపాధ్యాయులు భీమారావు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

## క్వాంటం కంప్యూటింగ్‌పై పుస్తకం ఆవిష్కరణ

**టెక్కలి, జూలై 21, ప్రభాతవార్త :**




టెక్కలి సమీపంలోని ఐతం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అనుబంధ విభాగం అధ్యాపకులు ఎన్.సాయి కిరణ్, బి.రవితేజ సంయుక్తంగా రచించిన 'ప్రాక్టికల్ క్వాంటం అల్గారిథమ్స్ అండ్ కంప్యూటింగ్ సిస్టమ్స్' పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటం కంప్యూటింగ్ భవిష్యత్ సాంకేతిక రంగానికి కీలకంగా మారుతోందన్నారు. ఈ గ్రంథంలో క్వాంటం కంప్యూటింగ్ పునాదులు, క్యూబిట్లు, క్వాం టం అల్గారిథమ్‌లు, క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థలు, వాటి అనువర్తనాలు, భవిష్యత్ అవకాశాలను సుల భమైన శైలిలో వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌వోడీ డాక్టర్ ఎం.వి.బి.చంద్రశేఖర్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని రచయితలను అభినందించారు.

## క్షతగాత్రుని వైద్యానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం

**టెక్కలి, జూలై 21, ప్రభాతవార్త :**



నందిగాంలో నివసిస్తున్న సకలాభక్తుల రంజిత్ పలాసలో ఒక షాప్‌లో పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. ఇటీవల టెక్కలి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలును పోగొట్టుకొని మంచానికే పరిమితమయ్యాడు. వీళ్లది చాలా బీద కుటుంబం అని, మందులు కొనుక్కోడానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వాళ్ళు వెంటనే స్పందించి బాధితుని భార్య స్వాతికి సోమవారం 15000 రూపాయలు మందుల ఖర్చు నిమిత్తం అందజేసినట్లు అభయం సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయం చేయడానికి ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు, సెక్రెటరీ లాడె కామేశ్వరరావు, సంఘ సభ్యులు యన్.సింహాచలం, పిల్లల రమేష్, అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణాచారి, మూగి దుర్గారావు, ఎస్.శ్రీధర్, జె.శశిభూషణరావు పాల్గొన్నారు.

## పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

**కంచిలి, జూలై 21, ప్రభాతవార్త :**



మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోకర్ణపు రంలో చదువుతున్న విద్యార్థులు బడ్డీ అనిల్, బడ్డీ శంకర్ తరచుగా పాఠశాలకు హాజరు కానందున వారిని గుర్తించి విద్యార్థులను వారి తల్లి దండ్రులను కౌన్సిలింగ్ ఇచ్చుటకు జిల్లా చైల్డ్ లేబర్ కోఆర్డినేటర్ కె.శివాజీ, మండల విద్యాశాఖధికారి 2 కుంబి చిట్టిబాబు మంగళవారం విద్యార్థులు సొంత గ్రామమైన చొట్రాయిపురం గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి మరల వారిని తిరిగి పాఠశాలకు రెగ్యులర్ వెళ్ళుటకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖ అధికారి2 కుంబి చిట్టిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. స్థానిక చోట్రాయిపురం ఎంపీపీ పాఠశాలను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును, రుచిని పరిశీలించి ఇంకా రుచికరంగా ఉండాలని వంట నిర్వహుకులను సూచించారు. సిఆరఎంటి యారాడి దీనబంధు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లింగమూర్తి పాల్గొన్నారు.

## నెలాఖరులోగా పంటల బీమా చెల్లించాలి : ఏవో

**ఆముదాలవలస, జూలై 21, (ప్రభాతవార్త):**



రైతులందరూ వరి పంట ఇన్సూరెన్స్ కోసం ప్రీమియం చెల్లించాలి, ప్రధాన మంత్రి ఫసల్ భీమాలో రైతులందరూ నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకులో ప్రీమియం చెల్లించాలి. అలాగే రుణాలు తీసుకొని(నాన్ లోనే) రైతులు బ్యాంకు ద్వారా గానీ, సి ఎస్ సి సెంటర్లు ద్వారా గానీ, సచివాలయం సి ఎస్ సి సెంటర్ ద్వారా గానీ లేదా స్వంతంగా ఎన్ఎన్‌సిఐపిలో గానీ నమోదు చేసుకోవాలని వివరించారు. రైతులు ప్రీమియం చెల్లించేటప్పుడు స్వయంగా పంట మరియు విత్తిన ధృవీకరణపత్రంపై సంతకం చేసి పోర్టల్‌లో అప్లోడ్ చెయ్యాలన్నారు. వరి పంటకు ఎకరాకు చెల్లించాల్సిన ప్రీమియం రూ. 160/-. వరి ప్రీమియం చెల్లించుటకు ఆగస్టు 15 ఆఖరు తేదీ అన్నారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ.66/- జూలై నెలాఖరులోగా చెల్లించాలన్నారు.

## జల సంరక్షణ పనులలో దేశంలోనే జిల్లాకు రెండో స్థానం

**వీరఘట్టం, జూలై 21, ప్రభాతవార్త :**



జల సంరక్షణ పనులు చేయటంలో దేశంలోనే పార్వతీపురం మన్యం జిల్లాకు రెండవ స్థానం లభించిందని జల సంచయ్ జన భగీదరి సెంట్రల్ నోడల్ అధికారి వి.సుగుణాకరరావు అన్నారు. మంగళవారం ఆడారు పంచాయతీలో చేబియ్యమ్మవలస, బొడ్లపాడు, పివిఆర్ పురం, చిదిమి, నడుకూరు, చినగోర కాలనీలలో ఎన్ఆర్ ఈజీఎస్‌లో భాగంగా చేపట్టిన పలు పనులను ఆయన స్వయంగా పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి పనుల్లో చేపట్టిన పలు రకాల జల సంరక్షణ పనులలో బాగంగా కాలువలు, చెరువులు, సోక్ పిట్స్ పనులను ఆయన స్వయంగా తనిఖీలు నిర్వహించారు. పది లక్షలకు పైగా పనులను చేపట్టి దేశంలోనే ఈ జిల్లా అగ్రగామిగా నిలిచిందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఏపీడి జి.శ్రీహరిరావు, ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏపీఓ జి.సత్యమునాయుడుతోపాటు ఈసీ, టిఏ,ఎఫఏలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దృష్టికి గిరిజన సమస్యలు

**సీతంపేట, జూలై 21, ప్రభాతవార్త :**



స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దృష్టికి గిరిజన సమస్యలను తీసుకువెళ్లడం జరిగిందని జనసేన నాయకులు ఇమరక పవన్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక జనసేన మండల కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయుట, జీవో నెంబర్-3కు బదులుగా కొత్తచట్టం తీసుకురావడం, ఐటీడీఏ, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ శాఖలలో స్థానిక గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలని, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న గిరిజన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి క్రమబద్ధీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణకు లిఖిత పూర్వకంగా ఇవ్వటం జరిగిందన్నారు. కార్యక్రమంలో నిమ్మక చంద్రశేఖర్, మురళి, కుండంగి శ్రీకాంత్, నిమ్మక ఉపేంద్ర, జనసేన కోటి, ఉమ, విశ్వనాథ్. తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సంతబొమ్మాళి, జూలై 21, ప్రభాతవార్త :**



జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కొల్లిపాడులో బదిలీపై స్థానిక పాఠశాల నుండి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఎంటిఎస్ (మినిమం టైంస్కేల్) ఉపాధ్యాయులు పైడి వెంకటరావు మాస్టారు లక్కోజి లక్ష్మణరావులకు మంగళవారం ఘన సన్మానం జరిగింది. సుమారు సంవత్సర కాలం పాటు ఈ పాఠశాలలో తమ సర్వీసులు చాలా చక్కగా నిర్వహించినందుకు గాను వారి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం మా అదృష్టమని సన్మాన గ్రహీతలు తెలియజేశారు. మంచి ఉపాధ్యాయులును ఈ విధంగా గౌరవించుకోవడం మాకు ఎంతో గర్వంగా ఉందని పాఠశాల హెచఎం ఉపాధ్యాయ బృందం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రామారావు, కె.సత్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు, పి.ధనుంజయ్ కుమార్, ఎస్.బాలరాజు, ఎన్.రామచంద్రరావు, ఎస్.లావణ్య మేడం, పీడీలు శ్రీనివాసరావు, డి.శంకర్ మాస్టర్, జి.మోహన్ రెడ్డి, పి.తవిటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే'

**కంచిలి, జూలై 21, ప్రభాతవార్త :**



కంచిలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో మంగళవారం 'ఫ్రెషర్స్ డే' వేడుకలు అత్యంత ఉత్సాహపూరితమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నూతనంగా చేరిన విద్యార్థులకు పాత విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా జిల్లా సమన్వయ అధికారి యశోద హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'గురుకులాల్లో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను, నాణ్యమైన వసతులను అందిస్తోంది. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని, బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి' అని పిలుపునిచ్చారు. వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ రమణయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైడేపై అవగాహన

**టెక్కలి, జూలై 21, ప్రభాతవార్త :**



టెక్కలి గ్రామ పంచాయతీ పరిధిలో సంస్థల డ్రైడే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌ను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, టెక్కలి ఎం.రేణుక ఆధ్వర్యంలో పరిశీలించారు. సదరు పర్యవేక్షణలో ప్రయాణికులు వినియోగిస్తున్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, రక్షిత నీటిని అందించాలని, బస్టాండ్ ముందున్న లోతట్టు ప్రాంతాలలో వర్షం నీటి నిల్వలను తొలగించుటకు స్టోన్ క్రషర్‌ను వేయవలసిందిగా డిపో యాజమాన్యానికి సూచించారు. తదుపరి పట్టణంలో ఉన్న ఆర్వో ప్లాంట్లను పరిశీలించి పాత బాటిల్స్ స్థానంలో నూతన వాటర్ బాటిల్స్‌ను వినియోగించాలని, నీటి నాణ్యత పరీక్షలు జరిపిన తదుపరి రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో కె.సింహాద్రి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం శక్తి సంఘాలకి మన డబ్బులు మన లెక్కలపై అవగాహన ఉండాలి

**ఇచ్ఛాపురం, జూలై 21, ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధి బెల్లుపడలో 'మన డబ్బులు-మన లెక్కలు' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి హాజరయ్యారు. ఆశి ధర్మరాజురెడ్డి, రెయ్యి జానకీరామ్ రెడ్డి, ఆర్పీలు సివో బాలరాజు పాల్గొన్నారు. శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక విషయాలపై పూర్తి అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లోనూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దార్శనిక నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం మహిళా సాధికారత సంక్షేమం కోసమే పరితపిస్తున్నారని కొనియాడారు. మహిళలు అన్ని విధాలా అభివృద్ధి చెంది స్వశక్తితో నిలబడాలన్నదే సీఎం సంకల్పమని, కుటుంబ అభివృద్ధిలోనూ, సమాజ నిర్మాణంలోనూ మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. 7, 8 వార్డుల మన డబ్బులు మన లెక్కలు అవగాహన సదస్సు ఆర్పీలు బి.పద్మ, పి.భాను, ఎన్.ఉషల ఆధ్వర్యంలో జరిగింది. వార్డు ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాసరెడ్డి జనసేన ఇన్‌చార్జ్ రుక్మంగధర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. 15వ వార్డులో డ్వాక్రా సంఘాల మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నందిగామ కోటేశ్వర రావు, మాజీ కౌన్సిలర్ నందిగాం సరస్వతి, మెప్మా సిబ్బంది బాలరాజు, ఆర్పి కనకరత్నం పాల్గొన్నారు.

## స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**ఇచ్ఛాపురం, జూలై 21, ప్రభాతవార్త :**



ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ విజేతలలో స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, ఇచ్ఛాపురంనకు చెందిన 10వ తరగతి విద్యార్థులు వెంకట్ జీవన్, పిల్లి లయలు ఎంపికయ్యారు. వీరు ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ విద్యార్థులను ఎంఈవో సూర్యారావు, స్కూల్ చైర్మన్ చాట్ల తులసిదాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ చాట్ల నీలిమ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. వారిని పుష్పగుచ్ఛాలతో సత్కారించారు.

## మలేరియా శాఖ ఆధ్వర్యంలో మాఊరికి మలేరియా వచ్చింది

**సీతంపేట, జూలై 21, ప్రభాతవార్త :**



దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పెద్దూరు, డిబంబదుగూడలో మా ఊరికి మలేరియా వచ్చింది కార్యక్రమాన్ని మంగళవారం మలేరియా శాఖ అధికారులు నిర్వహించారు. దోమలు నివారణలో భాగంగా లార్వ వేట చర్యలు చేపట్టడం జరిగింది. ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించారు. ఐఆఎస్ ఐఎసఎస్ పై అవగాహన కల్పించారు. శానిటేషన్, క్లోరినేషన్, పూడిక తీత, క్లీనింగ్ వంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రణస్థలం, జూలై 21, ప్రభాతవార్త :**



సంక్షేమ విద్యార్థులకు ప్రభుత్వం అందించిన దుస్తులను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మంగళవారం రణస్థలం మండల కేంద్రంలోని ఎస్ సి హాస్టల్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, డీజీఎం ఆనందరావు, మండపాక కనకారావు, దన్నాన మహేష్, సంక్షేమ అధికారులు డి.రాముడు, కె.సుజాత ,తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపు దొంగతనం కేసులో ముగ్గురికి జైలు శిక్ష

### రూ.10 వేల చొప్పున జరిమానా

**కొత్తూరు, జూలై 21, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మెట్టూరు గ్రామనికి చెందిన నాయుడు వైన్ షాపులో 2019లో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి రెండేళ్ల ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ కొత్తూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కందికట్ల రాణి మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మండలం మెట్టూరు గ్రామంలోని నాయుడు వైన్ షాపులో 2019 మార్చి 2 రాత్రి తాళాలు పగులగొట్టి రూ.1,87,170 విలువైన 32 బాక్సుల మద్యం సీసాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ ఘటనపై షాపు గుమస్తా బుక్తా అనంతకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై వై.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఎస్సై ఎం.ప్రవళిక విచారణ పూర్తి చేసి నిందితులపై అభియోగపత్రాన్ని కోర్టులో దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్. నాగభూషణం వాదనలు వినిపించారు. కేసులో నిందితులైన సవర మల్లేష్, సవర ముఖలింగం, సవర సూర్యంపై అభియోగాలు రుజువు కావడంతో కోర్టు శిక్ష విధించినట్లు కొత్తూరు ఎస్సై కె.వెంకటేశ్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన 'కెల్లి'

**సంతబొమ్మాళి, జూలై 21, ప్రభాతవార్త:**



సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీ గోదలాం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త కూస లక్ష్మీనారాయణ కుటుంబాన్ని వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కెల్లి జగన్నాయకులు (గోవింద్) పరామర్శించారు. ఇటీవల లక్ష్మినారాయణ మాతృమూర్తి గంగమ్మ మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పాలతలగం సర్పంచ్, నక్కిట్ల అప్పన్న, ఎంపిటిసి అప్పలనాయుడు, దండుగోపాలపురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగభూషణ, మండల ఆర్‌టిఐ అధ్యక్షులు ముద్దపు ఆనందరావు, వైసీపీ నాయకులు బుసకల లక్ష్మయ్య, పిట్ట పాపారావు, డొక్కరి నీలకంఠం, మూగి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రెండోరోజు కొనసాగిన డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్ నిరసన

### -396 జీవో రద్దు చేయాలని డిమాండ్

**రణస్థలం, జూలై 21, ప్రభాతవార్త :**



396 జీవోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర డాక్యుమెంట్ రైటర్ల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం రణస్థలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రణస్థలం డాక్యుమెంట్ రైటర్స్ 2వ రోజు పెన్‌డౌన్ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న 396 జీవో డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టే విధంగా ఉందని తక్షణమే 396 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రణస్థలం కార్యదర్శి జల్లేపల్లి సూర్య ప్రకాశరావు, రాజపాత్రుని మౌలేశ్వరరావు,ఆచారి, సూరవాజ్జుల శివ కుమార్, అరసాడ విజయ సారథి, పులగుర్త మల్లిబాబు, బైరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## 186 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

### ఆరుగురు విద్యార్థుల్లో దృష్టిలోపం గుర్తింపు

**కొత్తూరు, జూలై 21, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సూచనల మేరకు కొత్తూరు మండలం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలోని జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. కురిగాం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి డా. పి.ప్రసన్న సహకారంతో, ప్రధానోపాధ్యాయులు జి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ యిప్పిలి జానకిరామయ్య 186 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఆరుగురు విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలో ఉచితంగా నాణ్యమైన కంటి అద్దాలు అందజేయనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. చిన్నారుల్లో కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంతారావు, సింహాద్రినాయుడు, హిందీ ఉపాధ్యాయులు, పీహెచఎన్ చామంతి, హెచ్‌వీ బాలానగమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ హైమావతి, ఏఎనఎం ప్రమీల, హెచఏ బాబురావు, ఆశా కార్యకర్త సుమలత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అసిరమ్మతల్లికి చల్లదనం

**కోటబొమ్మాళి, జూలై 21, ప్రభాతవార్త:**



నిమ్మాడలో మంగళవారం ఊరు అసిరమ్మ తల్లికి గ్రామస్తులంతా ముర్రాటులతో వచ్చి చల్లదనం చేశారు. గ్రామంలో రైతులంతా వరి విత్తనాలు చల్లిన అనంతరం అమ్మవారిని చల్ల చేయడం ఆనవాయితీగా వస్తుంది. మరీ ముఖ్యంగా మహిళలు అమ్మవారి చెంత మొక్కులను తీర్చుకుంటారు. అలాగే మండలంలోని హరిశ్చంద్రపురం, ఎత్తురాళ్లపాడు, కొత్తపేట, కరుడు, కొత్తపల్లి, సరియపల్లి, దంత, రామేశ్వరం, వాంగ్రాడ, పెద్దబమ్మిడి, చిన్నబమ్మిడి తదితర గ్రామాలలో గ్రామదేవతలకు చల్లజేసి మొక్కులను తీర్చుకున్నారు. నిమ్మాడలో జరిగిన కార్యక్రమంలో పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, లాయర్ కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ సర్పంచ్ కింజరాపు సురేష్ గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.

## చిన్న, సన్నకారు రైతులను గ్రూప్‌లు ఏర్పాటు చేయాలి

**సంతబొమ్మాళి, జూలై 21, ప్రభాతవార్త:**



సంతబొమ్మాళి మండలంలోని వివిధ రైతుసేవాకేంద్రాల పరిధిలో ఉన్న 50సెంట్ల కంటే తక్కువ భూవిస్తీర్ణం కలిగియున్న చిన్న సన్నకారు రైతులను బృందాలుగా చేసి యూరియా పంపిణీ చేయాలని మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని నరసాపురం, తోటవాడ గ్రామాల్లో ఎరువుల పంపిణీని పర్యవేక్షించి మాట్లాడారు. ప్రస్తుతం పారదర్శకంగా ఎరువుల పంపిణీకి ఉపయోగిస్తున్న ఏ.పి.ఏ.ఐ.ఎం.ఎస్ అప్లికేషన్‌లో చిన్న సన్నకారు రైతులను బృందాలుగా జోడించి యూరియా పంపిణీ చేయుటకు ఏర్పాటు ఉందని, రైతు సేవా కేంద్రాల ఇంఛార్జీలు మరియు పి ఏ సి ఎస్ సిబ్బంది చిన్న సన్నకారు రైతులకు ఎరువులు అందేలా విధిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఎం పి టి సి సభ్యులు రామచంద్ర, తోటవాడ సర్పంచ్ ప్రతినిధి రామరాజు, వి.ఏ.ఏ లు బడగల బాలచంద్ర, సంజీవి ఆనంద్, సంపతిరావు యమున, ప్రధాన శివ, గొల్లలవలస అనిల్, కూన శశిభూషణరావు, ప్రధాన శివ, లాభాల గణేష్ పి ఏ సి ఎస్ సిబ్బంది రాము, నరేష్, తరుణ్, మధు, తిరుపతి మొదలుగువారు పాల్గొన్నారు.

## గండి పూడ్చే పనులు ప్రారంభం

### -ఎమ్మెల్యే రవికుమార్ చొరవతో స్పందించిన అధికారులు



**ఆమదాలవలస, జూలై 21 (ప్రభాతవార్త):**

నారాయణపురం ఎడమ కాలువ తురక పేట బ్రాంచ్ కెనాల్ (తాలూకా బట్టి)కి గండి పడిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని నీటి సంఘం అధ్యక్షుడు గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తెలియజేయడం, అధికారులకు సమస్య చేరవేశారు. ఎమ్మెల్యే రవికుమార్ చొరవతో అధికారులు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలన చేపట్టి యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఇసుక తరలించి సిమెంట్ గోనెల్లో నింపి గండిని పూడ్చే అందుకు పనులు ప్రారంభించారు. బుధవారం నాటికి పనులు పూర్తి చేసి పొలాలకు సాగు నీటిని అందిస్తామని అధికారులు చెబుతున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ చొరవ, అధికారుల స్పందనతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న విద్యార్థులు

**ఆమదాలవలస, జూలై 21 (ప్రభాతవార్త)**

ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వం ప్రకటించే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు. ఏప్రిల్ నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రిషరీష్ గ్రూపుకు చెందిన అంపోలు అస్మిత 1000/984, ఎమ్ ఎల్ టి గ్రూప్‌కు చెందిన ఎన్.సోనియా 1000/968 మార్కులు సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వీరికి జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రశంసాపత్రం మెడల్ చెక్కులను విద్యార్థులకు అందజేసినట్టు ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## పలాస జీడి పరిశ్రమలకు బ్రేక్... పది రోజులు బంద్

**పలాస, జూలై 21, ప్రభాతవార్త :**



పలాసలో జీడిపిక్కల కొనుగోలు ధరలు, పప్పు విక్రయ ధరల మధ్య రోజురోజుకూ పెరుగుతున్న కారణంగా పలాస ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని జీడిపరిశ్రమలు పది రోజులపాటు పూర్తి స్థాయిలో బంద్ కానున్నాయి. పరిశ్రమలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇండస్ట్రియల్ ఎస్టేట్ జీడి ఉత్పత్తిదారుల సంఘం ప్రకటిం చింది. సంఘ అధ్యక్షుడు మల్లా రామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ నెల 24వ తేదీ నుంచి బాయిలింగ్ ప్రక్రియను నిలిపివేస్తున్నట్టు తీర్మానించారు. అనంతరం ఆగస్టు 3వ తేదీ (సోమవారం) నుంచి కటింగ్ పనులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించారు. జీడిపిక్కల ధరలు అధికంగా ఉండగా, జీడిపప్పుకు మార్కెట్లో ఆశించిన ధర లభించకపోవడంతో పరిశ్రమల నిర్వహణ భారంగా మారిందని సమావేశంలో సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో సంఘ కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి కొంచాడ వినయ్, ఉపాధ్యక్షుడు తలాసు శ్రీనివాస్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తలాసు నర్సింహమూర్తి, నాగభూషణ్, కాళీప్రసాద్, జామి రామ, కొత్తకోట తిరుమల, సత్యనారాయణతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

22 -6Pg9th cheli.qxd:22 -6Pg9th cheli.qxd 1/1/02 6:03 AM Page 1



# స్క్రీన్ టైమ్ సర్దుబాటు!



అనేడు ప్రపంచాన్ని శాసిస్తున్న పదం. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు తెలియకుండానే జీవితంలో భాగమై, భారంగా తయారైంది. చిన్నారి ఏడుస్తున్నా, తిండికి మారాం చేసినా, చివరికి నిద్రపుచ్చడానికి కూడా ఫోన్ చేతుల్లో పెడుతూ వరంగా భావించిన తల్లిదండ్రులకు స్క్రీన్‌టైమ్ నేడు శాపంగా మారింది. అధిక స్క్రీన్‌టైమ్ వల్ల పిల్లల ప్రవర్తన, భావోద్వేగాల నియంత్రణ అదుపులో ఉండకుండా పోతున్నాయి. ఎక్కువ సమయం స్క్రీన్ చూస్తూ గడిపే పిల్లల మానసిక ఆరోగ్యం, ఎదుగుదలలో సమస్యలు తలెత్తుతున్నాయి. తరచూ నిపుణులు హెచ్చరించే ఈ మాటలే.. ఆడమ్ మొస్సేరి పేర్కొన్నారు. తన ఇంట్లో స్క్రీన్ టైం సులభంగా ఇవ్వనని తెలిపారు. వీడియోగేమ్స్ ఆడే తన పిల్లలకు స్క్రీన్‌టైమ్ లిమిట్ వారానికి మూడు అర గంటలుగా (గంటన్నర) నిర్దేశించినట్టు పేర్కొన్నారు. ఒకవేళ వారు ఆ మూడు అరగంటల స్క్రీన్‌టైమ్ వినియోగించుకోకుండా.. ఉపయోగకరమైన పని చేసి చూపిస్తే, ఆ సమయాన్ని వారాంతానికి సర్దుబాటు చేసేలా ఏర్పాటు చేశారు. వారాంతంలో ఒకేసారి గంటన్నరపాటు స్క్రీన్ చూసుకునే వెసులుబాటు కల్పించారట. ఈ కండిషన్ మంచి ప్రయోజనాన్నే ఇచ్చిందని చెబుతున్నారు మొస్సేరి. ఈ డిజిటల్ కాలంలో పేరెంటింగ్ కొంచెం కష్టంతో కూడుకున్నదైనా సరైన మార్పులు చేస్తే నష్టాలకంటే ప్రయోజనాలు పొందవచ్చని ఆయన చెప్పుకొచ్చారు

ఇంట్లో ఉన్నప్పుడు ఇంటి శుభ్రం, ఆఫీసులో ఉన్నప్పుడు అక్కడా ప్రశాంత వాతావరణం ఉందో లేదో గమనిస్తుంటాం ఒక్కోసారి మన టేబుల్‌ను అందంగా అమర్చుకోవడం పనీ మనకే పడుతుంది.

# శుభ్రతతో మనసుకు హాయి..

అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండి పోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసు కున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొర పాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసు కుంటే దృష్టిమళ్లదు.

చాలా గుర్తుగా పెట్టాం అనుకుం టామా? తీరా అవసరానికి సద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జర గొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియల్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి.

చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి.



# ఆ ఇంట్లో అందరూ కలెక్టర్లే!

ఇది ఇవ్వాల్టిమాట కాకపోవచ్చు. ఐనా చెప్పుకోదగినది. వినదగినది. ఎంతో స్ఫూర్తి దాయకమైన విషయాలు మళ్లీ మళ్లీ తెలుసుకుంటుంటే మనమెందుకు అలా చదవ లేం, అనే అభిప్రాయం ఈ తరం యువతలో కలుగక మానదు. అదేమిటో తెలుసుకుందాం.. ఒక ఇంట్లో ఒకరు కలెక్టర్ అయితేనే వారి తల్లితండ్రులు ఉప్పొంగిపోతారు. బంధువులు చుట్టుపక్కలవాళ్లు ప్రపంచాన్ని జయించినంత సందడి చేస్తారు. ఒకే తరంలో ఒకే ఇంట్లో అయిదుగురు అక్క చెల్లెళ్లు పంతం పట్టి ఐఎఎస్‌లు పూర్తిచేసిసాంటే వారి సంకల్పాన్ని మెచ్చుకోకుండా ఉండలేం. మరింత మందికి స్ఫూర్తిని కలిగించే విషయాన్ని జన బాహుళ్యం ఎంతో గొప్పగా చెప్పుకుంటుంది.అందుకే ఈ విషయాలన్నీ రాజస్థాన్ రాష్ట్రంలో ఒకే కుటుంబానికి చెందిన అయిదురు అక్కాచెల్లెళ్లు ఇప్పుడు పాలనాధికారులుగా ప్రజాసేవలో ముందుగుడులో ఉన్నారు. వాళ్లంతా ధనవంతులేమీకాదు. వారి సంకల్పానికి కారణం వాళ్ల నాన్నే, సాదాసీదా మధ్య తరగతి కుటుంబానికి చెందిన రైతు. ఆయనకు ఐదుగురు ఆడపిల్లలు. అంతా ఆడపిల్లలే అని ఆయనెప్పుడు ఆందోళన పడలేదు. వాళ్లింట్లో పంచలక్ష్ములు ఉన్నట్లే సంతోషపడేవాడు. వాళ్లే రోమా, మంజు, అన్సురీతు, సమన్ వాళ్లల్లో ఒక్కరైనా ఐఎఎస్ చదివించాలనే తలపోసేవాడు. రాజస్థాన్‌లోని హనుమాన్ గఢ్ జిల్లాలో ఖేరుసరి గ్రామ రైతు సహదేవ్ సహారన్ తన కోరికను వారిముందుంచాడు. పంట పండినా పండక పోయినా కుటుంబ పోషణకు ఏ మాత్రం లోటు లేకుండా చూసు కున్నాడు. 'స్త్రీ విద్య' దేశానికి ఎంతో మేలు చేస్తుందని నమ్మాడు అదే తన కూతుళ్లకూ చెప్పాడు. తండ్రి ఆశయాన్ని గెలిపించడమే లక్ష్యంగా ఉన్నత చదువులను సార్థకం చేశారు. వాళ్లంతా 'నాన్న మాటంటే మాటే' అనుకున్నారు. ఎవరి ప్రయత్నం వారు చేసారు. యువతులు ఉన్నత చదువుల్లో విద్యాసరస్వతులుగా వెలిగిపోయారు. నాన్న ఆశయం తీర్చాలన్న తపన తప్ప మరో ఆలోచన వారిలో మెదిలేది కాదు. 2018లో నిర్వహించిన రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్ష ఫలితాలలో అన్సు, రీతు, సుమన్‌లకు రాజస్థాన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ (ఆర్ఎఎస్)కు ఏకకాలంలో ఎంపికై అందర్ని ఆశ్చర్యానికి గురి చేశారు. ఇప్పటికే ఆ ఇంట్లో రోమా, మంజుల, కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. తాజాగా ఈ ముగ్గురు కూడా ఆర్ఎఎస్‌కు ఎంపిక కావడంతో ఆ ఇంట్లో ఇప్పుడు అందరూ కలెక్టర్లే ఆ తల్లితంనరడుల ఆనందానికి అవధుల్లేవు. ఆర్ఎఎస్‌కు ఎంపికైన ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఫోటోలను ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి పర్వీన్ కథష్వాన్ షేర్ చేశారు.

## వాడిన 'టీ' బ్యాగ్‌లలో..



కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్ టీతో ప్రారంభి స్తారు. కానీ అదే టీని మన సౌందర్య సంరక్షణ కోసం ఎలా ఉపయోగించు కోవచ్చో తెలుసా..

చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుంది. దీంతో చర్మం తాజాగా కనిపిస్తుంది.

వాడేసిన టీ-బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు తగ్గుతుంది. నల్లటి వలయాల సమస్య కూడా దూరం అవుతుంది. తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తరువాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే జుట్టు చిట్లడ తగ్గుతుంది. అలాగే జుట్టుబాగా పెరుగుతుంది.

## పెసర ఇడ్లీ



**కావలసిన పదార్థాలు:** పెసరపప్పు: ఒక కప్పు క్యారెట్: ఒకటిబీన్స్: గుప్పెడు క్యాబేజీ: చిన్న ముక్కఈనో ప్యాకెట్: ఒకటిబొంబాయి రవ్వ: పావు కప్పుపెరుగు: ఒక గరిట ఉప్పు: తగినంతకొత్తిమీర: అయిదారు రెబ్బలు

**తయారీ:** ముందుగా పెసరపప్పును శుభ్రంగా కడిగి నాలుగైదు గంటలు నానబెట్టుకోవాలి. క్యారెట్, క్యాబేజీలను కడిగి తురుముకోవాలి. బీన్స్‌ను సన్నటి ముక్కలుగా తరిగి పెట్టుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన పెసరపప్పును మెత్తగా రుబ్బుకోవాలి. అందులో బొంబాయి రవ్వ కలుపుకోవాలి. ఇందాక సిద్ధం చేసి పెట్టుకున్న కూరగాయ ముక్కలను వేసుకోవాలి. సన్నగా తరిగిన కొత్తిమీర కూడా దీనికి జోడించాలి. కాస్త ఉప్పుతోపాటు ఈనో వేసి బాగా కలియబెట్టాలి. పెరుగు చేర్చడం వల్ల కాస్త పుల్లటి రుచి వస్తుంది. వెంటనే ఇడ్లీ పాత్రలో వేసుకొని ఆవిరిమీద ఉడికించుకుంటే ఆరోగ్యకరమైన పెసరపప్పు ఇడ్లీలు సిద్ధమైపోతాయి.

## జంట అరటి పండ్లు



భగవంతుడి సన్నిధి అయిన ఆలయానికి వెళుతూ ఉత్త చేతులతో వెళ్లకూడదని పెద్దలు చెబుతుంటారు. అందువల్లనే ఆలయానికి వెళుతూ పూలు పండ్లు తీసుకెళుతుం టారు. అలా అరటిపండ్లు కొన్నప్పుడు ఒక్కోసారి జంట అరటి పండ్లు (అతుక్కుని వున్నవి) వస్తుం టాయి. వాటిని దైవానికి నైవేద్యంగా సమర్పించ కూడదనీ .. ఎవరికీ ఇవ్వకూడదని కొంతమంది అంటూ వుంటారు. ఎందుకొచ్చిన సందేహం అనేసి కొంత మంది వాటిని పారే స్తుంటారు. అయితే అతుక్కుని వున్న అరటి పండ్లు చూడటానికి కాస్త తేడాగా అనిపిస్తాయి గనుక, వాటిని నైవేద్యంగా ఇవ్వకూడదనే ప్రచారం జరిగి ఉంటుంది. దైవానికి సాధ్యమైనంత వరకూ తాజా పండ్లనే నైవేద్యంగా సమర్పించాలి. తప్పనిసరి అయితే జంట అరటి పండ్లను కూడా ఇవ్వొచ్చునేది ఆధ్యాత్మిక వేత్తల మాట. అతుక్కుని వున్న అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించడం వలన, వాటిని ఇతరులకి ఇవ్వడం వలన ఎలాంటి దోషం ఉండదని వారు సెలవిస్తున్నారు.

తెర

NBK111 షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయమైయింది. అభిమానులు ఆందోళన చెందాల్సిన

## NBK111 షూటింగ్‌లో బాలకృష్ణకు స్వల్ప గాయం



అవసరం లేదు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ షూటింగ్‌లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం: దర్శకుడు గోపిచంద్ మలినేని గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణకు స్వల్ప గాయమైయింది. బాలయ్య హీరోగా గోపిచంద్ మలినేని దర్శకత్వంలో NBK111 రూపొందుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కాకినాడలో జరుగుతోంది. ఓ కీలక యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా బాలకృష్ణ గారికి చిన్న మసిల్ టియర్ అయింది. ఈ విషయాన్ని దర్శకుడు గోపిచంద్ మలినేని సోషల్ మీడియా ద్వారా తెలిజేశారు. NBK111 షూటింగ్ కాకినాడలో జరుగుతున్న సమయంలో ఓ యాక్షన్ సీక్వెన్స్‌లో నందమూరి బాలకృష్ణ గారికి చిన్న మసిల్ టియర్ అయింది.వైద్యుల సూచన మేరకు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవడానికి ఒక చిన్న మైనర్ సర్జరీ చేయాల్సి ఉంది.సినిమాపై ఆయనకున్న క్రమశిక్షణ, కష్టపడే తత్వం NBK111చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ ఎంతో స్ఫూర్తి నిస్తుంది.అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ షూటింగ్‌లో పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.వీర సింహారెడ్డి బ్లాక్ బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపిచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

'35 చిన్న కథ కాదు' టీమ్‌కు అభినందనలు ఇటీవల ప్రకటించిన 72వ నేషనల్ ఫిలిం అవార్డ్స్ లో ఉత్తమ బాలల చిత్రం, ఉత్తమ బాల నటుడు విభాగాల్లో రెండు అవార్డ్స్ గెల్చుకుంది "35 చిన్న కథ కాదు" సినిమా. ఈ చిత్రంలోని నటనకు ఉత్తమ బాల నటుడిగా



## '35 చిన్న కథ కాదు' టీమ్‌కు అభినందనలు

జాతీయ అవార్డ్ అందుకున్నారు మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల. మాస్టర్ అరుణ్ దేవ్ ప్రస్తుతం "సమ్మర్ హాలిడేస్" అనే బాలల చిత్రంలో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో "35 చిన్న కథ కాదు" మూవీ టీమ్ ను అభినందించారు "సమ్మర్ హాలిడేస్" సినిమా టీమ్. "సమ్మర్ హాలిడేస్" చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై ధీరజ్ మొగిలినేని నిర్మిస్తున్నారు. దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ 35 చిన్న కథ కాదు బ్యూటిఫుల్ ఫిలిం. ఈ సినిమాలో అరుణ్ నటన చూస్తున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. డైరెక్టర్ నందకిషోర్ ఎఫర్ట్స్ వల్లే ఈ రోజు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఈ చిత్రానికి వివేక్ సాగర్ ఇచ్చిన సంగీతం నన్ను ఇన్స్ పైర్ చేస్తుం టుంది. డైరెక్టర్ శ్రీకర్ మాట్లాడుతూ తెలుగు సినిమా గర్వపడే బాలల చిత్రాన్ని అందించిన 35 చిన్న కథ కాదు టీమ్‌కు నా శుభాకాంక్షలు చెబుతున్నా. ఎప్పుడో 30 ఏళ్ల కిందట బాల రామాయణం సినిమాకు తెలుగు సినిమాకు ఉత్తమ బాలల చిత్రం అవార్డ్ 35 చిన్న కథ కాదు సినిమాతో ఆ గౌరవం దక్కింది. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ నేను థియేటర్ లో 35 చిన్న కథ కాదు సినిమాను మిస్ అయ్యాను. ఓటీటీలో చూశాను. కథను నమ్మి ప్రియదర్శి, నివేదా, దర్శక నిర్మాతలు ఈ సినిమాను చేశారు. యాక్టర్ విశ్వదేవ్ మాట్లాడుతూ నంద కిషోర్ ఈ కథ చెప్పినప్పుడు మేము ఎంత ఎగ్జైట్ అయ్యామో థియేటర్స్ లో ప్రేక్షకులు కూడా అలాగే ఫీలయ్యారు. ఈ సినిమాకు ఒక డ్రీమ్ టీమ్ కుదిరింది. వాళ్లంతా సినిమాను నమ్మి పనిచేయడం వల్లే ఈరోజు రెండు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి.

## సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ పొందిన 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా



హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా "కలర్ ఫొటో", "బేబి" వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన మేకర్స్ ఎస్ కేఎన్, సాయి రాజేశ్ కాంబినేషన్ లో రూపొందు తున్న సినిమా "చెన్నై లవ్ స్టోరీ". ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేశ్ నిర్మిస్తు న్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తు న్నారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ నెల 24న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు "చెన్నై లవ్ స్టోరీ" మూవీ రెడీ అవుతోంది.తాజాగా ఈ చిత్ర సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ నుంచి యు/ఎ సర్టిఫికేషన్ దక్కింది. ఇటీవల వచ్చిన ప్రేమ కథల్లో ఈ సినిమా విభిన్నంగా ఉందని కుటుంబం అంతా చూడగలిగే ఇలాంటి మంచి ప్రేమ కథలు మరిన్ని రావాలని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు. మరోవైపు "చెన్నై లవ్ స్టోరీ" మేకర్స్ అగ్రెసివ్ ప్రమోషనల్ యాక్టివిటీస్ చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఈ సినిమా ట్రైలర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. "చెన్నై లవ్ స్టోరీ" సినిమాను ఈ నెల 23న ప్రీమియర్స్ నుంచే థియేటర్స్‌లో ఎంజాయ్ చేసేందుకు అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.

## 'టాక్సిక్' రొమాంటిక్ మెలోడీ 'మనసాగదే' రిలీజ్



రాకింగ్ స్టార్ యష్ ఖిటాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్‌అప్స్ నుంచి విడుదలైన తొలి పాట 'తబాహీ' రికార్డు బ్రేకింగ్ రెస్పాన్స్ తో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు అదే జోష్‌ను కొనసాగిస్తూ మేకర్స్ రెండో పాట 'మనసాగదే' (తెలుగు వెర్షన్)ను విడుదల చేశారు. ఉప్పొంగే ఉద్వేగాలను చూపిస్తే, 'మనసాగదే' మాత్రం '0ఐఐఐఐ' మరో కొత్త కోణాన్ని ప్రజెంట్ చేసింది. మనసులో దాచుకున్న భావాలు, తీరని తపన, మౌనంగా మిగిలిపోయిన ప్రేమను ఈ పాట ఎంతో అందంగా పలికిస్తుంది. ప్రతి ప్రేమకథలో ఎన్నో భావోద్వేగాల పొరలు ఉంటాయని, ప్రతి దశ ప్రేమకు కొత్త అర్థాన్ని ఇస్తుందని ఈ పాట చెబుతోంది. ఈ పాటలో యష్, తారా సుతారియా రాయా, రెబెకా పాత్రల మధ్య బంధాన్ని పూర్తిగా కొత్త కోణంలో చూపించారు. వీరిద్దరి మధ్య కనిపించే కెమిస్ట్రీ, ఎమోషన్స్ కట్టిపడేసింది. ఖితబాహీఖి లో కనిపించిన రాయా పాత్ర ఈసారి మనసులో నడుస్తున్న సంఘర్షణను కూడా సూచిస్తుంది.తనిష్క్ బాగ్చి, అర్సాన్ నిజామీ, ఫహీమ్ అబ్దుల్లా స్వరపరిచిన ఈ రొమాంటిక్ మెలోడీకి సిద్ధార్థ్ బస్రూర్ తన వోకల్స్ టప్ ప్రాణం పోశారు. ఐదు భాషల్లో విడుదలైన ఈ పాట తెలుగు వెర్షన్‌కు 'మనసాగదే' టైటిల్ తో రిలీజ్ చేశారు. తెలుగు సాహిత్యాన్ని రామజోగయ్య శాస్త్రి అందించారు. హిందీలో 'మధోష్', కన్నడలో 'మనమోహక', తమిళంలో'తడుమారుధేయ్', మలయాళంలో 'మధుమోహిని' పేర్లతో ఈ పాట విడుదలైంది.ఈ చిత్రంలో యష్, నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## జన నాయకుడు ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది: వెంకట్ కె. నారాయణ



**ఈ సినిమా రిలీజ్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు కదా? మీరు ముందుగానే ఊహించారా?**

ముందుగానే కొన్ని ఇబ్బందులు రావొచ్చని మేము అనుకున్నాం. విజయ్ గారు కూడా, "ఇది నా చివరి సినిమా. దీని తర్వాత పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్తున్నాను.

**మీరు బిజినెస్‌లో ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లారు.సినిమాల్లోకి రావాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

నాకు చిన్నప్పటి నుంచే సినిమాలంటే చాలా ఇష్టం. అకాడమిక్ పుస్తకాల్లో దొరకని ఎన్నో గొప్ప విషయాలు సినిమాల్లో ఉంటాయి. పాటలు, లిరిక్స్, కథలు... ఇవన్నీ మన జీవితంపై ఎంతో ప్రభావం చూపుతాయి. ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో "ఒకేలాగే బతికేయడానికి ఇంత పెద్ద జన్మ ఎందుకు?" అనే డైలాగ్ ఉంది.

**సెన్సార్ విషయంలో చాలా ఇబ్బందులు వచ్చాయి కదా? బాధపడ్డారా?**

ఇందులో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్, సమాజంలో మార్పు తీసుకురావాలనే సందేశం ఉంది. భగవంత్ కేసరికి జాతీయ అవార్డు కూడా అందుకుంది.

**ముఖ్యమంత్రి అయిన తర్వాత విజయ్ నుంచి వస్తున్న తొలి సినిమా ఇది. అంచనాలు ఇంకా పెరుగుతాయని భావిస్తున్నారా?**

ఖచ్చితంగా. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ గారి సినిమా థియేటర్లలో విడుదల కావడం ప్రేక్షకులకు, అభిమానులకు ఒక ప్రత్యేకమైన అనుభూతి.

**ఈ సినిమా విజయ్ అభిమానులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందని భావిస్తున్నారు?**

ఈ సినిమా విజయ్ గారి అభిమానులకు కచ్చితంగా ఒక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 7,000 నుంచి 8,000 స్క్రీన్లో సినిమాను విడుదల చేస్తున్నాం. విజయ్ సినీ ప్రయాణానికి ఓ ట్రిబ్యూట్‌లా ఉండేలా ప్లాన్ చేశాం.

## 'హాయ్'. ఆగస్టు 14న వరల్డ్‌వైడ్ రిలీజ్



లేడీ సూపర్ స్టార్ నయనతార, యువ హీరో కవిన్ తొలిసారి జంటగా నటిస్తున్న ఖిహాయ్ఖి విడుదల తేదీని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. ప్రత్యేక అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేస్తూ ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.నూతన దర్శకుడు విష్ణు ఎడ్విన్ దర్శకత్వం వహిస్తున్నఈ చిత్రంలో కె. భాగ్యరాజ్, ప్రభు, రాధిక శరత్‌కుమార్, వీటీవీ గణేష్, సత్యన్, ఆదిత్య కదిర్, ఖురేషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి రాజేష్ శుక్లా సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జెన్ మార్టిన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్‌గా, ఎస్. కన్నన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నయనతార, విగ్నేష్ శివన్, ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు. వినోద్ సి.జె, కె.ఎస్. మయిల్ వాగనన్ సహ నిర్మాతలుగా, వి.కె. కుబేంద్రన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.దర్శకుడు విష్ణు మాట్లాడుతూ.. "హాయ్ టైటిల్‌కు తగ్గట్టుగానే ఇది చాలా సింపుల్, హార్ట్‌వార్మింగ్, ఫీల్‌గుడ్ సినిమా. ప్రతి కుటుంబం కలిసి చూసి ఎంజాయ్ చేసేలా రెండున్నర గంటల పూర్తి వినోదాన్ని అందించే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొందించాం.

## గుంటూరులో మహిళపై దాడి.. వివస్త్రను చేయడంపై నిరసన

విజయనగరం, జూలై 21, ప్రభాతవార్త:



విజయనగరం జిల్లా హెడ్ క్వార్టర్‌లో కోలగట్ల శ్రావణి అధ్యక్షతన నిరసన తెలియజేసి అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం ఇచ్చిన జిల్లా వైసీపీ మహిళా నేతలు...ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీమతి బొత్స అనూష రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రటరీ తూముల అచ్యుతవల్లి బొబ్బిలి ఎంపీపీ శంబంగి లక్ష్మీ పాల్గొన్నారు. బిబొబ్బిలి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గులివెందుల చంద్రవదిన , బొబ్బిలి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొలగని రమాదేవి , బొబ్బిలి జడ్పిటిసి సంకిలి శాంతి కుమారి , కమ్మవలస సర్పంచ్ పిల్ల వసుంధర సుంకర సౌజన్య తూముల రాణి లక్ష్మీ కుమారి, వైసీపీ మహిళా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కి విశేష స్పందన

### అర్జీదారుల వద్దకు వచ్చి వినతులు స్వీకరించిన చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



విజయనగరం, జూలై 21, ప్రభాతవార్త:

విజయనగరం వి ఎం ఆర్ డి ఎ జోనల్ కార్యాలయంలో మంగళవారం వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కి విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున అర్జీదారులు రావటంతో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు వారందరి వద్దకు వచ్చి వినతులు తీసుకున్నారు. ఆయన స్వయంగా అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా వినతులను పరిశీలించి తర్వాత సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని బట్టి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వి ఎం ఆర్ డి ఎ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను విన్నవించటానికి విశాఖ వరకు రానవసరం లేదని, విజయనగరంలో జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయటం జరిగిందని, ఇక్కడ ప్రతీ మంగళవారం ప్రజా దర్బార్ జరుగుతుందని, విజయనగరం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం ఆరు వినతులు వచ్చాయి. వీటిలో ప్లానింగ్ విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 3, పరిపాలన విభాగానికి 1 చొప్పున అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు , వి ఎం ఆర్ డి ఎ జిల్లా సమన్వయాధికారి మహేశ్వరరావు ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో ప్రతి ఒక్కరైతు పంటల బీమా చేసుకోవాలి

పాచిపెంట, జూలై 21,ప్రభాతవార్త :



మండలంలో గల రైతులందరూ పంటలబీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జమ్ము శంకర్రావు తెలిపారు. మండల కేంద్రమైన పాచి పెంట, పాచిపెంట 1 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుం ది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడారు. ఎలినో ప్రభావం వల్ల రైతులు అందరూ పంటల బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలో అని తెలిపారు..ఎకరానికి రైతు చెల్లిన్‌చల్సిన ప్రిమియం పత్తికి -1900/ అరటికి 3000/-.ప్రతి, అరటి వథావరన అధారిత పంట బీమా 24/7/2026 సాయంత్రం లోపల చేయించుకోవాలని తెలిపారు. అలాగేప్రధాన మంత్రి ఫసం భీమా యోజనలో వరి,మొక్కజొన్నకి చివరి తేదీ 31 జులై,వరికి 15 ఆగస్టు..అని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో నాగమణి వి ఏ ఏ మురళి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 285 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు

గరివిడి, జులై 21,ప్రభాత వార్త:



గరివిడి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 285 మంది విద్యార్థుల కు విశాఖపట్నం విశాఖ ఐ హాస్పిటల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. స్కూల్ హెల్త్ కేర్ ప్రాజెక్టులో బాగంగా ట్రస్ట్ ఆర్గనైజర్ సాయి కృష్ణ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు గోపాల రావు,సంధ్య,గణేష్ కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి అద్దాలు అవసరమైన విద్యార్థులకు గుర్తించి ప్రభుత్వంకి వారి జాబితాను నివేదించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం. ఎం.నిర్మల, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ.సత్య శ్రీనివాస్, బడిగంటి బంగార్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శంఖారావంలో శ్మశానవాటిక కోసం 25వ వార్డు ప్రజల గోడు ..!

సాలూరు, జూలై 21, ప్రభాతవార్త :



సాలూరు మన్సిపాలిటీ పరిధి పిఎన్ బొడ్డవలస ప్రజలు ఆవేదన వర్ణాతీతం. ఎందుకంటే చనిపోయిన వారి దహనసంస్కారాలు చేయడానికి కనీసం శ్మశానవాటిక లేకపోవడం విడ్డూరం. అలాగే అక్కడ కాలువ గట్టున ఇంకా రోడ్డుపక్కన కొద్దిపాటి స్థలంలో పూడ్చడం వల్ల మళ్లీ గోతులు తవ్వడంతో గత కళేబరాలు బయటికి రావడం ఘోరం. ఇంకా వివరాలు చూద్దాం స్మశానవాటిక లేదని ప్రజాప్రతినిధులు అలాగే అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన పట్టించుకోలేదని అక్కడ నివాసం ఉంటున్న 350 కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.ఈ విషయం తెలుసుకుని మంగళవారం సామాజిక శంఖారావం పర్యటనలో భాగంగా సిఐటీ యూ ఇంకా కేవిపిఎస్ పలుసంఘ నాయకులు అక్కడ ప్రజలను కలిసారు.అనంతరం రోడ్డుపక్కస్థలం ఇంకా కాలవగట్టును పరిశీలించారు. ఇక్కడ ప్రత్యేకంగా శ్మశానవాటిక లేకపోవడంతో ఇంతటి దయనీయ పరిస్థితు ల్లో ఉన్న ప్రజలసమస్యను తక్షణమే పరిష్కరించాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు.ఎన్.వై. నాయుడు,ెక గంగునాయుడు, భాస్కరరావు సంగీత,తీగల.బలరాం,రమణ,తిరుపతి నాయుడు, సన్యాసి పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరాయంగా రిజిస్ట్రేషన్ సేవలు

### సబ్ రిజిస్ట్రారు రాజు వెల్లడి.. నెల్లిమర్లలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నెల్లిమర్ల, జూలై 21, ప్రభాతవార్త :

డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్‌లోఉన్నప్పటికీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగిస్తున్నట్లు సబ్-రిజిస్ట్రార్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్లలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చే ప్రజల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలకు పబ్లిక్ డేటా ఎంట్రీ , స్లాట్ బుకింగ్ తదితర రిజిస్ట్రేషన్ సంబంధిత సేవలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు అదేవిధంగా, మార్కెట్ విలువ వివరాలు, నకళ్లు ( సర్టిఫైడ్ కాపీలు ), ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్లు (ఇ. సిలు), సింగిల్ సెర్చ్, స్టాంపుల విక్రయం వంటి సాధారణ ప్రజా సేవలను కూడా యథావిధిగా అందిస్తున్నామన్నారు.రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత వేగవంతంగా, సులభతరంగా పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ద్వారా ప్రజలు తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తామే సిద్ధం చేసుకునే అవకాశం కూడా అందుబాటులో ఉందని వివరించారు. రిజిస్ట్రేషన్కు సంబంధించిన రికార్డులన్నీ సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలోనే భద్రపరచబడతాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సబ్-రిజిస్ట్రార్ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు అనేది రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ కాదని, ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా, సౌకర్యవంతంగా అందించేందుకు చేపట్టిన చర్య మాత్రమేనని ఆయన పేర్కొన్నారు . కావున, డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కారణంగా ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రిజిస్ట్రేషన్, ఇతర శాఖాపరమైన సేవలు అవసరమైన వారు నేరుగా తమ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ను సంప్రదించి అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవచ్చని సబ్ రిజిస్ట్రారు రాజు తెలిపారు.

## నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

కురుపాం, జూలై 21,ప్రభాతవార్త :

30 లీటర్ల నాటు సారా తో ఇద్దరు వ్యక్తులకు వేరువేరు ప్రాంతాల్లో పట్టుకుని అరెస్టు చేసినట్లు కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు తెలిపారు. మంగళవారం ఎస్పీ ఆదేశాలు తో విశ్వసనీయ సమాచారం మేరకు కురుపాం పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బందితో కలిసి రెండు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. గుమ్మిడిగూడ గ్రామ శివారులో నిర్వహించిన తనిఖీలలో లిపక సన్యాసిరావు, అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 10 లీటర్లనాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శేకుపాడు గ్రామ శివారులో నిర్వహించిన తనిఖీలలో కద్రక అమ్మాజీ, గుమ్మిడిగూడ గ్రామంనకు చెందిన నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.మొత్తం 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, నిందితులిద్దరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.అలాగే అక్రమంగా నాటు సారా తయారీ, రవాణా, నిల్వ లేదా విక్రయాలు చట్టరీత్యా శిక్షార్హమైన నేరాలు. ఇలాంటి కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని, ఎక్కడైనా అక్రమ సారా తయారీ లేదా విక్రయాల గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112 ద్వారా పోలీసులకు తెలియజేయాలని ఆయన అన్నారు.

## జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

రామభద్రపురం, జులై 21,ప్రభాత వార్త,:



విజయనగరం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఎ.ఆర్. దామోదర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రామభద్రపురం జడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్. మల్లికార్జునరావు, రామభద్రపురం ఎస్ఐ వి. జ్ఞాన ప్రసాద్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ నాయుడు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సమక్షంలో సుమారు 650 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, మహిళల భద్రత, మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ నేరాలు మరియు వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అలాగే అవగాహన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేసి, వాటిలోని విషయాలను చదివి తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా వివరించి సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు.

## సొంత ఖర్చుతో పారిశుధ్య పనులు.. జనసేన నేత నాని ఉదారత



నెల్లిమర్ల, జూలై 21, ప్రభాతవార్త:

జనసేన పార్టీ నాయకులు, నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రవ్వా నాని తన ఉదారత ప్రదర్శించారు. నగర పంచాయతీలోని ఐదవ వార్డు పారిశుధ్య పనులను తన సొంత ఖర్చులతో దగ్గరుండి జరిపించారు. జెసిబి యంత్రాన్ని ఏర్పాటు చేసి కాలవల్లో ఉన్న పూడిక తీత చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సూచనలతో తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. ప్రజల ఆరోగ్యం మెరుగు కోసం తన వంతుగా ప్రయత్నిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో పలిసెట్టి దొరబాబు , పలిసెట్టి నాగరాజు , బైరెడ్డి రవి , డప్పా హరీష్ , కొచ్చల మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సచివాలయ సెక్రటరీ రవి, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : రామ్ మల్లిక్ నాయుడు

చీపురుపల్లి , జూలై 21, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు.. మంగళవారం నాడు చీపురుపల్లి మండలంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడి వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ)కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిమ్మలవలస గ్రామానికి చెందిన పట్నాన శ్రీనుకు 25,000 రూపాయలు, ఎలకలపేట గ్రామానికి చెందిన బకురి హార్దిక్ (బాలుడు)కు 84,468 రూపాయలు, ఇటకారపల్లి గ్రామానికి చెందిన పల్లె తవిటయ్యకు 54,415 రూపాయలు, జి. ములుగు గ్రామానికి చెందిన దుక్క రాము కుమారుడు గణేష్‌కు 40,795 రూపాయలు, అదే గ్రామానికి చెందిన తోనంగి తవుడమ్మకు 40,734 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే చీపురుపల్లి టౌన్‌కు చెందిన సూరి రామకృష్ణకు 40,795 రూపాయలు, మరియు తిరుపతిరావుకు 81,269 రూపాయల మంజూరైన చెక్కులను వారి నివాసాల వద్దే ఆయన అందజేసి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ సీఎంఆర్ఎఫ్ ద్వారా భరోసా కల్పిస్తున్న నాయకుల చొరవపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సేనపతి శ్రీనివాసరావు, గడే సన్యాసప్పల నాయుడు, నిమ్మలవలస కు చెందిన వర్మ రాజు, చీపురుపల్లి దేవరపుదిలం నిమ్మలవలస అలసంగి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బొప్పడాంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం



నెల్లిమర్ల, జూలై 21, ప్రభాతవార్త :

మండలంలోని బొప్పడాం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వరి నారుమడి నిర్వహణపై రైతులకు మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం చీడపీడలు, తెగుళ్ల నివారణ చర్యల గురించి ఆమె వివరించారు.అదేవిధంగా ఎల్-నినో ప్రభావం కారణంగా వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో పంట నష్టాల నుంచి ఆర్థిక భద్రత పొందేందుకు అర్హులైన రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేయించుకోవాలని శ్రీలక్ష్మి అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరాయంగా రిజిస్ట్రేషన్ సేవలు

### సబ్ రిజిస్ట్రారు ఉమాకళ్యాణి.. కురుపాంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

కురుపాం, జూలై 21, ప్రభాతవార్త :



డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ లోఉన్నప్పటికీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగిస్తున్నట్లు సబ్-రిజిస్ట్రార్ తెలిపారు.కురుపాం సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చే ప్రజల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజలకు పబ్లిక్ డేటా ఎంట్రీ , స్లాట్ బుకింగ్ తదితర రిజిస్ట్రేషన్ సంబంధిత సేవలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మార్కెట్ విలువ వివరాలు, నకళ్లు ( సర్టిఫైడ్ కాపీలు ), ఎన్కంబరెన్స్ సర్టిఫికెట్లు (ఇ. సిలు), సింగిల్ సెర్చ్, స్టాంపుల విక్రయం వంటి సాధారణ ప్రజా సేవలను కూడా యథావిధిగా అందిస్తున్నామన్నారు.రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత వేగవంతంగా, సులభతరంగా పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతోనే రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు. పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ద్వారా ప్రజలు తమ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను తామే సిద్ధం చేసుకునే అవకాశం కూడా అందుబాటులో ఉందని వివరించారు. రిజిస్ట్రేషన్కు సంబంధించిన రికార్డులన్నీ సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలోనే భద్రపరచబడతాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ సబ్-రిజిస్ట్రార్ ఆధ్వర్యంలోనే కొనసాగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటు అనేది రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ కాదని, ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా, సౌకర్యవంతంగా అందించేందుకు చేపట్టిన చర్య మాత్రమేనని ఆమె పేర్కొన్నారు . డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కారణంగా ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రిజిస్ట్రేషన్, ఇతర శాఖాపరమైన సేవలు అవసరమైన వారు నేరుగా తమ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ను సంప్రదించి అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవచ్చని సబ్ రిజిస్ట్రారు రాజు తెలిపారు.

## రజకులను ఎస్‌సి జాబితాలోకి చేర్చాలి

### సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు డిమాండ్

విజయనగరం, జూలై 21, ప్రభాతవార్త :



రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఉమ్మడి విజయనగరం జిల్లా రజక కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు. విజయనగరంలో మంగళవారం నిర్వహించిన విజయనగరం పార్వతీపురం జిల్లాల రజక కుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో భాస్కరరావు మాట్లాడారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ రజకులకు మాత్రం ఇంకా స్వాతంత్ర్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఎక్కడ చూసినా దాడులు,దౌర్జన్యాలు ,అత్యాచారాలు ,మానభంగాలు జరుగుతూనే ఉన్నాయని అంటరానితనంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా అవమానాలు అరికట్టాలంటే ఎట్టి పరిస్థితుల్లో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అన్నారు. " ఒకటే దేశం ఒకటే జెండా ఒకటే జాతి " అనే నినాదంతో తాము ముందుకు పోతున్నామని తెలిపారు. దేశంలో18 రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారని , మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా రజకులు ఎస్సీ ఎస్టీ జాబితాలు ఉన్నారని వివరించారు . మన ఆంధ్రప్రదేశ్లో మాత్రం బీసీలుగా ఉన్నారని , ఎస్సీ జాబితాలోనికి తమను చేరుస్తామని కూటమి నాయకులు గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. జిల్లా అధ్యక్షులు తంగేటి భాస్కర్ రావుతో పాటు జిల్లా కార్యదర్శి జంపా చిన్న , చైర్మన్ అప్పికొండ సన్యాసిరావు, టౌన్ ప్రెసిడెంట్ పైడిశెట్టి, యూత్ ప్రెసిడెంట్ సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు తాతారావు, శ్రీను , దేవుడు బాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టిబాబు, సింహాచలం , రాజు, జిల్లా కోశాధికారి రాజారావు, చల్లారావ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ పై శానిటేషన్ సిబ్బంది అప్రమత్తం ..!

### వార్త ప్రభావం



సాలూరు, జూలై21, ప్రభాతవార్త :

సాలూరు పట్టణంలో ఎక్కడపడితే అక్కడ నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు అలాగే వాడకం జోరుగా సాగడంతో సోమవారం వార్త పత్రికలో వచ్చిన"అపరాధ రుసుం ఎంతేశారు- ఆ ప్లాస్టిక్ ఏం చేశారు" అనే కథనానికి మున్సిపల్ అధికారులు ఇంకా శానిటేషన్ సిబ్బంది ఎలార్ట్ అయ్యారు.అందులో భాగంగా మంగళవారం కమీషనర్ టిటి రత్నకుమార్ ఆదేశాల మేరకు ప్రజా ఆరోగ్యశాఖ సిబ్బంది టౌన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు.అలాగే జైపూర్ రోడ్ లో ఉన్న రెండుపాన్ షాపుల యజమానుల పేర్లు గణపతి ఇంకా రావాడ కృష్ణ అలాగే వారికి వేసిన 6 వందల అపరాధ రుసుం రసీదులు కూడా స్థానిక విలేకరులకు తెలియజేసారు. అంతేకాకుండా హోటల్స్,వైన్ షాపులు,బార్లు,బేకరీలు, కిరాణా దుకాణాలు ఇకా ఎస్ మార్ట్‌లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టడమే కాకుండా నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలు జరపవద్దని హెచ్చరికలు జారీచేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, జూలై21, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలు వినతులు అందించిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా పింఛన్లు, గృహాలు, ఇళ్ల స్థలాలు, విద్యుత్, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయచంద్ర సంబంధిత అధికారులతో తక్షణమే ఫోన్‌లో మాట్లాడి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత ఆధారంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు కోల మధు, బోను చంటి, రౌతు వేణుగోపాలరావు, కొప్పల వెలమ డైరెక్టర్ వెంకట్ నాయుడు, బార్నాల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా శ్రీహర్ష

శృంగవరపుకోట,జూలై21,ప్రభాతవార్త :

ఎస్.కోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న డి శ్రీహర్ష ఈనెల 18 19 తేదీలలో మండలంలోని జవహర్ నవోదయ కిల్తంపాలెం విద్యాలయంలో జరిగిన క్లస్టర్ స్థాయి బ్యాడ్మింటన్ సెలక్షన్స్ లో అండర్ 14 సింగిల్స్ విభాగంలో ఛాంపియన్ గా నిలిచాడని చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు.నవోదయ విద్యాలయంలో శ్రీహర్ష ఎనిమిదో తరగతి చదువుతున్నాడు.క్లస్టర్ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో ఉండే శ్రీకాకుళం, విజయనగరం, ఏలూరు,కృష్ణ, గుంటూరు,పోలవరం,ఈస్ట్ గోదావరి, కాకినాడ మొదలైన తొమ్మిది నవోదయ విద్యాలయాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు.క్లస్టర్ స్థాయిలో విజయం సాధించిన శ్రీహర్ష త్వరలో కేరళ రాష్ట్రం ఇడికిలో జరగబోవు రీజనల్ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జవహర్ నవోదయ టీము తరపున పాల్గొంటాడని శ్రీరాములు తెలిపారు.గెలుపొందిన శ్రీహర్షని ఈసందర్భంగా ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు,ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ వి సత్య శేఖర్,ఆనల రమేష్,ఆనల మోహన్, స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎస్.వెంకటరావులు అభినందనలు తెలియజేస్తూ శ్రీహర్ష రీజనల్ స్థాయిలోనూ, జాతీయస్థాయిలోనూ విజయం సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు.

## బైక్ టూరిజం ప్రారంభానికి చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, జూలై 21, ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రకృతిరమణీయమైన ఆహ్లాదకర అటవీ ప్రాంతాలను పర్యాటకులు వీక్షించేలా, వారికి కొత్త అనుభూతిని అందించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 30 కిలోమీటర్లకు పైబడి అటవీ ప్రాంతాల గుండా రైడింగ్ చేస్తూ, మార్గమధ్యలో ఉండే అందమైన జలపాతాలు, ప్రకృతి రమణీయ ప్రాంతాలను పర్యాటకులు తిలకించేలా ప్రదేశాలను వెంటనే గుర్తించాలని సూచించారు. ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా 'బైక్ టూరిజం'ను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కొండ ప్రాంతాల్లో రైడింగ్ చేసేందుకు అవసరమైన రహదారి , ట్రెక్కింగ్ పాయింట్లు, విశ్రాంతి తీసుకునే (సేదతీరే) ప్రదేశాలను ముందుగా గుర్తించి నివేదిక పంపాలని ఎంపీడీఓలను ఆదేశించారు. సచివాలయ సిబ్బందిని అటవీ ప్రాంతాలకు పంపి వాటిపై వీడియోలను చిత్రీకరించాలని అన్నారు. పర్యాటకులకు స్థానికంగా లభించే ప్రకృతి సిద్ధమైన ఫలాలు, తినుబండారాలు అందుబాటులో ఉంచడంతో పాటు, రాత్రి వేళల్లో భద్రంగా బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ ఆదివారం నాటికల్లా ప్రదేశాలను గుర్తించి స్థానిక శాసనసభ్యుల చేతుల మీదుగా ప్రారంభించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులు, ఆర్డిఓ,డిఎఫ్ఓ , డ్వామా పీడీ, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కురుపాం, సాలూరు, మక్కువ తదితర మండలాల ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.



## పాడి రైతుకు బీమా చెక్కు అందజేత

వేపాడ, జూలై 21, ప్రభాతవార్త :

మండలంలోని నీలకంఠరాజపురం గ్రామంలో పాడి రైతు వేచలపు శ్రీరామమూర్తికి 60 వేల రూపాయలు బీమా చెక్కును సోమవారం అందజేశారు. రైతుకు సంబంధించిన పాడి గేదే ఇటీవల అనరోగ్యంతో మృతి చెందినందున విశాఖ డెయిరీ వారు బీమా సహాయాన్ని అందజేసి ఆర్థికంగా ఆదుకున్నారని వేతన కార్యదర్శి వి. జగ్గుబాబు తెలిపారు.

## ఒక విద్యార్థి కోసం ముగ్గురికి వేతనాలు

దత్తిరాజేరు, జులై 21, ప్రభాత వార్త :

మండలంలోని పాచలవలస మధుర గ్రామమైన చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాల లో ఒకటి నుండి 5దో.తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని ప్రభుత్వం పాఠశాలను నిర్మించారు కానీ ఆ పాఠశాలలో ఒక్క విద్యార్థి మాత్రమే చదువుతున్నాడని ఉపాధ్యాయలు అప్పలాచారి పాఠశాలలోస్థానిక విలేకరులకు మంగళవారం తెలిపారు.టొంపలి గౌతమ్ అనే విద్యార్థిఒకటో తరగతి చదువుతున్నాడనీ ఆ విద్యార్థికి చదువు చెప్తున్నాను అన్నారు ఆ ఒక్క విద్యార్థి కోసం ఒక్క ఉపాధ్యాయులు ఎం డి ఎం ఒక్కఆయా ముగ్గురు పనిచేస్తున్నారుఆ ముగ్గురికి ప్రభుత్వం ప్రతి నెల వేతనాలు తీసుకుంటునుమన్నారు. టీచర్ విద్యార్థి చదువు నేర్పించడానికి సుమారు 60 70 కిలోమీటర్ల దూరం నుండి ప్రతిరోజు వచ్చి వెళ్తున్నాను అన్నారు ఒక విద్యార్థి కోసం పాఠశాల నడుస్తుందన్నారు ఆ ముగ్గురికి వేతనాలును ప్రతి నెలప్రభుత్వం వ్యయాన్ని భరిస్తుంది అన్నారు ఇప్పటికైనా మండల విద్యాశాఖ అధికారులు స్పందించి మండలంలో ఇటువంటి పాఠశాలలను పరిశీలించి వేరే పాఠశాలకు విద్యార్థులను విలీనం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడును కలిసిన ఎమ్మెల్సీ

శృంగవరపుకోట,జూలై21,ప్రభాతవార్త :



హైదరాబాద్ లో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.జిందాల్ రైతులు,గిరిజనులు,దళితులకు అండగా నిలిచి సమస్య పరిష్కారంలో కీలక పాత్ర పోషించిన జాతీయ షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్‌ను ఎమ్మెల్సీ ఇందూకూరి రఘురాజు మర్యాదపూర్వకంగా కలిసి రైతులు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సుమారు 18 ఏళ్ల క్రితం జిందాల్ సంస్థకు భూములు ఇచ్చి ఉద్యోగాలు,అభివృద్ధి నోచుకోక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. జరిగిన అన్యాయంపై గిరిజనులు హైకోర్టుతో పాటు ఢిల్లీలోని ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారని గుర్తుచేశారు.




# ఇక కామన్‌వెల్త్ గేమ్స్ సంబరం



**రేపు గ్లాస్గోలో ప్రారంభం *10 క్రీడాంశాల్లో పోటీలు *75 దేశాల నుంచి 3వేలకు పైగా అథ్లెట్లు**

**125 మంది భారీ బృందంతో భారత్ *పతకాలపై గురిపెట్టిన నీరజ్ చోప్రా, మీరాబాయి, లవ్లీనా**

నిన్నా మొన్నటి వరకు సాకర్ ఫీవర్‌తో ఊగిపోయిన క్రీడాభిమానులను అలరించేందుకు మరో మెగా టోర్నీ దూసుకు వచ్చింది. ఈసారి గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల మెగా క్రీడా సంబరం మరో 24 గంటల్లో ప్రారంభం కానున్నాయి. స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో అగస్టు 2 వరకు జరిగే ఈ పోటీల్లో 74 దేశాల నుంచి మూడు వేలకు పైగా అథెట్లు బరిలోకి దిగుతున్నారు. 10 క్రీడాంశాలు, మూడు పారా స్పోర్ట్స్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి, 125 మంది అథెట్ల భారీ బృందంతో భారత్ బరిలోకి దిగుతోంది. అహ్మదాబాద్ వేదికగా 2030లో కామన్‌వెల్త్ క్రీడలకు అతిథ్యమివ్వబోతున్న భారత్... గ్లాస్గోలో సత్తా చాటాలని చూస్తోంది.

**గ్లాస్గో(స్కాట్లాండ్):** మరో క్రీడా సంబరం ముందుకు వచ్చేస్తోంది. 13 క్రీడాంశాలు, 74 దేశాలు, మూడు వేలకు పైగా అథెట్లతో 11రోజుల పాటు గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలు అలరించబోతున్నాయి. ఒలింపిక్స్ తర్వాత అంతటి ఘనచరిత్ర ఉన్న కామన్‌వెల్త్ క్రీడల్లో పతకాలు సాధించడంపై అథెట్లు దృష్టి సారించారు.

**భారీగా తగ్గిన క్రీడాంశాలు**

ఈసారి కామన్‌వెల్త్ క్రీడాంశాలను పదికి కుదించారు. దీనికి మరో మూడు పారా క్రీడాంశాలను చేర్చారు. అథ్లెటిక్స్, బాక్సింగ్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, లాన్ బౌల్స్, స్విమ్మింగ్, ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్, నెట్‌బాల్, ట్రాక్ సైక్లింగ్, బాస్కెట్‌బాల్, పారా స్పోర్ట్స్ అంశాలు ఉన్నాయి. బ్రిటన్ ఆతిథ్యం ఇచ్చిన 2022 బర్మింగ్హామ్ కామన్ వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. అపుడు ఆస్ట్రేలియా 178పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. మొదట 2026 కామన్‌వెల్త్ క్రీడలకు ఆస్ట్రేలియాలోని విక్టోరియా ఎంపికైనా... ఆ తర్వాత విరమించుకోవడంతో చివరకు స్కాట్లాండ్‌లోని గ్లాస్గోకు నిర్వాహకులు అతిథ్య హక్కులు ఇచ్చారు.

**భారీ బృందంతో బరిలోకి భారత్**

గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో భారత్ 126 మంది అథెట్ల భారీ బృందంతో బరిలోకి దిగుతున్నది. ఒలింపిక్ మెడలిస్టులు మిరాబాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), లవ్లీనా బర్గోహైన్(బాక్సింగ్) భారత ఫ్లాగ్ బేరర్స్‌గా వ్యవహరించనున్నారు. అత్యధికంగా అథ్లెటిక్స్‌లో 32 మంది.. బాక్సింగ్, జూడోలో 14 మంది చొప్పున.. వెయిట్ లిఫ్టింగ్‌లో 12 మంది పోటీపడుతున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో గుర్విందర్ సింగ్, గుల్వీర్ సింగ్, సంతోష్ కుమార్, పారుల్ చౌదరీ, ప్రియాంక గోస్వామిపై భారీ ఆశలు పెట్టుకుంది. పోల్‌వాల్ట్‌లో కుల్దీప్ కుమార్, లాంగ్‌జంప్‌లో లోకేష్ సత్యనాథన్, పూజా సింగ్, షాట్‌ఫుట్‌లో తేజిందర్‌పాల్ సింగ్, జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా, రోహిత్ యాదవ్, డిస్కస్‌త్రోలో సీమా పూనియా.. గోల్డ్ మెడల్ ఆశలను మోస్తున్నారు. ఇటీవల మెరుగైన ఫలితాలు సాధిస్తున్న బాక్సర్లు, వెయిల్ లిఫ్టర్ల నుంచి, పెద్ద సంఖ్యలో మెడల్స్‌ను ఆశిస్తోంది.




**భారీగా మెడల్స్ నెగ్గడంపై దృష్టి**

గత కామన్‌వెల్త్ క్రీడల్లో భారత అథెట్లు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఏకంగా 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్య పతకాలు నెగ్గారు. మొత్తం 61 మెడల్స్‌తో భారత్ పతకాల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు సొంతగడ్డపై జరిగిన 2010 న్యూఢిల్లీ కామన్‌వెల్త్ క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించింది.ఆ క్రీడల్లో మొత్తం 101 మెడల్స్‌తో ఆస్ట్రేలియా తర్వాత రెండో స్థానంలో భారత్ నిలిచింది. ఇందులో 38 స్వర్ణాలు, 27 రజతాలు, 36 కాంస్య పతకాలు ఉన్నాయి. వచ్చే కామన్ వెల్త్ క్రీడలకు అతిథ్యమిస్తున్న భారత్.. గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై దృష్టి సారించింది. కామన్‌వెల్త్ క్రీడలకు చాలా ముందుగానే భారత అథ్లెట్లకు వివిధ దేశాల్లో ప్రపంచ స్థాయి శిక్షణను అందించింది. భారీగా మెడల్స్ కొల్లగొట్టడంపై ఫోకస్ పెట్టింది.




## హాకీ ప్రపంచకప్‌కు భారత్

**న్యూఢిల్లీ, జులై 21:** పురుషుల హాకీ ప్రపంచ కప్ టోర్నీకి బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 15 నుంచి 30 వరకు జరగనుంది. ఈ టోర్నీకి గాను 20 మంది సభ్యులతో కూడిన భారత్ జట్టును ఐహెచ్‌ఎఫ్ ప్రకటించింది. డిఫెండర్ హర్మన్ ప్రీత్ సింగ్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ప్రొ హాకీ లీగ్‌లో లీగ్‌లో పాల్గొన్న నలుగురు ఆటగాళ్లకు జట్టులో చోటు దక్కలేదు. డిఫెండర్ అమన్‌దీప్ లక్రా, మిడ్‌ఫీల్డర్లు రాజ్ కుమార్ పాల్, రబిచంద్ర సింగ్ మొయిరాంగ్ థెమ్, ఫార్వర్డ్ సెల్వం కార్తీ చోటు కోల్పోయారు. ప్రపంచ కప్‌లో పూల్-డిలో ఉన్న భారత్... ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 17న ఇంగ్లాండ్‌తో, 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. చివరగా 2023లో జరిగిన వరల్డ్ కప్‌లో భారత్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. 1975లో పాక్‌ను ఓడించి విజేతగా అవతరించింది. 1971లో కాంస్యం, 1973లో రజతం సాధించింది.

## జింబాబ్వేతో సిరీస్‌కు టీమిండియా సై

**హరారే, జులై 21:** వరుసగా రెండు టీ20 సిరీస్‌లు కోల్పోయిన టీమిండియా... మరో సిరీస్‌కు సిద్ధమైంది. జింబాబ్వేపై మూడు టీ20 సిరీస్ గెలుపొంది పరాజయాలకు ముగింపు పలకడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా భారత జట్టు హరారేకు చేరుకుంది. భారత్ జింబాబ్వే మధ్య తొలి టి20 మ్యాచ్ గురువారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరగనుంది. వరుసగా మూడు సిరీస్‌లను కోల్పోయి జింబాబ్వే పర్యటనకు వెళ్లిన టీమిండియా అక్కడ ఎలా రాణిస్తుందోనని అందరూఆతృతగా ఎదరు చూస్తున్నారు. మరోవైపు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. అరంగేట్ర సిరీస్‌లో విఫలమైన వైభవ్‌కు ఈ జింబాబ్వే టూర్ అద్భుత అవకాశం.

సంజూ శాంసన్‌కు విశ్రాంతి ఇవ్వడంతో భారత ఇన్నింగ్స్‌ను అభిషేక్ శర్మతో కలిసి వైభవ్ ఆరంభించనున్నాడు. ఈ సిరీస్‌లో వైభవ్ తనను తాను నిరూపించుకుంటే భారత టీ20 జట్టులో అతడి స్థానం పదిలంగా ఉంటుంది. అయితే జింబాబ్వే గడ్డపై సూర్యవంశీ అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది.



**వైభవ్ చెలరేగడం ఖాయం!**

ఈ ఏడాది ఆరంభంలో జింబాబ్వే వేదికగా జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో వైభవ్ అదరగొట్టాడు. ముఖ్యంగా ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై అతడు విధ్వంసం సృష్టించాడు. కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు చేశాడు. ఇది యూత్ వన్డే చరిత్రలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోయింది. ఈ చిచ్చర పిడుగు జింబాబ్వేలో ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడి 169.49 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 439 పరుగులు సాధించాడు. ఇప్పుడు భారత సీనియర్ జట్టు తరపున కూడా అదే జోరును కనబరుస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా జింబాబ్వే పర్యటనలో భారత జట్టు ప్రధాన కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నాడు. వరుస సిరీస్‌లతో బీజీగా ఉండడంతో రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. చేయనున్నారు. ఇంకా ప్రత్యక్ష ప్రసారం ఫ్యాన్‌కోడ్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

**భారత జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశి, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, ప్రభ్ సిమ్రన్ సింగ్, శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్‌శర్మ, మయాంక్.



**తొలి రౌండ్‌లోనే ప్రణయ్, దేవిక సిహాగ్ ఔట్**

## చైనా ఓపెన్ టైటిల్‌పై సింధు గురి

**బీజింగ్, జులై 21:** చైనా మాస్టర్స్ తొలి రోజునే భారత్‌కు నిరాశాజనక ఆరంభం లభించింది. భారత షట్లర్లు దేవిక సిహాగ్, హెచ్‌ఎస్ ప్రణయ్ ఓటమితో నిష్క్రమించారు. దేవిక సిహాగ్ మూడు గేమ్‌ల పోరాటంలో ఓడిపోగా, హెచ్‌ఎస్ ప్రణయ్ వరుస గేమ్లలో ఓడి ఇంటిదారి పట్టారు. థాయిలాండ్ ఓపెన్ సూపర్ 300 విజేత అయిన దేవిక, తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ పుంజుకుని పోరాడింది. అయితే ఆ జోరును కొనసాగించలేక, మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 20వ ర్యాంకర్, థాయిలాండ్‌కు చెందిన బుసానన్ ఒంగ్‌బామ్‌రుంగ్‌ఫాన్ చేతిలో 19-21, 21-19, 13-21 తేడాతో ఓడింది. 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత ప్రణయ్ కూడా పురుషుల విభాగం తొలి రౌండ్‌లో మలేషియాకు చెందిన లియోంగ్ జున్ హావ్ చేతిలో 10-21, 14-21 తేడాతో ఓటమి పాలయ్యారు. ఇటీవలే జపాన్ ఓపెన్ విజేతగా నిలిచిన పివి సింధు.. చైనా ఓపెన్‌పై గురిపెట్టఇంది. నేడు తొలి రౌండ్‌లో తోటి భారత క్రీడాకారిణి ఉన్నతి హుడాతో తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో ఆశలు పెట్టుకున్న లక్ష సేన్, ఆయుష్ శెట్టి కూడా బరిలోకి దిగనున్నారు.

**11 రీసెర్చ్ అనలిస్టుల రిజిస్ట్రేషన్లు**

## రద్దు చేసిన సెబీ




**ముంబయి, జులై 21:** భారత మూలధన మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ రీసెర్చ్ అనలిస్టులుగా నమోదైన 11సంస్థలు, వ్యక్తుల రిజిస్ట్రేషన్లను రద్దు చేసింది. తప్పనిసరిగా ప్రతి ఐదేళ్లకు చెల్లించాల్సిన రిన్యూవల్ ఫీజును చెల్లించకపోవడంతో రద్దుచేసినట్లు సెబీ వెల్లడించింది. చెల్లుబాటు గడువు ముగిసిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను దుర్వినియోగం చేయకుండా నిరోధించడం, అలాగే చురుకుగా పనిచేస్తున్న నమోదిత సంస్థలే సెక్యూరిటీస్ మార్కెట్లో కొనసాగేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు సెబీ పేర్కొంది.

మంగళవారం విడుదల చేసిన ఉత్తర్వుల్లో, ప్రతి ఐదేళ్లకు చెల్లించాల్సిన రిన్యూవల్ ఫీజు చెల్లించకపోవడంతో ఆయా రీసెర్చ్ అనలిస్టుల రిజిస్ట్రేషన్లు చెల్లుబాటు కోల్పోయాయని తెలిపింది. ఏడుగురు వ్యక్తిగత రీసెర్చ్ అనలిస్టులు ఉన్నారు. సెబీ వివరాల ప్రకారం, కొందరు 2020నుంచే రిన్యూవల్ ఫీజులు చెల్లించకుండా బకాయిలు ఉంచారు. దీనిపై విచారణలు ప్రారంభించిన సెబీ, రిజిస్ట్రేషన్లను ఎందుకు సస్పెండ్ లేదా రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో ముగ్గురు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. మిగిలిన 8మంది తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయవచ్చని సెబీకి తెలియజేశారు. తప్పనిసరి రిన్యూవల్ ఫీజులు చెల్లించకపోవడంతో వారి రిజిస్ట్రేషన్లు ఇప్పటికే చెల్లుబాటు కోల్పోయాయని అందువల్ల వాటిని అధికారికంగా రద్దు చేసినట్లు సెబీ స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ రద్దు అయినంత మాత్రాన వారు రీసెర్చ్ అనలిస్టులుగా నమోదై ఉన్న సమయంలో చేసిన చర్యలు లేదా నిర్లక్ష్యాలకు సంబంధించిన బాధ్యతలు తొలగిపోవని సెబీ పేర్కొంది. సంస్థలు, వ్యక్తులు తమ రికార్డులను భద్రపరచడం, పెండింగ్‌లో ఉన్న ఇన్వెస్టర్ ఫిర్యాదులను పరిష్కరించడం, తమపై ఉన్న అన్ని బాధ్యతలను కొనసాగించడం తప్పనిసరి అని ఆదేశించింది.

## రెండో రోజూ సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలే

**ముంబయి, జులై 21:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా అమ్మకాలు కొనసాగించడం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌షేర్లలో బలహీనత కారణంగా ప్రధానసూచీలు ఒత్తిడికి గురయ్యాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 90 డాలర్ల సమీపంలో కొనసాగుతోంది. దీనివల్ల ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు కంపెనీల లాభాల మార్జిన్లపై ప్రభావం పడుతుందనే ఆందోళనలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. అయితే ప్రధాన సూచీలు క్షీణించినప్పటికీ, కంపెనీల త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలతో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. రంగాల వారీగా ఆటో, మెటల్ షేర్లు లాభపడగా, పీఎస్‌యూ బ్యాంకులు, ఐటీ, ఎనర్జీ రంగాల షేర్లు నష్టాల్లో ముగిశాయి.

బీఎస్ఈ సెన్సెక్స్ 238.41 పాయింట్లు పడిపోయి 77,470.11 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 50.80 పాయింట్లు కోల్పోయి 24,187.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ పతనానికి ప్రధానంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.07, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1.48, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.40 షేర్లక్షీణత కారణమయ్యాయి. మరోవైపు, బీఎస్ఈ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, బీఎస్ఈ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.19 శాతం పెరిగాయి. బీఎస్ఈలో మొత్తం 2,188 షేర్లు లాభపడగా, 2,021 షేర్లు నష్టపోయాయి. 199 షేర్లు మార్పులేకుండా ముగిశాయి.



భారత 10 ఏళ్ల ప్రభుత్వ బాండ్ యీల్డ్ 0.15 శాతం పెరిగి 6.782శాతానికి చేరుకుంది. డాలరుతో రూపాయి విలువలు 96.25 వద్ద ట్రేడైంది. గత ముగింపు 96.36. ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 1.01శాతం పెరిగి 1,42,822కు చేరాయి. సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 53 సెంట్లు (0.59 ) పెరిగి 89.75 డాలర్ల వద్ద ట్రేడైంది. కొత్తగా లిస్టైన కంపెనీలుఎస్‌బీఐ ఫండ్స్ మేనేజ్‌మెంట్ షేరు బీఎస్ఈలో రూ.609.90 వద్ద ముగిసి, ఇష్యూ ధర రూ.574పై 6.25 శాతం ప్రీమియం నమోదు చేసింది.

ఆల్విన్ టెక్స్‌వరల్డ్ షేరు రూ.99.75 వద్ద ముగిసి, ఇష్యూ ధర రూ.105తో పోలిస్తే 5శాతం డిస్కౌంట్లో లిస్టైంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2.07బజాజ్ ఆటో 0.92టీవీఎస్ మోటార్ కంపెనీ 5.67 ఎస్ఎంఎల్ మహీంద్రా2.62 కరూర్ వైశ్యా బ్యాంక్ 13.11. కెనరా హెచ్‌ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్3.43 వన్97 కమ్యూనికేషన్స్ (పేటీఎం)3.86 బ్లూస్టోన్ జ్యువెలరీ అండ్ లైఫ్‌స్టైల్20 కిర్లోస్కర్ న్యూమాటిక్ కంపెనీ6.12 శాతంచొప్పున ట్రేడ్ అయ్యాయి. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు ఇన్వెస్టర్లనుంచి మంచి స్పందన లభించింది. మంగళవారం సాయంత్రం 4:27 గంటల వరకు ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35లక్షల షేర్లకు గాను 114.56 కోట్ల షేర్లకు దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఈ ఇష్యూ 146.20 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగిసింది. ఒక్కో షేరు ధరను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.

## పీఎల్ఐ పథకంతో రూ.2.40 లక్షల కోట్ల పెట్టుబడులు

**రూ.15.2 లక్షల కోట్లకు చేరిన ఎగుమతులు**

**న్యూఢిల్లీ, జులై 21:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్ఐ దేశీయ తయారీ రంగానికి భారీ మద్దతిస్తోంది. ఈ పథకాల కింద 14 రంగాల్లో మొత్తం రూ.2.40లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, ఎగుమతులు రూ.15.2లక్షల కోట్లకు చేరుకున్నాయని పరిశ్రమలు, అంతర్గతవాణిజ్య ప్రోత్సాహక విభాగం వెల్లడించింది. పీఎల్ఐ పథకాల కింద ఎగుమతులు 4లక్షల కోట్ల నుంచి రూ.15.2లక్షల కోట్లకు పెరిగాయి. దేశ తయారీ రంగం, ఎగుమతి సామర్థ్యం వేగంగా విస్తరిస్తోందనడానికి నిదర్శనమని ప్రభుత్వం పేర్కొంది. 14 రంగాలకు వర్తించే పీఎల్ఐ పథకాలలో సోలార్ ఫోటోవోల్టాయిక్ మాడ్యూళ్ల రంగం అత్యధికంగా రూ.64,873 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది.

ఫార్మాస్యూటికల్ రంగం రూ.45,158 కోట్ల పెట్టుబడులతో రెండో స్థానంలో నిలవగా, ఆటోమొబైల్ మరియు ఆటోకాంపోనెంట్ల రంగం 44,326 కోట్ల పెట్టుబడులను సాధించింది. దేశీయ మొబైల్ ఫోన్ తయారీని పెంపొందించడంలో కూడా పీఎల్ఐ పథకం విశేష ఫలితాలను సాధించిందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో విక్రయిస్తున్న మొబైల్ ఫోన్లలో 99.2 శాతం దేశీయంగానే తయారవుతున్నాయి. పీఎల్ఐ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్ దిగుమతులు 77 శాతం తగ్గడం, దేశ తయారీ సామర్థ్యం పెరిగిందనడానికి నిదర్శనమని పేర్కొంది. పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తోందని తెలిపింది. కేబినెట్ కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పథకాల పురోగతిని పర్యవేక్షిస్తుండగా, అవసరాలకు అనుగుణంగా సంబంధిత మంత్రిత్వశాఖలు మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాల్లో మార్పులు చేసి పరిశ్రమల భాగస్వామ్యాన్ని పెంచుతున్నాయని వెల్లడించింది. దేశీయ తయారీని బలోపేతం చేయడం, ఎగుమతులను పెంచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా ప్రారంభించిన పీఎల్ఐ పథకాలు ప్రస్తుతం 14 కీలక రంగాలను కవర్ చేస్తున్నాయి.



## రూ.30వేల వరకూ మారుతి సుజుకి కార్ల ధరల పెంపు

**ముంబయి, జులై 21:** దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా మరోసారి తన ప్రయాణికుల వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరుగుతున్న ముడి పదార్థాల ధరలు, తయారీ వ్యయాలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆగస్టు నెల నుంచి అన్ని మోడళ్లపై గరిష్ఠంగా రూ.30వేల వరకు ధరలు పెంచనున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు మంగళవారం తెలియజేసింది. ఉత్పత్తి వ్యయాలు నిరంతరం పెరుగుతున్నందున వాటి ప్రభావాన్ని కొంత మేర తగ్గించుకునేందుకు ఈ ధరల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

గత కొన్ని నెలలుగా ఖర్చులను తగ్గించే చర్యలు, ఉత్పాదకత పెంపు, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరిచే చర్యల ద్వారా వ్యయభారాన్ని తట్టుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో మొత్తం భారం కంపెనీ భరించడం సాధ్యం కావడం లేదని తెలిపింది. ఇది కేవలం రెండు నెలల వ్యవధిలోనే కంపెనీ చేపడుతున్న రెండో ధరల పెంపు కావడం గమనార్హం. అంతకుముందునెలలో కూడా మారుతి సుజుకి వివిధ మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.30వేలవరకుపెంచింది. మా పోర్ట్‌ఫోలియోలోని అన్ని మోడళ్ల ధరలను గరిష్ఠంగా రూ.30వేల వరకు పెంచాలని నిర్ణయించామని కంపెనీ తెలిపింది. ముడి పదార్థాల ధరలు, తయారీ ఖర్చులు, సరఫరా గొలుసు (సప్లై చైన్) వ్యయాలు, ద్రవ్యోల్బణ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వాహన తయారీ సంస్థలు వరుసగా ధరలను సవరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని మారుతి సుజుకి తెలిపింది.




అయినప్పటికీ విని స్టాక్ మార్కెట్లో మారుతి సుజుకి షేర్లకు స్వల్ప మద్దతు లభించింది. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి కంపెనీ షేరు 0.93 శాతం పెరిగి రూ.13,640 వద్ద ముగియగా, అదే సమయంలో బెంచ్‌మార్క్ నిఫ్టీ50 సూచీ 0.21 శాతం నష్టంతో ముగిసింది.




## బంధన్ బ్యాంక్ నికరలాభం రూ.502 కోట్లు

**ముంబయి, జులై 21:** ప్రైవేట్ రంగంలోని బంధన్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. రుణ నష్టాల కోసం కేటాయింపులు (ప్రొవిజనింగ్) గణనీయంగా తగ్గడంతో బ్యాంకు నికరలాభం ఏడాది ప్రాతిపదికన దాదాపు 35 శాతం పెరిగింది. బ్యాంకు నికర లాభం రూ.372 కోట్ల నుంచి రూ.502 కోట్లకు పెరిగింది. ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 34.9 శాతం వృద్ధిని సూచిస్తోంది. బ్యాంకు ప్రధాన ఆదాయ సూచిక అయిన నికర వడ్డీ ఆదాయం కూడా వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది రూ.2,758 కోట్లుగా ఉన్న ఈ ఆదాయం, ప్రస్తుత త్రైమాసికంలో 6 శాతం పెరిగి రూ.2,921 కోట్లకు చేరుకుంది. బ్యాంకు నికర వడ్డీ మార్జిన్ వరుస త్రైమాసిక ప్రాతిపదికన 6.2 శాతం వద్ద స్థిరంగా కొనసాగింది. మారుతున్న వడ్డీ రేట్ల పరిస్థితుల్లోనూ బ్యాంకు రుణాల లాభదాయకత స్థిరంగా ఉన్నట్లు ఇది సూచిస్తోంది. ఆస్తుల నాణ్యత పరంగా కూడా బ్యాంకు మెరుగైన పనితీరును కనబరిచింది. స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి మార్చి త్రైమాసికంలోని 3.27 శాతం నుంచి 3.15 శాతానికి తగ్గింది. అలాగే నికర నిరర్థక ఆస్తుల నిష్పత్తి 0.97 శాతం నుంచి 0.93 శాతానికి తగ్గి రుణాల నాణ్యత మరింత మెరుగుపడినట్లు వెల్లడైంది.




## నెట్ లేకున్నా యుపిఐ చెల్లింపులు: ఎన్‌ఫిసిఐ కొత్త ఫీచర్

**ముంబయి, జులై 21:** దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మరో విప్లవాత్మక మార్పు వస్తోంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ లేని ప్రాంతాల్లోనూ సులభంగా యూపీఐ లావాదేవీలు జరిపేందుకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)ఒక కొత్త ఫీచర్‌ను తెస్తోంది. యూజర్ ఫోన్, వ్యాపారి వద్ద ఉండే పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్ రెండూ ఆఫ్‌లైన్‌లో ఉన్నప్పటికీ, 2వేల వరకు చెల్లింపులు చేయవచ్చు. ఈ సదుపాయాన్ని నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఆధారంగా ట్యాప్‌టుపే విధానంలో తీసుకురానున్నారు. వినియోగదారులు ముందుగా తమఫోన్‌లో ఇంటర్నెట్ ఉన్నప్పుడు ఆన్‌డివైస్ యూపీఐ లైట్ వ్యాలెట్‌లోకి డబ్బును లోడ్ చేసుకోవాలి. ఇంటర్నెట్ సిగ్నల్ లేని ప్రదేశాల్లో వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, ఎన్‌ఎఫ్‌సీ ఆధారిత స్మార్ట్ ఫోన్‌ను వ్యాపారి వద్ద ఉన్న సర్టిఫైడ్ ఆఫ్‌లైన్ పీఓఎస్ టెర్మినల్‌పై ట్యాప్ చేస్తే చాలు. ఎలాంటి యూపీఐ పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే లావాదేవీపూర్తవుతుంది. ఈ లావాదేవీ వివరాలను పీఓఎస్ టెర్మినల్ తనలో స్టోర్ చేసుకొని, తిరిగి ఇంటర్నెట్ కనెక్టివిటీ వచ్చిన వెంటనే సెటిల్‌మెంట్ కోసం పంపుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.